ఆదివారం గత వారం జ్ఞాపకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

9-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 9 పేజీలు: 10+4 వెల: 6.50

5 జిల్లాలకు కేన్సర్ కేర్ సెంటర్లు 3లో

నాకు స్ఫూర్తి ప్రదాత మన్మోహన్‌జీ: ప్రధాని 5లో



## అక్కడ అందరూ రిచ్
### రూ.కోటి సంపాదిస్తారు!

**బ్యూనస్ ఏరిస్, ఫిబ్రవరి 8:** ప్రపంచంలో అత్యంత సంపన్న దేశం ఏది అంటే చాలా మంది అమెరికా అని భావిస్తారు. కానీ ఆ దేశం కన్నా ధనిక దేశాలు చాలా ఉన్నాయి.యూరప్‌లోని లక్సెంబర్గ్ దేశంలో ప్రపంచంలోనే రిజస్ట్ కంట్రీగా ఉంది. ఇక్కడ ప్రతి ఒక్కరి సగటు ఆదాయం కోటిరూపాయలు. సాధారణంగా ఒక దేశం ఆర్థిక విజయాన్ని తలసరి జీడీపీ ఆధారంగా ఆధారంగా అంచనా వేస్తారు.అయితే ఇది వ్యక్తిగత ఆర్థిక శ్రేయస్సును చూపుతుంది. కానీ ఈ ప్రమాణం ద్వారా దేశాలను పోల్చడానికి వీలుండదు. 2022 సంవత్సరంలో తలసరి జిడిపితోపాటు, ప్రజల కొనుగోలు శక్తి ఉత్పాదక ప్రమాణాలను ఆధారంగా 'ది ఎకనామిస్ట్ అండ్ సోల్‌స్టాడ్,సోర్డే'నుంచి వచ్చిన డేటా ప్రకారం ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాలలోటాప్‌లో లక్సెంబర్గ్ ప్రపంచంలోని అంత్యంత సంపన్న దేశాల్లో యూరప్ దేశమైన లక్స్ంబర్గ్ టాప్‌లో ఉంది. 2022ఈ దేశ తలసరి ఆదాయం జీడీపీ 1,26,426 డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు కోటి. దీని ప్రకారం సగటున ప్రతి ఒక్కరూ కోటి రూపాయలు సంపాదిస్తున్నారన్న మాట. కొనుగోలు లోనూ ఈ దేశం టాప్‌లో ఉంది. ఉత్పాదక విషయంలో రెండో స్థానంలోఉంది.నార్వే అగ్రస్థానంలో ఉంది. ఆర్థికంగా చిన్న దేశాలే మెరుగ్గా మొదటి 10 సంపన్న దేశాలను తీసుకుంటే వాటిలో ఎనిమిది దేశాల్లో జనాభా తక్కువే.
తలసరి జీడీపీ ప్రకారం అత్యంత సంపన్న దేశమైన లక్సెంబర్గ్‌లో జనాభా కేవలం 6.60 లక్షలు. దాని అనుకూలమన పన్నువిధానాల కారణంగా విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తోంది.ఈ చిన్నదేశం గణనీయమైన సంపద కారణంగా అక్కడి పౌరులకు ఉచిత విద్య, వైద్యం, రవాణా సదుపాయాలను అందిస్తున్నారు.

# సాగుకు సోలార్ విద్యుత్తు



### • ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం • 10వేల మె.వా ప్లాంట్ల ఏర్పాటు
### • ఉత్పత్తికి ముందుకు వస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలు

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయరంగానికి అవసరమైన విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏపీలో భారీ సూర్యరశ్మి ఆధారిత సోలార్ ఎనర్జీ ఉత్పాదక ప్లాంట్లును ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా 10వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేస్తుంది. అంత కాకుండా జాతీయ,అంతర్జాతీయ స్థాయి ఉత్పాదక పరిశ్రమలకు రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశం కల్పిస్తుంది. ఆ దిశలో ముందుకు వస్తున్న పలు కంపెనీలతో ఒప్పందదాలు చేసుకుంది. దీంతో పాటు గాలి ఆధారిత విద్యుత్తు ఉత్పాదక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది. ప్రభుత్వం వ్యవసాయరంగానికి తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును నిరాటంకంగా అందజేస్తోంది.ఈ క్రమంలో విద్యుత్తు ఉత్పతికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్ ప్రకటించారు.ఇదే సందర్భంలో డోమెస్టిక్ అవసరాలకు విద్యుత్తు అందించడానికి ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకుంటామని తెలిపారు.రాష్ట్రంలో వ్యవసాయాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు.విద్యుత్తు సరఫరాతో పాటుగా వ్యవసాయరంగానికి పలు సదుపాయాలు,రైతులకు అవసరతలకు అనుగుణంగా చర్యలు తీసుకుం టున్నామన్నారు. రైతు భరోసాకేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్,యాంత్రీకరణ అంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులం దరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.ఉచిత విద్యుత్తు,మోటార్లు బిగింపు,రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు.క్షత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు. మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రంచేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కూడా పడదన్నారు.
మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు.దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు,.ఆ తరువాత రైతులు అదే నగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు.ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారంపడదన్నారు.ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు.నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు.ఆ ప్రక్రియలో భాగంగా >>2

## అసెంబ్లీ నిరవధిక వాయిదా 2లో



గురువారం అసెంబ్లీ ఎదుట టిడిపి సభ్యుల ఆందోళన దృశ్యం

### ఉద్యోగులు, మహిళా రక్షణ కోసం
## అసెంబ్లీ వద్ద టిడిపి సభ్యుల ఆందోళన
### చివరి రోజు సమావేశాలను బహిష్కరించిన టిడిపి

**విజయవాడ, ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుద్యోగ సమస్యల పరిష్కారం,మహిళలకు రక్షణ కల్పించాలంటూ గురువారం తెలుగుదేశం ఎంఎల్ఎలు, ఎంఎల్‌సీలు అసెంబ్లీ ఎదుట ఆందోళన చేసారు.సచివాలయం అగ్నిమాపక కేంద్రం వద్ద వారు ఈ ఆందోళన చేసారు.ఉపాధి లేక నిరుద్యోగులు ఆకలికేకలు, రక్షణ లేక మహిళల ఆర్తనాదాలుఅంటూ వారు ప్లకార్డులు ప్రదర్శించారు. జాబ్ క్యాలెండరు హామీ ఏమైందని ప్రశ్నిస్తూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా టిడిపి ఎపి విభాగం అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి వైకాంగ్రెస్‌పార్టీ రూపంలో పట్టిన శని నేటితో వదిలిపోతుందన్నారు. గత అయిదేళ్లుగా చేసిన ప్రతి చట్టం రాష్ట్ర వినాశనం కోసమేనన్నారు.యాత్ర-2 సినిమా కోసం అసెంబ్లీని రెండుగంటలు వాయిదా వేయడం దారుణమన్నారు.నిరుద్యోగ సమస్య ఎపి లోనేఅత్యధికంగాఉందన్నారు. రాష్ట్రంలో >>2

# పొత్తు కుదిరినట్లేనా?




### ఢిల్లీలో బిజెపి అగ్రనేతలతో చర్చలు జరిపి వచ్చిన చంద్రబాబు
### పవన్ కూడా ఢిల్లీ పయనం!
### సీట్ల పంపకంపై తేలని లెక్కలు

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజకీయ పరిణాలు వేగంగా మారుతున్నాయి. అధికార పార్టీపై జనసేన, టిడిపి కలిసి పొత్తులో వెళ్లానకుంటున్నాయి.అయితే తమతో పాటు బిజెపి కుడా కలిసి వస్తే మరింత శక్తివంతంగా వైకాంగ్రెస్ ఢీకొన కలగవనే అభిప్రాయానికి ఆ పార్టీలు వచ్చాయి.ఈ క్రమంలో చంద్రబాబు బుధవారం ఢిల్లీ వెళ్లారు అక్కడ అర్ధరాత్రి అమిత్‌షా,బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాను ఆయన అర్ధగంట పాటు కలుసుకున్నారు.
ఈ భేటీకి జనసేన నేత పవన్ మార్గం సుగమం చేసారంటున్నారు. బిజెపితో కలిసి వచ్చే ఎన్నికల్లో ముందుకు వెళ్లాలనే అభిప్రాయాన్ని నడ్డాకు వివరించారు.ఆ పార్టీ అడిగిన ఎంపి సీట్లు ఇస్తామని వారు ఆయనకు చెప్పినట్లు సామాజిక మాధ్యమాల కథనాలు తప్పించి ఏమీ జరిగిందనే వాస్తవం వెల్లడికాలేదు.అయితే చంద్రబాబు పట్ల తీవ్ర వ్యతిరేకత్తో ఉన్న మోడీతో సంప్రదించి విషయం వెల్లడిస్తామని,త్వరలో మరో సారి భేటీ అవుదామని నడ్డా అన్నారంటున్నారు.
ఇదంతా బుధవారం జరిగిన విషయంకాగా చంద్రబాబు గురువారం సాయంత్రం వరకు టిడిపి పార్లమెంటు సభ్యులుతో అంతర్గత సమావేశమయ్యారు.ఒక దశలో ఆయన మనం జనసేనతో కలిసే ముందుకు వెళ్లాల్సి వస్తుందని వ్యాఖ్యానించినట్లు సమాచారం..ఈ క్రమంలో ఈ సాయంత్రం హైదారాబాద్ వచ్చిన చంద్రబాబు పవన్ కలుస్తారంటున్నారు.ఢిల్లీ అంశాలు విన్న తరువాత పవన్ బిజెపి నేతలతో సంప్రదింపులకు ఢిల్లీ వెళ్తారనే ప్రచారం జరుగుతుంది.ఇక బిజెపితో పొత్తుల చర్చలో ఎంపీ,ఎంఎల్ఏ సీట్లు విషయంలో అమిత్‌షా,నడ్డా భేటీ కాలేదంటున్నారు.

## వైఎస్ షర్మిలకు భద్రత పెంపు
### భద్రతా ప్రమాణాల మేరకే పెంచాం: జిల్లా ఎస్పీ

**కడప క్రైం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల అభ్యర్థన మేరకు రాష్ట్ర డిజిపి ఉత్తర్వుల ప్రకారం ఆమెకు భద్రతను పెంచినట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. ప్రస్తుతం షర్మిలకు ఉన్న 1 ప్లస్ 1 సెక్యూరిటీ నుంచి 2 ప్లస్ 2గా పెంచడం జరిగిందని ఎస్పీ ఒకప్రకటనలో తెలిపారు. భద్రతా ప్రమాణాల నిబంధ >>2

## రాజ్యసభకు వైఎస్సార్సీ అభ్యర్థులు


సిఎం జగన్‌తో రాజ్యసభ అధికార పార్టీ అభ్యర్థులు

**విజయవాడ.ఫిబ్రవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి అసెంబ్లీ నుంచి పోటీ చేసే పార్టీ రాజ్యసభ అభ్యర్థులను వైకాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది.సుదీర్ఘ కసరత్తు >>2

## నేడు ప్రధాని మోడీతో సిఎం జగన్ కీలక భేటీ 2లో

### ఇచ్ఛాపురం నుంచి
# 'శంఖారావం'
### ప్రభుత్వం తీరుపై 11 నుంచి లోకేష్ పర్యటన
### రోజుకు 3 నియోజకవర్గాల్లో కేడర్‌తో సమావేశాలు

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వం పాలన తీరును ఖండిస్తూ 'యువగళం' చేపట్టిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 11 నుంచి శంఖారావం పేరతోమరో యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు.. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్‌ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో ఈసారి లోకేష్ పర్యటన సాగనుంది.. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న శంఖారావం యాత్ర ప్రతిరోజు 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగనుందని పార్టీ అధిష్ఠానంపేర్కొంది. 11 రోజులపాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈయాత్ర సాగుతుందని తెలిపారు.. వార్డు స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగడటారని తెలిపారు.. అదే సమయంలో వివిధ వర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్య వంతం చేయటం, రానున్న ఎన్నికల్లో అధికారపార్టీ తీరుపై ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశాలపై లోకేష్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం లోకేష్ ఆయా నియోజకవర్గ కేంద్రాలకువెళ్లి కేడర్‌తో సమావేశమవు >>2





గురువారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆచార్య ప్రభుపాదజీకి పుష్పాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

# అసెంబ్లీ నిరవధిక వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి.ప్రస్తుత ప్రభుత్వంలో చివరి అసెంబ్లీ సమావేశాలుగా అభిప్రాయపడుతున్న ఈ సమావేశాలు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కీలకంగా సాగాయి. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాల్లో చివరి రోజున ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో పాటు 9 ప్రాధాన్యత్తో కూడిన బిల్లులను వాయిదా వేసారు.ఆఖరి రోజు సమావేశంలో తెలుగుదేశం పార్టీ నిరుద్యోగ సమస్య,మహిళలకు భద్రతపై స్పీకరు తమ్మినేని సీతారామ్‌ను వాయిదా తీర్మానాన్ని కోరారు.అందుకు స్పీకరు తమ్మినేని సీతారామ్ అంగీకరించక పోవడంతో టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి గందరగోళం చేసారు.ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలను కొద్ది సేపు వాయిదా వేసారు.ఈ క్రమంలో ప్రభుత్వ విధానాలు పూర్తి ప్రజా వ్యతిరేక విధానాల నశించాలంటూ నినాదాలు చేసారు.ఈ రోజు అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు అని వారు వ్యాఖ్యానించారు.సభ తిరిగి ప్రారంభమైన తరువాత అసెంబ్లీలో పలు అంశాలపై చర్చ జరిగింది. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేసారన్నారు. మేం మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చామన్నారు. హామీలు నెరవేర్చని చంద్రబాబును వామ పక్షాలు ఎందుకు ప్రశ్నించలేదన్నారు.నిరుద్యోగభృతిపై చేతులెత్తేసిన చంద్రబాబును ఎందుకు ప్రశ్నించ లేదన్నారు. మేంచేసిన అప్పులతో సంక్షేమం పథకాలు అందించామన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులు ఎక్కడికి పోయాయి.గత ప్రభుత్వం చేసిన అప్పులతో ప్రజలకు ఏ మంచి పనైనా జరిగిందా? అప్పులపై టిడిపి గ్లోబెల్స్ ప్రచారం చేస్తోందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో పోలిస్తే మేంచేసింది తక్కువేనన్నారు. సమావేశంలో ప్రైవేటు యూనివర్శిటీ సవరణ బిల్లుకి అసెంబ్లీ ఆమోదం తెలిపింది.ఎన్నికల నేపథ్యంలో 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ నుంచి ఏప్రిల్- జూలై వరకు నాలుగునెలలపాటు వ్యయానికి రూ.88,215 కోట్లు పద్దును అసెంబ్లీ ఆమోదానికి ప్రతిపాదించారు. దీనికి ఆమోదం తెలుపునుంది.ఆర్జీయేకూటి విశ్వవిద్యాలయం సవరణ బిల్లు. ఎపి అసైన్డ్ భూముల సవరణ బిల్లు, ప్రభుత్వ సేవలలో నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరు,వేతన వ్యవస్థ, హేతు బద్ధీకరణ సవరణ బిల్లులకి సభలో ఆమోదం లభించింది.సమావేశం ప్రారంభ అధికార,విపక్షాల నాయకులు స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## భద్రత పెంపు

>> నల మేరకు భద్రత కల్పించడం జరిగింద న్నారు. ఎవరైనా వ్యక్తుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని వారికి గన్‌మెన్లను కేటాయించాలని ఇంటలిజెన్స్ విభాగం వారు ఇచ్చే నివేదిక మేరకు గన్‌మెన్లను కేటాయించడం జరుగుతుందని వివరిం చారు. కాగా షర్మిల రెండు రోజుల క్రితం తనకు భద్రత కల్పించాలని బహిరంగంగానే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో షర్మిల రాష్ట్ర వ్యాప్తంగా పిసిసి అధ్యక్షురాలుహోదాలో పర్యటిస్తు న్నారు. దీంతో స్థానికంగా ప్రోటోకాల్ అంశాలను పరిగణలోకి తీసుకుని భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు భద్రత పెంచినట్లు ఎస్‌పి వెల్లడించారు.

# సాగుకు సోలార్ విద్యుత్తు

>> ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు ముఖ్యంగా రైతులకు మెసెజ్ క్లియరుగా ఉండాలన్నారు.ఎక్కడా అపోహలకు అవకాశం ఇవ్వకూడదన్నారు. ట్రాన్స్ ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కలి ్పంచాలన్నారు.అదే విధంగా కెసాసిటర్లు కూడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం చేపటి ్టన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.వ్యవసాయరంగానికి అపరిమితంగా నిధులు కేటాయించే దిశలో ఎపి ప్రభుత్వం కీలక కార్యచరణ చేపట్టింది.పంటల సాగుకు పెట్టుబడిని పెట్టడంతో పాటు,వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధరను కల్పిస్తోంది.ఆ దిశలో రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడిని మూడు విడుతల అందిస్తు ప్రభుత్వం ఆర్బీకేల దా ్వరా పలు సదుపాయాలు అందుబాటులో కి తీసుకుని వచి ్చంది.ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు.చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడి ్డ అనా ్నరు.ఈ పథకానికి అనుగుణంగా విద్యుత్తుకు ఇబ్బందిలేకుండా 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు, మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడద న్నారు. ప్రజలకు మన మీద విశ్వసనీయత ఉంది. అందుకు అనుగుణంగానే మన అడుగులు ముందుకు పడాలన్నారు.గత ప్రభుత్వం రైతులకు విద్యుత్తు సరఫరా విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా ఈ విషయమై అధికారులు నిరంతరం దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో గాలి ఆధారితంగా విద్యుత్తు ఉత్పత్తి చేసే దిశలోను చర్యలు ముందుకు సాగుతాయని తెలిపారు.రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు ఉండాలన్నదనే ప్రభుత్వ లక్ష్యమని సీఎం జగన్ స్పష్టం చేసారు.

# నేడు ప్రధాని మోడీతో సిఎం జగన్ కీలక భేటీ

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ భారత ప్రధాని నరేంద్రమోడీతో నేడు సమావేశం కానున్నారు.ఇందు కోసం సిఎం జగన్ గురువారం సాయంత్రం విజయవాడ విమానాశ్రయం నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.ఈ రాత్రికి ఢిల్లీ జనపథ్‌లోని తన నివాసగృహంలో ఆయన బసచేస్తారు.పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులతో ఆయన సమావేశమవుతారు.రేపు అంట శుక్రవారం ఉదయం 10గంటల తరువాత ఆయన ప్రధాని నరేంద్రమోడీని కలుసుకుంటారు.ఆ మేరకు ఆయనకు ప్రధాని అపాయింట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం.

ప్రధానితో భేటీలో ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా,స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల, పోలవరం నిధులు త్వరిగతిన విడుదలకు ఆదేశాలు,పోలవరం ప్రాజెక్టు పూర్తి నిర్మాణ వ్యయంకు సంబంధించిన ఆమోదం,కేంద్ర జలశక్తి శాఖ పరిశీలనలో ఉన్న అంశాల పరిశీలన,2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు తెలంగాణా రాష్ట్రానికి సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించిన బకాయిల క్లియరెన్స్, కేంద్రవాటా నుంచి ఏపీకి రావాల్సి న చెల్లింపులు. జాతీయ ఆహర భద్రతాచట్టంకింద ఆంధ్రప్రదేశ్ ఎక్కువ కేటాయింపులు,ఎపీ కన్నా ఆర్థికంగా ముందు వరుసలో ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక,గుజరాత్ రాష్ట్రాలకు సమానంగా వాటా. దీని వలన రాష్ట్రంలో 56లక్షల కుటుంబాలకు కేంద్రం రేషన్ దక్కే అవకాశం,విభజన సమయంలో ఇచ్చిన హామీలు,కొత్త జిల్లాలో ఏర్పాటవుతున్న వైద్యకళాశాలలు, ఎపీఎండీసీ కింద ఏర్పడే ఉక్కు ప్లాంట్‌కు ముడిఖనిజం ఇచ్చే విధంగా కేంద్ర గనుల శాఖకు ఆదేశాలు, ఏపీ పౌరసరఫరా శాఖ దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న రాయితీల పరిష్కారం తదితరంశాలపై సీఎం జగన్ చర్చించే అవకాశం ఉంది.



గురువారం పార్లమెంటు భవనంవద్ద ఎదురుపడిన రక్షణమంత్రి రాజ్‌నాథ్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## 'శంఖారావం'

>> తారు. 58 నెలలుగా ఉత్తరాంధ్రలో ప్రభుత్వ విధ్వంసం, ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి అధికారంలోకి వచ్చాక చేపట్టాల్సి న చర్యలపై సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. శంఖారావం యాత్ర సందర్భంగా, వైఎస్సా ర్సీ పాలనలో తప్పుడు కేసులు, వేధింపులకు గురైనకార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలకు లోకేష్ భరోస్తా కల్పిస్తారని తెలిపారు. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో యువగళం పాదయాత్ర కొనసాగకపోవటంతో ఆ ప్రాంత ప్రజలు, కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు శంఖారావం పేరుతో నియోజవర్గాల వారీగా పర్యటనలుచేస్తారని తెలిపారు.. శంఖారావం మొదటి మూడు రోజుల వివరాలు ఇలా ఉన్నాయి. 11న ఇచ్ఛాపురం, పలాస,టెకనకలి, 12న నరసన్నపేట, శ్రీకాకుళం, ఆముదాలవలస, 13న పాతపట్నం, పాలకొండ, కురుపాం నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరగనుంది.

# ఓ వర్సిటీ కులపతిగా సిఎం

**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్‌లో ఓ యునివర్సి టీకి ముఖ్యమంత్రి చాన్స లర్‌గా వ్యవహరించేలా చట్టానికి సవర ణలు చేశారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జీయూకేటీ) ఛాన్స లర్‌గా సీఎం వ్యవహరించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లుకు బుధవారం అసెంబ్లీ ఆమోదం తెలిపింది. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారా యణ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. యూనివర్సి టీలకు సాధారణంగా గవర్నర్లు

### చట్ట సవరణ చేసిన ప్రభుత్వం

కులపతులుగా వ్యవహరిస్తారన్న విషయం తెలిసిందే. అయితే, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో అక్కడి గవర్నర్లు, ప్రభుత్వాలకూ మధ్య విబేధాలు తలెత్తడంతో అన్ని వర్సి టీలకు సిఎంలే ఛాన్స లర్లుగా ఉండేలా చట్టానికి సవర ణలు చేశారు. ఏపీలో ట్రిపుల్ ఐటీల కోసం ఏర్పాటు చేసిన ఆర్‌జీయూకేటీకి ముఖ్యమంత్రి కులపతిగా ఉండేలా చట్టాన్ని సవరించారు.

### సిఎం పాలనలో దేవాదాయ, ధర్మాదాయ శాఖలో

# విప్లవాత్మక మార్పులు

### ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,ఫి బ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో దేవదాయ,ధర్మాదాయ శాఖలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకుని వచ్చారు.,ఇవి దేవదాయ శాఖలో ఒక సువర్ణాధ్యాయం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రికొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు.వెలగపూడి సచివాలయంలో మంత్రి ఛాంబరులో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.గడిచిన ఐదేళ్ళ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సమర్ధవంతంగా జరిగిందని,అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరిందని అన్నారు.ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శించడం భాదాకరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అనేక దేవాలయాలను కూల్చేయగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వాటిన్నంటిని పునరుద్ధరించడమే కాకుండా 4500 కొత్త ఆలయాలను నిర్మించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1600కోట్ల వ్యయంతో ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు.శ్రీశైలం దేవాలయంలో భక్తులకు సౌకర్యం కల్పించే దిశగా సాలమండపాలు నిర్మాణాలను త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు.విజయవాడలో ఇటీవల జరిగిన మహాలక్ష్మి యజ్ఞ ం ఫలితంగా కేంద్రం నుంచి నిధులు వరదల్లా పారాయన్నారు.2018 వరుకు 1621 దేవాలయాలకు మాత్రమే ధూపదీప నైవేధ్యాల సౌకర్యం ఉందేదని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10వేల దేవాలయాల వరకు ధూపదీప నైవేధ్యాలు జరిగేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.

## రాష్ట్రంలో టిడిపి- జనసేన- బిజెపి పొత్తుల పంచాయితీ

**విజయవాడ,ఫిబ్రవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టిడిపి -జనసేన- బిజెపి సీట్ల సర్దుబాటు అంశం కీలకదశకు చేరుకుంది. నిన్న బిజెపి పెద్దలతో చంద్రబాబు జరిపిన చర్చల ప్రతిపాదనలను ఆపార్టీ నేతలు పవన్ కల్యాణ్ ముందు ఉంచే అవకాశం ఉంది.పొత్తులో భాగంగా బిజెపికి,జనసేనకు కలిపి తాను 30 అసెంబ్లీ సీట్లు,6 పార్లమెంటు సీట్లు ఇవ్వగలనని కమలనాధులకు చంద్రబాబు చెప్పినట్లు సామాజిక మాధ్యమాల కథనం,బిజెపి రాష్ట్రచీఫ్ పురందేశ్వరి ఈ విషయం తమకు తెలియనట్లు వ్యాఖ్యానించారు.మాజీ సుజనా చౌదరి పొత్తు ఒక్క పట్టాన తెలే అంశం కాదని పరోక్షంగా స్పష్టం చేసారు.ఈ ప్రతిపాదనలపైనే పవన్ కల్యాణ్‌తో బిజెపి హైకమాండ్ చర్చించే అవకాశం ఉంది.

## సభ్యుల ఆందోళన

>> నిరుద్యోగం, మహిళల భద్రత ప్రధాన సమస్యలుగా ఉన్నాయన్నారు. 27వేల ఖాళీలతో మెగా డిఎస్సీ ఇస్తామని యువతను మోసగించారని మండిపడ్డారు.కౌరవ సభను మళ్లీ గౌరవ సభగా మారుస్తామని చెప్పారు.శాసనసభను సైతం గత అయిదేళ్లుగా వైఎస్సార్సీ కార్యాలయంగా నడిపారన్నారు.భారతీయ జనతా పార్టీ కాళ్లపై పడటం, మొక్కడం వైఎస్సా ర్సీ సంస్కృతి అన్నారు. తెలుగుదేశానికి ఆ అవసరం లేదని అచ్చెన్నాయుడు అన్నారు. అనేక కేసుల్లో ఏ1 ముద్దాయిగా జగనే అలా చేస్తారంటూ దుయ్యబట్టారు.వైకాంగ్రెస్ చంద్ర బాబు,అమిత్‌షాలపై పెట్టిన ఫెక్‌పోస్టులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పిలుపు మేరకే తమ అధినేత చంద్రబాబు ఢిల్లీ వెళ్లారని స్పష్టం చేసారు. చంద్రబాబు దేనిపైన ఏకపక్ష నిర్ణయం తీసుకోర న్నారు. అక్కడి పరిణామాలపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా,అది రాష్ట్ర ప్రయోజనాల కోసమేన న్నారు. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ అసెంబ్లీ చివరిరోజు సమావేశాలను బ్లాక్‌డేగా అభివర్ణించారు. అందుకే బహిష్కరించామన్నారు.

## వైఎస్సార్సీ అభ్యర్థులు

>> అనంతరం సిఎం జగన్ వీరిని ఎంపిక చేసారు. వైవీ సుబ్బారెడ్డి, గొల్లబాబురావు, మేడా రఘునాథ్‌రెడ్డిలను రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థులుగా వైకాంగ్రెస్‌పార్టీ అధికారికంగా వెల్లడించింది.ఈ నెల 27న రాజ్యసభ ఎంపీలకు పోలింగ్ జరుగుతుంది. నేటి నుంచి రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లు స్వీకరిస్తారు.ఇక రాజ్యసభకు అభ్యర్దులుగా ఎన్నికయిన ముగ్గురు వైవీ సుబ్బారెడ్డి, గొల్లబాబురావు.మేడా రఘునాథ్ రెడ్డిలను సిఎం జగన్ అభినందించారు.వారు గురువారం మధ్యాహ్నం జగన్‌ను కలుసుకుని తమను అభ్యర్థులుగా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ముగ్గురు విజయం ఖాయమని సిఎం జగన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభలో ప్రస్తుతంఉన్న సంఖ్యాబలంతో మూడుస్థానాలను అధికార వైఎస్సార్సీ గెలుచుకునే అవకాశం ఉంది. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా భంగపాటు తప్పదు అన్నారు. రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయింది.నేటి నుంచి నామినేషన్‌ను స్వీకరిస్తారు. వీటిని అసెంబ్లీ కార్యదర్శికి అందించాల్సి ఉంది. ప్రస్తుత అసెంబ్లీలో అధికారికంగా వైకాంగ్రెస్‌కు 151,తెలుగుదేశంకు 22,జనసేనకు1,ఖాళీగా 1 ఉన్నాయి.

## కోడి కత్తి కేసు నిందితుడు శ్రీనివాస్‌కు బెయిల్

**విజయవాడ,ఫి బ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** కోడికత్తి కేసులో నిందితుడిగా ఉన్న జనిపల్లి శ్రీనివాస్ బెయిల్ లభించింది.అతడికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ..25వేల పూచీకత్తుతో రెండూ ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. ప్రతి ఆదివారం ముమ్మిడివరం పిఎస్‌లో హాజరు కావాలని స్పష్టంచేసింది. కేసుగురించి మీడియాతో మాట్లాడవద్దని శ్రీనివాస్‌ను హైకోర్టు ఆదేశించింది.2018 అక్టోబర్25న విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్షనేతగా ఉన్న నేటి సీఎం జగన్‌పై దాడికేసులో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేసారు.ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు ఎన్ఐఎ కోర్టులో పిటిషన్ దాఖలు చేసాడు. న్యాయస్థానం నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించాడు,దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది.జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పకుండా విచారణ ప్రక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని, దీంతో నిందితుడు జైలులోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణ ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంతకాలం జైల్లో ఉంచడం సరికాదని కోర్టుకు వివరించారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం ఇటీవల తీర్పును రిజర్వు చేసింది,ఇక ఇప్పుడు కోడి కత్తి శ్రీనివాస్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

### వారం - వర్జ్యం

తేది : 09-02-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
చతుర్దశి ఉ.8.03, అమావాస్య తె.4.28
శ్రవణం రా.11.28, వ.రా.2.59- తె.4.24
దు.ఉ.9.04-9.50
2) మ.12.53-1.39, ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** విలువైన డాక్యుమెంట్స్ వస్తువులు భద్రపరిచే విషయంలో మెళకువలు అవసరం.

**వృషభం :** నూతనమైన స్థలం లేక గృహం కొనుగోలు దాదాపుగా ఖాయమవుతుంది.

**మిథునం :** వాయిదా చెల్లింపులను క్రమపద్ధతిలో సక్రమంగా చెల్లించగలుగుతారు.

**కర్కాటకం :** కుటుంబ బాధ్యతలను నిర్లక్ష్యం చేయరు. నూతన ఋణ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం :** వృత్తి ఉద్యోగాల పరంగా అనుకూల ఫలితాలను సాధించగలుగుతారు.

**కన్య :** ప్రణాళికలను అమలు చేయడంలో పూర్తి స్థాయి విజయాన్ని సాధిస్తారు.

**తుల :** విదేశాలకు వెళ్ళాలనే ఆలోచనలు బలపడతాయి. ఆదాయపరంగా లోటు ఉండదు.

**వృశ్చికం :** కుటుంబ సభ్యులు మీకు అండగా నిలుస్తారు. వృత్తి ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెరుగుతుంది.

**ధనుస్సు :** ఏది ఏమైనా చెప్పుకోదగిన స్థాయిలో ఇబ్బందులు మాత్రం ఏర్పడవు.

**మకరం :** వెన్ను నొప్పి బాధించే సూచనలున్నాయి. మీ ఆలోచనలకు కార్యరూపాన్ని ఇస్తారు.

**కుంభం :** సంతాన క్షేమము మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. కొత్తకొత్త ఆలోచనలు చేస్తారు.

**మీనం :** ఆదాయానికిచ్చిన ప్రాముఖ్యత ఆరోగ్యానికి ఇవ్వరు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:08/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 339257
2nd Prize Rs.7000/- 03094
3rd Prize Rs.3500/-
11402 15580 29715 30573 36710
49058 52581 57877 74384 91005
4th Prize Rs.200/-
0766 1431 1598 3354 4756 5263 5985
6570 7099 9047
5th Prize Rs.100/-
0802 1057 2559 3086 3586 3785 4994
5103 5860 5886
6th Prize Rs.50/-
0007 1302 3362 4750 6413 7549 8991
0049 1324 3511 4793 6480 7724 9082
0095 1476 3540 4922 6496 7905 9319
0210 1736 3652 4946 6536 7946 9446
0221 1789 3676 4983 6612 8007 9579
0253 1844 3823 5132 6740 8062 9702
0329 1865 3825 5194 6749 8075 9833
0353 1994 3957 5485 6869 8102 9837
0386 2451 3976 5632 6876 8216 9840
0472 2480 4156 5651 6934 8334 9896
0590 2773 4302 5821 6969 8594
0701 2932 4336 5848 7051 8628
0746 3053 4572 5959 7264 8641
0774 3101 4582 6105 7287 8690
1301 3159 4707 6115 7545 8841

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 123100
2nd Prize Rs.7000/- 27180
3rd Prize Rs.3500/-
10173 10481 20201 38952 39820
48370 52430 55735 70148 83800
4th Prize Rs.200/-
0538 2690 2756 2892 5099 5262 6245
6960 7115 7614
5th Prize Rs.100/-
0358 0385 0560 4198 5662 6904 8220
8373 9717 9923
6th Prize Rs.50/-
0021 1214 3064 4483 5594 7510 8627
0066 1254 3127 4592 5834 7586 8761
0265 1457 3187 4621 5845 7616 9263
0409 1471 3237 4623 5939 7633 9333
0425 1473 3247 4651 6125 7758 9356
0430 1551 3490 4677 6338 7795 9364
0441 1770 3524 4740 6427 7884 9557
0485 1878 3624 4779 6484 8009 9667
0791 2064 3786 4827 6515 8036 9962
0839 2366 3957 4834 6523 8047 9992
0862 2433 4032 4867 6768 8066
0963 2547 4036 5085 6804 8157
0971 2623 4074 5213 6974 8232
1164 2837 4115 5446 7057 8409
1168 2890 4182 5577 7082 8467

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:08/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 291581
2nd Prize Rs.7000/- 19553
3rd Prize Rs.3500/-
09018 21920 33878 43702 45229
56668 69161 79370 85849 95169
4th Prize Rs.200/-
0929 1154 1274 1451 2640 3028 5611
7340 9132 9815
5th Prize Rs.100/-
0179 0533 2052 4065 5696 6243 6409
6909 7128 9981
6th Prize Rs.50/-
0057 1090 2826 4606 6169 7268 8782
0068 1288 2928 4785 6202 7280 8867
0200 1359 3012 5025 6639 7281 9127
0266 1388 3314 5135 6655 7331 9271
0272 1450 3338 5159 6667 7421 9337
0423 1559 3599 5241 6690 7776 9381
0429 1667 3723 5489 6745 7921 9791
0448 2003 3743 5655 6769 7972 9861
0449 2131 3755 5656 6773 8012 9921
0613 2171 3780 5661 6873 8034 9973
0674 2387 3798 5684 6996 8158
0772 2545 3961 5693 7033 8292
0916 2579 4430 5848 7089 8294
1009 2695 4474 5992 7146 8655
1052 2766 4482 6033 7233 8713

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 973412
2nd Prize Rs.7000/- 94052
3rd Prize Rs.3500/-
10468 21241 23860 37455 37656
44396 55140 66757 78385 88508
4th Prize Rs.200/-
0971 3598 5100 5510 5744 5828 7002
7273 7843 8297
5th Prize Rs.100/-
0867 1173 2199 2287 3836 4047 4410
4760 4952 5060
6th Prize Rs.50/-
0164 1253 2516 3788 5639 7127 9066
0166 1265 2575 3844 5712 7388 9129
0217 1644 2667 3895 5781 7757 9181
0261 1758 2690 3941 5903 7762 9203
0274 1812 2865 4026 6047 7925 9238
0345 1836 3089 4175 6059 7937 9372
0584 1854 3176 4510 6127 7959 9392
0728 1915 3239 4559 6163 8007 9588
0862 1942 3271 4647 6307 8240 9818
0933 1978 3328 4946 6388 8253 9835
0964 2014 3385 5099 6600 8318
1048 2049 3479 5237 6690 8320
1102 2138 3513 5379 6831 8516
1127 2171 3523 5473 6967 8589
1149 2172 3785 5477 7085 9049

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:08/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 558776
2nd Prize Rs.7000/- 35514
3rd Prize Rs.3500/-
05625 18635 29905 38034 44750
71984 82866 93297 98101 98478
4th Prize Rs.200/-
3428 4192 4283 4577 4632 5315 5546
5615 6070 9723
5th Prize Rs.100/-
0230 0856 1210 1843 4049 6008 8210
8481 8724 9870
6th Prize Rs.50/-
0045 1900 3102 5104 6559 8116 9129
0205 1930 3326 5186 6634 8125 9339
0344 1958 3335 5245 6818 8183 9341
0434 1976 3382 5252 6857 8271 9377
0592 2376 3436 5435 6952 8387 9622
0878 2394 3717 5496 7044 8438 9638
0879 2419 3731 5565 7105 8466 9662
0886 2428 3803 5645 7186 8626 9761
0982 2615 3965 5664 7217 8642 9808
0994 2658 3985 5720 7307 8647 9845
1030 2675 4013 5870 7372 8735
1043 2844 4047 6073 7575 8838
1053 2856 4452 6370 7841 9019
1105 2892 4730 6407 7846 9032
1598 3061 4881 6439 8022 9070

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 479359
2nd Prize Rs.7000/- 32197
3rd Prize Rs.3500/-
41778 42897 45481 79534 87255
87903 89321 91206 94294 97164
4th Prize Rs.200/-
1116 3196 4637 4652 5536 5757 6375
6992 8339 8501
5th Prize Rs.100/-
1810 2028 2247 2827 3220 3497 4738
7479 7573 8696
6th Prize Rs.50/-
0019 2080 3802 5069 6100 7861 8782
0045 2254 3823 5076 6246 7915 8859
0068 2429 3907 5267 6248 7916 9043
0144 2545 4005 5334 6345 7960 9173
0761 2568 4020 5399 6490 8194 9287
0779 2579 4025 5485 6677 8266 9484
0794 2743 4079 5535 6791 8291 9490
0838 2861 4163 5711 6906 8568 9636
1109 2890 4175 5748 6961 8624 9705
1120 3155 4483 5810 6981 8634 9894
1142 3193 4563 5876 7196 8641
1145 3256 4643 5963 7338 8687
1367 3560 4833 6037 7492 8735
1627 3672 4916 6051 7611 8769
1961 3792 4950 6090 7679 8778

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:08/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 617187
2nd Prize Rs.7000/- 83497
3rd Prize Rs.3500/-
11576 16810 20415 53199 59183
63191 65018 72284 89684 96007
4th Prize Rs.200/-
0148 0197 0237 2208 2894 4102 4640
6453 8203 9718
5th Prize Rs.100/-
0088 0353 1320 2226 2584 7100 7647
7937 8584 8786
6th Prize Rs.50/-
0071 1916 2830 4217 5545 7056 8728
0089 1966 2862 4589 5681 7139 8859
0325 2080 2918 4647 5709 7314 9084
0461 2161 2934 4650 5710 7398 9217
0609 2239 2995 4696 5804 7534 9463
0728 2531 3103 4710 5807 7603 9643
0911 2544 3119 5083 6019 7623 9678
0979 2572 3192 5201 6023 7670 9759
1023 2618 3405 5223 6090 7893 9871
1286 2681 3552 5292 6322 7928 9994
1647 2686 3784 5331 6429 8338
1742 2690 4013 5377 6776 8350
1756 2716 4084 5387 6825 8560
1778 2765 4132 5471 6943 8704
1784 2780 4163 5540 7036 8725

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 719133
2nd Prize Rs.7000/- 83972
3rd Prize Rs.3500/-
15620 15843 31582 35888 41973
43275 66302 66474 69142 84989
4th Prize Rs.200/-
0838 0917 1001 1373 1736 2881 3785
8236 9165 9958
5th Prize Rs.100/-
2138 4077 5367 6180 6268 6522 6654
6943 7256 9215
6th Prize Rs.50/-
0053 1289 3091 5113 6605 7976 9293
0226 1315 3122 5115 6652 8080 9385
0248 1413 3176 5126 6697 8227 9528
0438 1882 3262 5286 6837 8275 9533
0564 1915 3265 5479 6838 8276 9570
0605 2085 3385 5495 7217 8293 9637
0614 2096 3399 5543 7224 8446 9753
0794 2097 3603 5582 7345 8509 9785
0814 2270 3651 5661 7410 8595 9866
0852 2322 3969 5834 7443 8926 9910
1115 2359 4029 5862 7559 8939
1125 2453 4128 6080 7570 8944
1126 2526 4530 6220 7705 8958
1135 2884 4594 6350 7764 8994
1208 2943 4646 6441 7792 9282

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:08/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 833449
2nd Prize Rs.7000/- 43648
3rd Prize Rs.3500/-
21410 24214 27750 28672 37863
45869 50649 58547 60560 94219
4th Prize Rs.200/-
0303 0417 0565 2037 2824 4273 5964
7210 8731 8760
5th Prize Rs.100/-
0620 1997 2435 2741 3044 3230 3463
4473 5131 6870
6th Prize Rs.50/-
0339 2234 3402 4690 6406 8022 9448
0519 2296 3417 4722 6426 8176 9636
0567 2356 3471 4737 6452 8231 9790
0655 2496 3750 4746 6609 8357 9823
0778 2510 3819 4900 6882 8469 9884
0939 2511 3855 4923 7083 8568 9922
0957 2561 3880 5159 7094 8758 9926
1050 2585 3907 5307 7214 8836 9946
1116 2587 3999 5454 7465 8937 9985
1120 3105 4010 6014 7500 9044 9997
1232 3123 4181 6048 7565 9088
1444 3133 4403 6236 7593 9286
1582 3248 4515 6288 7631 9290
1967 3298 4630 6303 7794 9304
1988 3372 4663 6350 7918 9417

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 145678
2nd Prize Rs.7000/- 37461
3rd Prize Rs.3500/-
08979 11251 12774 15727 17412
26226 26334 28060 65663 90635
4th Prize Rs.200/-
2576 2966 3427 3768 4283 5006 5186
5534 6638 6919
5th Prize Rs.100/-
0426 1050 1117 2451 2503 3641 5488
6800 6922 8049
6th Prize Rs.50/-
0121 1593 2771 3851 5635 6749 8994
0357 1621 2800 4019 5669 6759 9442
0540 1622 2939 4021 5796 6860 9468
0678 1894 2991 4113 5799 7000 9727
0685 1925 2994 4238 5981 7032 9768
0699 1974 3072 4291 6054 7322 9789
0704 2291 3144 4382 6065 7347 9818
0820 2429 3237 4389 6067 7592 9864
0886 2504 3247 4658 6108 7896 9976
0989 2561 3280 5088 6128 8217 9992
1049 2572 3316 5136 6179 8513
1062 2591 3387 5288 6243 8680
1146 2597 3409 5390 6323 8705
1389 2675 3614 5514 6389 8770
1502 2761 3804 5618 6510 8958

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:08/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 436941
2nd Prize Rs.7000/- 71312
3rd Prize Rs.3500/-
14461 14769 25331 25799 36364
47663 58297 69513 82529 93287
4th Prize Rs.200/-
0742 1120 4425 5424 5707 5896 6880
7078 7429 8962
5th Prize Rs.100/-
3006 3209 3426 3729 3839 6105 6106
6640 6680 9252
6th Prize Rs.50/-
0338 1755 3268 4893 6153 7369 8944
0369 2012 3270 4918 6198 7372 9024
0417 2072 3394 4925 6215 7425 9110
0504 2079 3408 4981 6279 7555 9180
0602 2222 3573 5101 6410 7564 9402
0651 2247 3620 5334 6441 7726 9433
0715 2292 3899 5363 6535 7776 9580
0757 2333 4117 5402 6677 7864 9648
0967 2380 4126 5446 6845 8064 9718
0972 2428 4398 5632 7062 8144 9780
1219 2521 4581 5674 7160 8279
1263 2866 4661 5683 7185 8392
1609 2869 4670 5774 7215 8559
1640 2878 4780 5847 7247 8878
1753 2922 4880 5900 7259 8910

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 824783
2nd Prize Rs.7000/- 79975
3rd Prize Rs.3500/-
13473 24388 35598 46400 46823
57797 68885 79450 81655 92407
4th Prize Rs.200/-
0256 1499 3759 3962 4945 5344 5883
6431 7871 8938
5th Prize Rs.100/-
0160 0408 2426 3725 5426 6135 6424
8914 9036 9875
6th Prize Rs.50/-
0067 1796 3593 4767 5728 7547 9190
0163 1811 3686 4795 5812 7624 9208
0214 1921 3755 4901 5974 7673 9209
0814 1939 3848 5176 6302 7682 9376
0827 2238 3959 5251 6349 8099 9414
1169 2281 4179 5342 6507 8241 9546
1268 2351 4192 5345 6582 8245 9647
1276 2446 4235 5351 6725 8386 9707
1417 2541 4344 5442 6759 8401 9740
1639 2583 4449 5457 6848 8571 9764
1647 2673 4530 5565 6883 8620
1674 2724 4554 5625 6947 8671
1687 3051 4568 5641 7072 8817
1712 3285 4576 5648 7131 8940
1737 3543 4638 5710 7465 9019

# ప్రజాస్వామ్య వ్యతిరేక చీకటి జిఒలు

- సినిమా కోసం సభ వాయిదా సిగ్గుచేటు
- అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ తంతు అపహాస్యం
- ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలకు వేదికగా శాసనసభ
- టిడిపి సభ్యుల ధ్వజం
- అసెంబ్లీ ఆవరణలో పలు జిఒల నకళ్లు దహనం



ఉదయం 9.10 గంటల సమయంలో కూడ అధికార పార్టీ ఎమ్మెల్యేలు సభకు రాలేదని చెబుతున్న అచ్చెన్నాయుడు



**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కేవలం సినిమా కోసం సభను వాయిదా వేయటం సరైన పద్ధతికాదని నిరసిస్తూ టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గురువారం శాసను సభను బహిష్కరించారు.. వైకాపాప్రభుత్వం అయిదేళ్లలో తీసుకొచ్చిన జీవోలన్నీ ప్రజాస్వామ్య వ్యతిరేక జీవోలంటూ దుయ్యబట్టారు, ఈసందర్భంగా ప్రభుత్వం చేసిన పలు జీవో నకళ్లను అసెంబ్లీ ప్రాంగణంలో టిడిపి సభ్యులు దహనం చేశారు.. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఉదయం 9 గంటలకు సభ ప్రారంభమవుతుందని చెప్పి,. చివరకు సరిపడా సభ్యుల కోరం లేక సభను వాయిదా వేశారని అన్నారు. యాత్ర 2 సినిమా కోసం శాసనసభను వాయిదా వేయించటం జగన్‌రెడ్డికే చెల్లిందన్నారు. చివరి అసెంబ్లీ సమావేశాలను, బడ్జెట్ తతంగాన్ని వైకాపా ప్రభుత్వం అపహాస్యం చేసిందన్నారు. ఉదయం టిడిపి చేసిన నిరసనలో ఈ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పు బట్టామన్నారు. శాసన సభ ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందనిచెప్పారని, కానీ 9.15 వరకు సభలో కోరం లేకపోవటంతో సభను వాయిదా వేశారన్నారు. నేడుయాత్ర2 సినిఆ విడుదల అవుతోందని చెప్పి, జగన్‌రెడ్డి కోరిక మేరకు స్పీకర్ సభను వాయిదా వేశారన్నారు. తిరిగి 11 గంటల వరకు సభను సమావేశ పర్చలేదన్నారు. అందుకే టిడిపి శాసన సభాపక్షం ప్రభుత్వం తీరుపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తూ సభ్యులందరం బయటకు రావటం జరిగిందని తెలిపారు. పేదల బతుకులు బాగు చేయటం గురించి, సామాన్య ప్రజల జీవన స్థితిగతుల గురించి, మహిళలు, యువత, రైతుల సంక్షేమం గురించి ఒక్కచట్టం కూడ ఈ ప్రభుత్వం తీసుకురాలేదన్నారు. అందుకే బడ్జెట్ సమాశాల చివరి రోజున ఈప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజావ్యతిరేక చీకటి జీవోల కాపీలను దహనం చేశామని తెలిపారు.

ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలకు వేదికగా శాసనసభ: టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు.

బూతులు తిట్టటం, దాడులు చేయటం, మహిళల గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కించపరచటం, ప్రతిపక్ష సభ్యుల గొంతు నొక్కటం వంటి ప్రజాస్వామ్య విరుద్ధ ఘటనలకు వేదికగా శాసనసభను వైకాపా ప్రభుత్వం నిలిపిందని టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచినేటి వరకు ప్రజాస్వామ్య చరిత్రలో ఉమ్మడి రాష్ట్రంలోగానీ, విభజనానంతర రాష్ట్రంలో కానీ శాసనసభ జరిగిన తీరు ఒకెత్తయితే, 4ఏళ్ల 10 నెలల జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనలో జరిగింది ఒక ఎత్తని అన్నారు. జగన్ పాలనలో శాససభ నిర్వహించిన రోజులన్నీ బ్లాక్‌డేస్ అనేచెప్పాలన్నారు. నిండు సభ సాక్షిగా వైకాపా సభ్యులతో ప్రతిపక్ష సభ్యులపై దాడులుచేయించిందన్నారు. ఈసభలోనే , వైకాపా ఎమ్మెల్యేలు మంత్రులు బూతులతో ప్రతిపక్ష సభ్యులపై విరిచుకుపడ్డారన్నారు.. ఈసభలోనే ప్రజస్వామ్యంలో అధికారపక్షానికి, ప్రతిపక్షానికి సమాన అవకాశం ఇవ్వాల్సిన తరుణంలో ప్రతిపక్ష సభ్యులు నోరెతనతకుండా వారి గొంతులు నొక్కే సింద న్నా రు.. ఈసభలోనే మహిళ ఆత్మాభిమానాన్ని, గౌరవాన్ని కించపరిచేలా జగన్‌రెడ్డి ప్రభుత్వం ఈ శాసనసభను కౌరవసభగా మార్చిందన్నారు. ఇలాంటి అనేక దుశ్చర్యలకు ప్రజాస్వామ్య హనన చర్యలకు వేదికగా నిలిచిన ఈసభలో చేసిన అనేక ప్రజావ్యతిరేక చట్టాలకు సంబంధించిన జీవోలను తగలబెట్టామన్నారు. జీఓనెంబర్లు 2430, 217, 159, 98, 99, 96, 22, 464, 90, 512కు సంబంధించి కాపీలను దహనం చేశామన్నారు. ఇలాంటి చీకటి జీవోలను ఈ ఐదేళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వం 240కు పైగా తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర శాసనసభను జగన్‌రెడ్డి కౌరవ సభగా మార్చారని నిలదీశారు.. చంద్రబాబు -పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో గౌరవసభగా మారాకే తిరిగి టిడిపి సభ్యులందరం, సభలో అడుగుపెడతామని రామానాయుడు పేర్కొన్నారు వైకాపా సభ్యులకు సినిమాలే ముఖ్యమయ్యాయి: ఎమ్మెల్యే డోలా

**బాలవీరాంజనేయస్వామి:** తెలుగు మహిళల్ని కించపరిచి, వారి ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని రోడ్డున పడేసిన ఈ శాసనసభ కార్యకలాపాలు నేటితో ముగిశాయని ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి అన్నారు.. సభలోనిసభ్యులపై చరిత్రలో మొదటిసారి భౌతిక దాడులు జరిగాయన్నారు.. ఈసభలోనే స్పీకర్‌కు మైక్ ఇవ్వకుండా సభానిర్వహణకు స్పీకర్‌కు అధికారం లేకుండా చేసిందన్నారు.

ఈసభలోనే చివరకు కోరం లేక ఆలస్యంగా సభ ప్రారంభమైంది కూడ ఇక్కడే అన్నారు. సభకు రాకుండా వైకాపా సభ్యులు సినిమాలకు వెళ్లటాన్ని ఏమనాలి? అని నిలదీశారు.. ప్రజల బాధలు, రాష్ట్ర సమస్యల కంటే ఈసిఎంకు ,వైకాపా సభ్యులకు సినిమాలే ముఖ్యమయ్యాయని అన్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడి జెఇఒ సదాభార్గవి బదిలీ

- రాష్ట్ర గురుకులాలా కార్యదర్శిగా నియామకం



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం తిరుపతి జెఇఒ (విద్య,వైద్యవిభాగాలు)సదాభార్గవి బదిలీ అనివార్యమైంది. ఆమె పదవి గత ఏడాది ఏడాదికాలం పొడిగింపు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆమెను టిటిడి నుండి బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడించింది. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (గురుకులాల) కార్యదర్శిగా నియమించారు. 2015 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన సదాభార్గవి టిటిడి జెఇఒగా 3సంవత్సరాలు 8నెలలుపాటు సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. ఆమెను టిటిడిలో విద్య,వైద్యవిభాగాల జెఇఒగా తన పాలన అందరికీ ఆమోదయోగ్యంగా పనిచేసి ఉన్నతాధికారుల నుండి మన్ననలు అందుకున్నారు. విద్యాసంస్థలకు ఏ గ్రేడ్ రావడం, మెరుగైన ఫలితాలు, విద్యార్థుల్లో మేథోశక్తి వెలికితీతకు ఎంతగానో ఆమె చేసిన కృషి అభినందనీయంగా మారింది. శుక్రవారం ఆమె టిటిడి జెఇఒ పోస్టు నుండి రిలీవ్ కానున్నారు. ఈ స్థానంలో ప్రభుత్వం ఎవరినీ నియమించలేదు.

## 11న అయోధ్యకాండ 7వ విడత అఖండపారాయణం



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రంలోని నాదనీరాజనం వేదికపై 11వతేదీ ఆదివారం ఉదయం 7వ విడత అయోధ్యకాండ అఖండపారాయణం జరగనుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు జరిగే ఈ కార్యక్రమం ఎస్వీబిసి ప్రత్యక్షప్రసారం చేయనుంది. అయోధ్యకాండలోని 22నుండి 25వ సర్గవరకు నాలుగు సర్గాల్లో 155 శ్లోకాలు, యోగవాశిష్టం.ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 180 శ్లోకాలను పారాయణం చేస్తారు. ఎస్వీ వేదవిజ్ఞానపీఠం,ఎస్వి వేదవిశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## నామసంకీర్తన భగవంతునికి ప్రీతికరం

-విద్యాప్రసన్నతీర్థస్వామి



**తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** మానవ జీవితం సమస్యల వలయమని, వీటి నుండి బయటపడాలంటే నవవిధ భక్తిమార్గాల్లో నామసంకీర్తనకు విశేష ప్రాధాన్యం ఉందని బెంగుళూరు కుక్కేసుబ్రమణ్య మఠాధిపతి విద్యాప్రసన్నతీర్థస్వామి ఉద్ఘాటించారు. శ్రీవారి పరమభక్తుడు, కర్నాటక సంగీత పితామహుడు పురందరదాసు ఆరాధన మహోత్సవాలులో భాగంగా గురువారం తిరుమల ఆస్థానమండపంలో కార్యక్రమం జరిగింది. విద్యాప్రసన్నతీర్థస్వామి మంగళశాసనాలు అందిస్తూ భగవంతుని చేరాలంటే ముందు ఆయన పరమభక్తుల అనుగ్రహం అవసరమని పురాణాలు పేర్కొంటున్నాయని, ఈ కోవకు చెందిన పరమభక్తుడు పురందరదాసు అన్నారు. నేడు వేలాదిమందిభక్తులు పురందరదాసు రచించిన లక్షలాది కీర్తనలు ఆలపిస్తూ స్వామివారి కృపకు పాత్రులవుతున్నారన్నారు. కలియుగంలో నామసంకీర్తనకున్న వైశిష్ట్యం గొప్పదన్నారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ 4.75లక్షల సంకీర్తనలు రచించడం దైవాంశ సంభూతుడు ,సాక్షాత్తు నారదస్వరూపులైన పురందరదాసుకే సాధ్యమైందన్నారు. మానవాళికి పురందరదాసు జీవితసారమే ఆదర్శప్రాయమన్నారు. అనంతరం విద్యాప్రసన్నతీర్థస్వామిని దుశ్శాలువ, శ్రీవారి ప్రసాదంతో సన్మానించారు. అంతకుముందు ఉదయం సుప్రభాతం, ధ్యానం, సామూహిక భజన, నగరసంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. దాస సంకీర్తనలను భజనమండళ్ళ దాససాహిత్యకళాకారులు ఆలపించారు.

## రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు: ఎంపి సిఎం రమేష్

- టిడిపి, బిజెపి పొత్తుపై సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ ఫిబ్రవరి 08 ప్రభాతవార్త ప్రతినిధి** :కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో టీడీపీ అధినేత చంద్రబాబు భేటీ కావడంతో ఏపీ రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. పాత మిత్రులు మళ్లీ ఒకటి కాబోతున్నారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ స్పందిస్తూ. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని అన్నారు. త్వరలోనే ఏపీలో పొత్తులపై పూర్తి క్లారిటీ వస్తుందని చెప్పారు. అమిత్ షాను తాను కలిసినప్పుడు కూడా ఏపీ రాజకీయాలు చర్చకు వచ్చాయని సీఎం రమేశ్ తెలిపారు. ఏపీలో సీఎం జగన్ ను గద్దె దింపేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా ఏపీకి మేలు జరగాలంటే. బీజేపీ అధికారంలోకి రావాలని అన్నారు. ప్రజలకు మేలు చేసే చట్టాలు చేసేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి టీడీపీ మద్దతుగా నిలిచిందని మోదీ ప్రభుత్వం మంచి పనులు చేసిందని,పార్టీ ఆదేశిస్తే లోక్ సభ కు పోటీ చేసేందుకు తాను సిద్దమని చెప్పారు.

## సమస్యకు సమ్మె పరిష్కారం కాదు : హైకోర్టు

**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం, అనుబంధ పిటిషన్లపై అతికించేందుకు తెచ్చిన రూ.20 వెల్ఫేర్ స్టాంప్, తదితర అంశాలపై రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరించి సమ్మె చేయడంపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. సమస్యలకు సమ్మె పరిష్కారం కాదని, న్యాయస్థానాల్లో పోరాడాలని వ్యాఖ్యానించింది. సమ్మె విరమింపజేసేందుకు ఇప్పటి వరకు ఏమి చర్యలు తీసుకున్నారని ఏపీ బార్ కౌన్సిల్ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ను ప్రశ్నించింది. చర్చలు జరిపి సమ్మె విరమింపచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. అప్పటికి విరమించకపోతే సంబంధిత న్యాయవాదులపై ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలంది. సమ్మె పేరుతో వ్యవస్థను స్తంభింపజేయడం సరికాదంది. వ్యవస్థను నడిపించాల్సిన బాధ్యత తమపై ఉందని. వ్యాఖ్యానించింది. టైటిలింగ్ చట్టం విషయంలో న్యాయవాదుల ప్రయోజనాలను కాపాడుతూ ఇప్పటికే మధ్యంతర ఉత్తర్వులిచ్చామని గుర్తుచేసింది. వివరాలతో కౌంటర్ వేసేందుకు విచారణను ఈ నెల 14కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. కోర్టు విధులు బహిష్కరించడానికి వీల్లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్లు విధులకు దూరంగా ఉండాలంటూ తీర్మానం చేయడాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది తాండవ యోగేశ్ హైకోర్టులో పిల్ వేశారు. బుధవారం జరిగిన విచారణలో వాదనలు వినిపిస్తూ నాలుగు నెలలుగా దిగువ కోర్టుల్లో న్యాయవాదులు సమ్మె చేస్తున్నారని తెలిపారు. వివిధ కోర్టుల్లో 8.64లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని. సమ్మె వల్ల కొంతమంది న్యాయవాదులు, కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు గుదవుతన్నారని తెలిపారు. ధర్మాసనం స్పందిసూనత సమ్మెను విరమింపచేసేందుకు ఏం చర్యలు తీసుకున్నారని ఏపీ బార్ కౌన్సిల్ తరపు న్యాయవాది జి వెంకటరెడ్డిని ప్రశ్నించింది. పలుమార్లు సర్క్యులర్ పంపి సమ్మెను విరమించాలని కోరినట్లు ఆయన బదులిచ్చారు. చర్చలు జరపగా ఏకాభిప్రాయం కుదరలేదన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరపున న్యాయవాది కుంచెం మహేశ్వరరావు వాదనలు వినిపిస్తూ. సమ్మె విరమించకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఏపీ బార్ కౌన్సిల్‌పై ఉందని. అక్కడ చర్యలు తీసుకోకపోతే తాము తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది (జీపీ) మహేశ్వరరెడ్డి వాదనలు వినిపిసూనత రూ.20 వెల్ఫేర్ స్టాంప్ విషయంలో ప్రభుత్వం చట్ట సవరణ చేసి జీవో ఇచ్చిందని తెలిపారు. టైటిలింగ్ యాక్ట వ్యవహారం హైకోర్టులో పెండింగ్‌లో ఉందని చెప్పారు.

## జనసేనకు గాజుగ్లాసు గుర్తు కేటాయించడంపై వ్యాజ్యం

**విజయవాడ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి** :తమ పార్టీ దరఖాస్తును పట్టించుకోకుండా ఎన్నికల కమిషన్ (ఈసీ) గాజు గ్లాసు గుర్తును జనసేనకు కేటాయించిందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్(సెక్యూలర్) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాజమండ్రికి చెందిన ఎం శ్రీనివాస్ బుధవారం హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఈసీ కార్యదర్శి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులు. హైదరాబాద్‌లోని జనసేన పార్టీ అధ్యక్ష/కార్యదర్శిని వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. గురువారం హైకోర్టు ఈ వ్యాజ్యంపై విచారణ జరపనుంది. గాజు గ్లాసును ఫ్రీ సింబల్‌గా 2023లో ఈసీ ప్రకటించిన వెంటనే ఆ గుర్తు కోసం మొదటగా దరఖాసునత చేశానని పిటిషనర్ పేర్కొన్నారు. దానిని పట్టించకోకుండా జనసేనకు పార్టీ గుర్తు కేటాయిస్తూ 2023 ఆగస్టు 18, ఈ ఏడాది జనవరి 24న ఈసీ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తమ పార్టీకి గాజు గ్లాసు గుర్తును కేటాయించేలా ఆదేశించాలని కోరారు.

## తమ్మినేని సీతారామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్



**విజయవాడ.ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:**స్పీకరు తమ్మినేని సీతారామ్ జన్మదిన శుభాకాంక్షలను సీఎం జగన్ స్వయంగా తెలిపారు. నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని సీఎం జగన్ స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆకాంక్షించారు. శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు విపక్షనేత అచ్చెన్నాయుడు, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, మంత్రులు ఆర్కే రోజా,ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, ఉషాశ్రీచరణ్,జోగి రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

# 100 రోజుల్లో రాష్ట్రంలో రామరాజ్యం

## దేవాలయం లాంటి అసెంబ్లీని పార్టీ కార్యాలయంగా మార్చేశారు

## టిడిపి, జనసేన ప్రభుత్వం రాగానే వైఎస్సార్సీ సోషల్‌మీడియా ఆట కట్టిస్తాం

## అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



గురువారం ప్రభుత్వం తీరుని నిరసిస్తూ ప్లకార్డులతో పాదయాత్రగా సభకు వస్తున్న అచ్చెన్నాయుడు, పార్టీ ఎమ్మెల్యేలు

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** శాసన సభలో బడ్జెట్ సమావేశాల చివరి రోజైన గురువారం ఉభయ సభలకు వెళ్లే ముందు సచివాలయ అగ్నిమాపక కేంద్రం వద్ద తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు.. నిరసనలో భాగంగా 'పుపాధి లేక నిరుద్యోగుల ఆకలి కేకలు', 'రక్షణ లేక మహిళల ఆర్తనాదాలు', 'అసమర్థ సిఎం : అధోగతి పాలైన రాష్ట్రం' అని పేర్కొంటూ బ్యానర్లు, ప్లకార్డులతో పాదయాత్రగా అసెంబ్లీ హాలులోకి చేరుకున్నారు. తొలుత రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, 5 ఏళ్లపాటు 5 కోట్ల ప్రజల తరపున ప్రధాన ప్రతిపక్షం విన్పించే గొంతుని జగన్‌రెడ్డి ప్రభుత్వం తొక్కేసిందన్నారు. మరో 100 రోజుల్లో రాష్ట్రంలో రామరాజ్యం తీసుకొస్తామన్నారు.. రాష్ట్ర శాసన సభ అయిదు కోట్ల ప్రజలకు దేవాలయం వంటిదన్నారు. అలాంటి సభలో పాలకులు తీసుకునే ప్రతినిర్ణయం ప్రజలకు ఉపయోగపడలా ఉండాలన్నారు. ప్రజలకు మంచి చేయటానికి శాసనసభ వేదికగా, ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కానీ పవిత్రమైన సభను జగన్‌రెడ్డి తన సొంత పార్టీ కార్యాలయంగా మార్చారన్నారు. వైకాపా ప్రభుత్వం , జగన్‌రెడ్డి తీసుకొచ్చిన ప్రతిచట్టం రాష్ట్ర వినాశనానికి పాటుపడిందన్నారు. ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడింది లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రబుత్వం ఎంత అవసరమో, ప్రజల పక్షాన మాట్లాడటానికి ప్రతిపక్షం కూడ అంతే ముఖ్యమన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో శాసనసభలో ప్రతిపక్షం గొంతును దారుణంగా నొక్కేశారన్నారు.. ఇవాళ బడ్జెటన సమావేశాల్లో నాలుగో రోజు సభ నిర్వహణకు చివరి రోజని అన్నారు. ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటూ, వారి తరుపున టిడిపి రోజుకో అంశంపై వాయిదా తీర్మానం ఇస్తుంటే మా గోడు అంటే ప్రజల గోడు పట్టించుకోకుండా ప్రభుత్వం దారుణాతి దారుణంగా టిడిపి సభ్యుల్ని సస్పెండన చేయటం దారుణమన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడక ముందు సిఎం యువతకు అనేక హామీలిచ్చారని, అధికారంలోకి వచ్చాక మెగా డిఎస్సీ ప్రకటిస్తామని, ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తామని చెప్పుకొచ్చారన్నారు.. చంద్రబాబు యువతకు అబద్ధాలు చెబుతున్నారన్నారు.

## న్యాయవ్యవస్థపై ప్రజలకున్న నమ్మకం మరింత పెరిగింది

-'కోడికత్తి' శ్రీనుకు బెయిల్ మంజూరుపట్ల అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కోడికత్తి శ్రీనుకి బెయిల్ మంజూరు చేయటం నిజంగా అభినందనీయమని, చట్టాలపై ప్రజలకు ఉన్న గౌరవం మరింత పెరుగుతుందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు గురువారం వ్యాఖ్యానించారు. శ్రీనివాస్‌కు బెయిల్ రావటంతో న్యాయవ్యవస్థపై ప్రజలకున్న గౌరవం మరింత పెరిగిందన్నారు. తొలినుంచీ జగన్‌రెడ్డి తన స్వార్ధానికి దళిత యువకుడు శ్రీనివాస్‌ను, అతని కుటుంబాన్ని బలిచేశాడని మేం చెబుతూనే ఉన్నామన్నారు. మూర్ఖుడైన జగన్‌రెడ్డి అన్యాయంగా దళితబిడ్డను జైల్లో మగ్గిపోయేలా చేశారన్నారు. కోడికత్తితో చంద్రబాబే తను పొడిపించాడని ప్రతిపక్షంలో ఉన్నపుడు జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేశారన్నారు.. జగన్ కోరితేనే,, ఎన్ఐఏ కోడికత్తి కేసుపై విచారణ జరిపిందన్నారు.. తర్వాత ఆ వ్యవహారంలో ఎలాంటి రాజకీయ కుట్ర లేదని తేల్చిందన్నారు. చట్టంలోని లొసుగుల్ని అడ్డుపెట్టుకుని జగన్‌రరెడ్డి కోడికత్తి శ్రీనివాస్‌ను దారుణంగా జైల్లో మగ్గిపోయేలా చేశారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

## సమాచార కమిషనర్లు, లోకాయుక్త పోస్టులపై రాని స్పష్టత

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఖాళీగా ఉన్న మూడు సమాచార కమిషనర్ల పోస్టులు,ఉపలోకాయుత పోస్టులను భర్తీ చేసేందుకు గురువారం నిర్దేశించిన సమావేశంపై ఒక స్పష్టత రాలేదు.ఈ సమావేశం ఉదయం 11గంటలకు జరుగాల్సివుండగా ఎంపిక కమిటీలో ఉన్న సీఎం జగన్‌గాని,విపక్షనేత చంద్రబాబుగాని ఈ సమావేశానికి హాజరుకాలేదు.నిర్దేశిత కమిటీ సమావేశాలకు రావాలంటూ పంపిన లేఖ తనకు ఒక రోజు ముందు మాత్రము అందిందని, ముందే నిర్ణయించుకున్న కార్యక్రమాల్లో బీజీగా ఉన్నందున ఈ సమావేశాలకు రాలేనని చంద్రబాబు నిర్దేశిత ఎంపిక కమిటీకి స్పష్టం చేసారు.సాధారణ పరిపాలనశాఖకు ఆయన లేఖ పంపారు..కనీసం రెండు వారాల ముందు సమాచారం ఇస్తేనే అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉంటుందని తెలిపారు.

## 5 జిల్లాలకు కేన్సర్ కేర్ సెంటర్‌లు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** వెనుకబడిన ఉత్తరాంధ్ర మన్యం జిల్లా పార్వతీపురంలో మెడికల్ కాలేజి ఏర్పాటుకు ముందడుగు పడింది. 419.47 కోట్లు నిధుల కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యసేవలు, మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ గురువారం పార్వతీపురంలో మెడికల్ కాలేజి ఏర్పాటుకు టెండర్లను ఆహ్వానించింది. అలాగే ఏలూరు జిల్లాలో న్యూజివీడు ఏరియా ఆసుపత్రి స్థాయి పెంపుతో పాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు 3.09 కోట్లు నిధులు కేటాయించింది. ఈ పనులకు కూడా టెండర్లు పిలిచింది. ఇదిలా ఉండగా నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో ముఖ్యమైన జిల్లా కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో క్యాన్సర్‌కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**OFFICE OF THE RECOVERY OFFICER-II, DEBTS RECOVERY TRIBUNAL**
**(Ministry of Finance, Government of India)**
**Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam- 530020**

**FORM-17**
**(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)**
**NOTICE FOR SETTLING A SALE PROCLAMATION**
**R.P.No.1050 of 2018 in OA No.726 of 2015**
**IDBI Bank Limited, Atreyapuram Branch, Attreyapuram, East Godavari District**
**Versus**
**Sri Kodati Venkata Kanaka Durga Rao & another**

To
**(CD 1) Sri Kodati Venkata Kanaka Durga Rao,** S/o Venkateswara Rao, D.No. 8-20, Mortha, Undrajavaram Mandal, West Godavari District
(CD 2) Sri Muppidi Venu, S/o Veeraswamy, H.No.4-272/2, Kamanagaruvu, Amalapuram, East Godavari District

Whereas in execution of Recovery Certificate dated 22.01.2018 in O.A.No.726/2015 for Rs.66,17,504/- with future interest @ 13.50% p.a. with yearly rests from 15.10.2015 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

**SPECIFICATION OF PROPERTIES**
**SCHEDULE**

Property in an area of Ac.1.48 cents covered by RS Nos. 1042/3, 1042/4, 675/5B, 675/6 and 675/7 situated at Kamanagaruvu village, within Kamanagaruvu Gram Panchayati, Hamlet of Amalapuram within Sub Registrar, Amalapuram, E.G.Dist comprising of 4 items

**Item 1:** Ac.0.55 cents-0.224 hectors of land on western side out of Ac.2.17 cents in full covered by RS No.1042/3 within the following boundaries: East : Land of proposed mortgagor, South Irrigation canal, West : Irrigation canal, North: Land of Machiraju Vinayaka rao and others

**Item 2:** Ac.0.25 cents-0.101 hectors of land comprising of Ac.0.06 cents in full in RS No.675/6 and Ac.0.19 cents in full in RS No.675/7 in a single item within the following boundaries: East : Irrigation canal, South: Land of Rajulupudi Vishnu, West: Land of Tikkireddi Venkata Rao, North: Land of Tikkireddi Venkata Rao

**Item 3:** Ac.0.58 cents - 0.234 hectors of land in full in RS No.675/5B within the following boundaries: East : Item No.2, South: Land of Machiraju Vinayaka Rao, West: Land of Saladi Bapanna, North: Land of Kamana Subrahmanyam

**Item 4:** Ac.0.10 cents - 0.040 hectors of land in full in RS No. 1042/4 within the following boundaries: East : Land of Machiraju Narayana Rao, South: Above Items of lands, West: Above Items of lands,North Irrigation canal

**(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 28th December, 2023)**

**(B.N.S.V.S.K.BANGARRAJU)**
**Recovery Officer-II, Debts Recovery Tribunal, Visakhapatnam**

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# పొంచి ఉన్న మంచినీటి సమస్య!

జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటేఅక్కడ జీవం ఉంటుంది. అందుకే 'ఎప్పుడు ఎడతెగక పారుయేరు...' ఉన్న చోటే ఎంపిక చేసుకొని ఉండమన్నారు సుమతీశతకకారుడు. బర్రెపోతే కానీ పాడిసంగతి తెలియదంటారు. అలాగే బావి ఎండిపోతేకానీ నీటి విలువ సంగతి తెలియదంటారు. వేసవి కాలం వస్తుందంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళనచెందడం సర్వసాధారణమైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనరాహిత్యం, ప్రకృతి సహాయనిరాకరణ తోడుకావడంతో తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది మంది ప్రజలు గుక్కెడు మంచినీటి కోసం పడరానిపాట్లు పడకతప్పడం లేదు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. దాదాపు ముప్పైఆరు రకాల రోగాలు కేవలం జలకాలుష్యం వల్లనే వస్తున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు మంచినీటి సమస్య దేశవ్యాప్తంగా తీవ్రంగానే ఉన్నట్లు చెప్పొచ్చు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా అది సాధించాం, ఇది సాధించాం అని గొప్పలు చెప్పుకుంటున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచి నీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లోనే ఉన్నాం. అలాని మంచినీటి కోసం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని చెప్పడంలేదు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు పనిచేస్తున్నారు. కానీ వ్యయం చేస్తున్న నిధులు ఏమేరకు కింది స్థాయి వరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనేకాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్య తీవ్రంగానే ఉంటుంది. బోరుబావులపై ఆధారపడాల్సిన పరిస్థితులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. యేటా తెలుగు రాష్ట్రాల్లోనే పరిశీలించినా వేలాదిబావులు కొత్తగా పుట్టుకొస్తున్నాయి. భూగర్భజలాల వినియోగం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. అదేస్థాయిలో నీటి వృధా పెరిగిపోతున్నది. ముఖ్యంగా వ్యవసాయరంగంలో ఉచితవిద్యుత్ కూడా ఈ నీటివృధాను పెంచుతున్నదనే చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశంలో అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్‌లో యేటా 250ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలు వినియోగిస్తున్నారు. దీనిపైఏదో నామమాత్రపు నిబంధనలు ఉన్నా పట్టించుకోకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. వాస్తవంగా దేశంలో ఆరువేల ఐదువందల డెబ్భైరెండు భూగర్భజలాల బ్లాకులు ఉండగా వాటిల్లో మూడోవంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలు వాడుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భజలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. బోరుబావులసంఖ్య యాభైయేళ్లలో 120 రెట్లు పెరిగి దాదాపు మూడు కోట్లకుపైగా బోరుబావులు చేరుకున్నాయి. ఇటీవల సన్నకారు, చిన్నకారు, మధ్యతరగతి రైతులు కొంతమేరకు లాభపడిన మాటవాస్తవమే అయినా నానాటికీ బోరుబావుల మీదనే ఆధారపడే పరిస్థితి పెరిగిపోతే ఇది అనేక అనర్థాలకు దారితీస్తుంది. దేశంలో భూగర్భజలాల వినియోగం మూడింతలు పెరగడం నీటినియమాలు నీరుగారిపోతున్నాయనేందుకు సజీవసాక్ష్యాలుగా పేర్కొనవచ్చు. పంజాబ్‌లో 75శాతం, రాజస్థాన్‌లో 60శాతం, కర్ణాటక, తమిళనాడులో 40శాతం అధికంగా భూగర్భజలాలు వాడుకుంటున్నట్లు అనధికార అంచనాలే చెబుతున్నాయి. దేశరాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో యేటా యాభైనాలుగు లక్షల కోట్ల లీటర్ల మేర భూగర్భజలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేకప్రాంతాల్లో భూగర్భజలాలు తాగుయోగ్యమైనవి కావని కేంద్రమే గతంలో ప్రకటించింది. పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా దేశంలోని 250 జిల్లాల్లో ఇనుము, 228 జిల్లాల్లో ఫ్లోరైడ్, 169 జిల్లాల్లో క్షారత, 39 జిల్లాల్లో భూగర్భజలాలు పాషాణ స్థాయికి అధికంగా ఉన్నాయని కేంద్రమే అంగీకరించింది. ముఖ్యంగారాజస్థాన్, గుజరాత్, కర్ణాటక పరిస్థితి తీవ్రస్థాయిలో ఉంది. పాతాళం లోతులోకి దిగజారిపోతున్న జలాలను పైకి తోడడానికి అటు విద్యుత్‌కానీ, ఇటు డీజిల్ కానీ వాడకం పెరిగిపోతున్నది. మంచినీటి కొరతను ఆసరా చేసుకొని కొందరు దళారులు మంచినీటి వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా నీటి వ్యాపారం కోట్లల్లోకి చేరుకున్నది. వేసవి వస్తుందంటే తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారానికి అదుపు లేకుండాపోతున్నది. ఈ వ్యాపారం ఇప్పుడు నగరాలు, పట్టణాలకే కాక మండల, కేంద్రాలు, గ్రామాలు, శివారు ప్రాంతాలకు కూడా విస్తరించింది. ఏ కోణంలో చూసినా మంచినీటి పరిస్థితి రానురాను క్లిష్టంగా మారుతున్నది. భూగర్భజల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. మరొకపక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా వృధాగా సముద్రం పాలవుతున్నది. పాలకులు చిత్తశుద్ధితో నీటి దుర్వినియోగాన్ని కూడా అరికట్టాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో అవగాహన లోపించిన ఫలితంగానే భూగర్భజలాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. మంచినీటి సమస్య పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలుచేపట్టాలి.

గొప్ప లక్ష్యాన్ని సాధించాలని ప్రయత్నించి విఫలం కావడం నేరం కాదు, గొప్ప లక్ష్యం లేకపోవడం నేరం.



లోవెల్

కాలం డబ్బుతో సమానం అంటుంటారు. కాదు అది అంతకంటే విలువైనదే.



నెపోలియన్

# ప్రజావాక్కు



### ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులు

**తల్లిదండ్రులు** అమృత హృదయులు. మన పుట్టుకకు తల్లిదండ్రులే సృష్టికర్తలు. వారు మనల్ని ఎంత చక్కగా సంరక్షించారో అంతకంటే ఎక్కువగా వృద్ధాప్యంలో వారిని నిర్లక్ష్యంచేయకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలి. జన్మనిచ్చిన వారు ప్రత్యక్ష దైవాలు. వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడం మన ధర్మం. వారు జీవించినంత కాలం కంటతడిపెట్టే పరిస్థితి కల్పించకూడదు. వారిని బాధపెట్టడం ఇంటికి అంత క్షేమం కాదు. మన జీవితం వారిచ్చిన భిక్షేనని మరవద్దు. మనం ఇలా జీవిస్తున్నామంటే అది వారి దయవల్లనే. ఇప్పుడు మనంఅనుభవిస్తున్న సిరిసంపదలు వారి పుణ్యఫలాలేనని గుర్తుంచుకోవాలి. వారి రుణం తీర్చుకోవడానికి ఈ జన్మ సరిపోదు. తల్లిదండ్రులను పుజ్యునీయులుగా చూడలేని వారు దైవారాధన చేయడం శుద్ధ దండగ. వృద్ధులు ఉన్న ఇల్లు వృద్ధి చెందును అన్న సూక్తిని మరవద్దు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### వాతావరణంలో మార్పులు

**అదేమి** కాలధర్మమో గాని ప్రతికూల పరిస్థితులో గాని ఇది వరకటి చలికాలాలు మనల్ని గజగజ వణికించేవి. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చలికాలాలు మనుషులను గజగజగ వణికించడం అటుంచితే ఇప్పుడవి చిరు చెమటలు పట్టిస్తున్నాయి. అనేమాట సత్యదూరం కాదు. ఈ దెబ్బకు చలికాలంలో స్వెటర్లు, మఫ్లర్లు, శాలువాలు అమ్మే దుకాణాలు సైతం గిరాకీ లేక వెలవెలబోతున్నాయి. అంటే పరిస్థితి ఎలాతయారు అయిందో ఊహించుకోవచ్చు. ఒక విధంగా భూతాపం పెరుగుదల కారణంగానే చలికాలాల్లో చలి తీవ్రత క్రమంగా తగ్గుతూ వస్తున్నది.

-బి. మధుపాళి, బేతంచెర్ల

### ఉచిత ప్రయాణంతో ఇబ్బందులు!

కొత్త ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీబస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందిస్తుంది. మహిళలకు చేయూతనివ్వడం మంచిదే కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకాన్ని అందించనవసరం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అప్పులోఉంది. ఇలాంటి సందర్భంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ పథకాన్ని కొనసాగించడం ప్రజాధనాన్నిదుర్వినియోగం చేయడమే.

-ఎం. సాగర్, సిద్ధిపేట జిల్లా

### ఆర్థిక అసమానతలు తొలిగేదెలా?

గ్రామస్వరాజ్యమని, సర్వమానవ సమానత్వమని సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. పేదరికం అడుక్కునే స్థాయి నుండి ఆందోళనలు చేసేస్థాయికి చేరుకున్నా సమాజంలో సమతుల్యమనేది కరవై ప్రపంచం నలుమూలలా విస్తరించిపోయింది. ఒక నిరక్షరాస్యుడైన నిరుపేద, అక్షరాస్యుడైన నిరుద్యోగి, ఆరుగాలం శ్రమించే అన్నదాత, తక్కువ జీతంతో బతికే సామాన్యుడు వీరంతా సమాజంలో గౌరవంగా బతకాలంటే పాలకులు మాత్రమే ఈపరిస్థితిని చక్కదిద్దగలరు. తుఫాను లాంటి విపత్తులు ఏర్పడినప్పుడు ఈనాటికి పునరావాసాల్లో ఆహారం కోసం అర్రులు చాస్తున్న స్థితి ఆర్థిక అసమానతలను మన కళ్లకు కడుతోంది. ఎందరో ధనవంతులుగాను, మరెందరో కనీసం తిండికిలేని వారుగాను ఉండడం వాతావరణ సమతుల్యానికి మించిన విపత్తు. ఆకలి ప్రమాదకరస్థాయిలో ఉన్న 40 దేశాల సరసన భారతదేశం కూడా చేరడం అభివృద్ధి గణాంకాలకు అంతుచిక్కని విషయం.

-జి.వేణుగోపాల్, హైదరాబాద్

### చరిత్ర సృష్టించిన బుమ్రా

**టీం ఇండియా** స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ క్రికెట్లో చరిత్ర సృష్టించాడు. ఐసీసీ టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా అగ్రస్థానాన్ని చేరుకోవడం యువ క్రికెటర్లకు స్ఫూర్తినిస్తోంది. భారత దిగ్గజ ఫాస్ట్ బౌలర్లు కపిల్ దేవ్, జవగళ్ శ్రీనాథ్, జహీర్‌ఖాన్‌లకు కూడా అగ్రస్థానంఅందని ద్రాక్షలా మిగిలిపోయింది. బుమ్రా 881 పాయింట్లతో అగ్రస్థానం చేరుకొని ఈ ఘనత సాధించిన తొలి భారత బౌలర్‌గా రికార్డు సృష్టించడం విశేషంగా చెప్పవచ్చు. టెస్ట్‌క్రికెట్ ప్రారంభం నుంచి వెస్టిండీస్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల ఫాస్ట్ బౌలర్లు తమ సత్తా చాటేవారు. స్వదేశంలో స్పిన్‌కు అనుకూలించే మైదానాలలో సైతంబుమ్రా విశేషంగారాణిస్తూవికెట్లు పడగొడుతున్నాడు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఉపాధి కల్పించడమే మంచిది

**అర్హులైన** నిరుద్యోగులకు వారి ప్రతిభను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలి. కూర్చుండి తింటే గుట్టలు కూడా కరిగిపోతాయి. పని చేయకుండా ఫలితం ఆశించడం సరికాదు. ఆర్థికంగా కుంటుపడిన వ్యవస్థను గాడిలో పెట్టడానికి కొత్త ప్రభుత్వం ప్రయత్నిస్తూనే నిరుద్యోగభృతిఇవ్వడం శుభపరిమాణం. ఉపాధి కల్పిస్తే వారికాళ్లపైవారేనిలబడతారు. ఖర్చులు తగ్గుతాయి.

-పి.నారాయణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సామాన్యుడి విశ్వాసం నాయకుడికి ముఖ్యం

***కనుచూపుమేర ప్రధాని మోడీని ఎదురించి నెగ్గే నాయకుడు కనపడటం లేదు. అది నిజమే కానీ ప్రజలు విస్మయపరిచే రీతిలో ఒక్కొక్కప్పుడు ఓటు ఆయుధాన్ని దిమ్మ తిరిగే రీతిలో వినియోగిస్తారు. తెలంగాణాలో అదేచేసి రేవంత్ రెడ్డిని గద్దెనెక్కించారు. ప్రధానమంత్రి నాయకత్వం వహిస్తున్న యన్.డి.ఏ కూటమి 370 సీట్లపైగా తెచ్చుకోవాలంటే ప్రజల విశ్వాసాన్ని దేశమంతటా మొదట గెలవగలగాలి! ఒక్కొక్కప్పుడు వాపు బలంగా కనపడుతుంది. అది జరగకుండా వుండాలని దానికి తగ్గరీతిలో ప్రజాదరణ కలిగిన నాయకుడు మోడీ కొన్నిమార్పులు ప్రభుత్వపరంగా ప్రజలను ఎన్నికల ముందేకాకుండా, గెలిచిన తర్వాత కూడా ఆకట్టుకొనే విధంగా తేవాలని సామాన్య ఓటరు కోరుకోవడం తప్పులేదు! అలా కోరుకోవటం అవసరం కూడా!***



రావులపాటి సీతారాం రావు

జార్ఖండ్ ఉదంతం మరో రాజకీయ డ్రామాకు తెరతీసింది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను మనీ లాండరింగ్ అభియోగాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారించి అరెస్టు చేయటంతో, ఆయనకు రాజీనామా చేయక తప్పిందికాదు. ఆయన స్థానంలో జె.ఎం.ఎం (జార్ఖండ్ ముక్తి మోర్చా) చాంపై సోరెన్‌ను విశ్వాస పరీక్షలో నెగ్గి ముఖ్యమంత్రిగా ఎన్నుకుంది. జంప్ జిలానీల రాజు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఈ ప్రక్రియలో తన ప్రజ్ఞాపాటవాలను మరోసారి ప్రదర్శించారు. ఈ విధమైన సిద్ధాంత మార్పిడి ఆయనకు ఎన్నోసారో చెప్పలేం! బిజెపికి ఆయన పరమ మిత్రుడు-పరమ శత్రువుగా, ఆయన అవసరాలూ, బిజెపి అవసరాలను బట్టి మారుతుంటారు! అధికార దాహం నితీష్ కుమార్ ప్రదర్శించిన ప్రతిసారీ కన్నార్పకుండా తన నిజాయితీని పదేపదే ప్రజలకు వివరిస్తూ, ఆవిధంగా చేయటం ఎంత అనివార్యమో తెలియజెప్పి తనను తానేసంతృప్తి పర్చుకుంటూ ప్రజలను సంతృప్తి పరిచాననుకుంటారు! 'ఛస్తే బిజెపి నితీష్‌తో జత కట్టదు అని అమిత్‌షా లాంటి వారు చెబుతూనేవుంటారు కానీ కావాల్సిన కార్యం ప్రతిసారి గంధర్వుల్లా-ఇరుపక్షలవారూ తీర్చుకుంటూనే వుంటారు. కొత్తపార్టీ పేరుతో విజయ్ అనే ప్రసిద్ధ నటుడు తమిళనాడులో రాజకీయాల్లోకి ప్రవేశిస్తాననిప్రకటన ఇవ్వటంతో 2026లో జరగాల్సిన అసెంబ్లీ ఎన్నికల హడావిడి అప్పుడే అక్కడ మొదలయింది. ఈ ప్రసిద్ధ నటుడు తాడో పేడో తేల్చుకునే ఉంటారా (రాజకీయాల్లో)తేల్చాల్సిన విషయం. నిస్సదేహంగా ప్రస్తుత ముఖ్యమంత్రి స్టాలిన్‌ను బలహీనపర్చటానికి వేసిన ఎత్తుగడగానే భావించవచ్చు. కర్ణాటకలో లౌకిక సిద్ధాంతానికి చాలా సంవత్సరాలు కట్టుబడి అదృష్టవశాత్తు ప్రధానమంత్రిగా కొన్నాళ్లు వున్న దేవగౌడ ఇప్పుడు మోడీపంచన చేరటంతో కర్ణాటక రాజకీయాలు రంజును పుంజుకున్నాయి. వ్యక్తులూ, సిద్ధాంతాల కంటే 'అధికారం' ముఖ్యమన్న విషయం సర్వత్రా రాజకీయాల్లో అంటూజాఢ్యంలా ప్రబలింది. ప్రజాస్వామ్యాన్ని రక్షించే ప్రజాస్వామ్యవాదులున్న పార్టీలే ఈ వలలో పడుతుంటే ఎవరైనా చేసేది చాలా తక్కువ అన్న భావన ఎవరికైనా కలగటం సహజం! కానీ ప్రజాస్వామ్యం బలహీనపడినా, ఏదోవిధంగా బలోపేతం చేయటం, లొసుగులు తొలగించటం తక్షణ కర్తవ్యంగా భావించినప్పుడే పక్కదేశాల ఒరవడిలోకి పోకుండా మనదేశం ప్రత్యేకతను నిలబెట్టుకొనే అవకాశం కోల్పోదు. రానున్న సార్వత్రిక ఎన్నికలు భారతదేశ ఎన్నికల చరిత్రలో ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోయే అవకాశం వుందని చాలామంది భావిస్తున్నారు. దానికి కారణాలు అనేకమున్నా ముఖ్యంగా రెండు మూడు కొట్టొచ్చేట్లు కనపడుతున్నాయి. మతపరమైన విభజన అత్యంత స్పష్టంగా ఏర్పడుతుందేమోనన్నది ఒక ముఖ్యకారణంగా దేశ పరిస్థితుల మీద నిశిత పరిశీలన చేసేవారు భావిస్తున్నారు. రెండవది- ఉత్తర -దక్షిణ భాగాలుగా ఈ దేశం భౌగోళికంగా గుర్తించబడుతున్నప్పటికినీ, ఉత్తర ప్రాంతాల రాజకీయాలు దక్షిణ ప్రాంతాల రాజకీయాలలో కొట్టొచ్చే తేడాలు చోటు చేసుకొని ఎన్నికల ఫలితాలను ఆ విధంగా ప్రభావితం చేయొచ్చు అన్నది మరోకారణం. ఏక పార్టీ పాలన సంభవించి, స్వాతంత్ర్యం తదుపరి కొన్నేళ్ల ఏకపక్ష పాలన పునరావృతం అవుతుందేమోనన్నది మరో కారణంగా పరిశీలకులకు



కనబడుతున్నది. అయితే అప్పటి కాలంనాటి పరిస్థితులకూ ఇప్పటి కాలంనాటి పరిస్థితులకూ పొంతన లేకపోగా, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సిద్ధాంత పరంగా, వైవిధ్యాలు స్పష్టంగా కనపడుతున్నాయి. ఆలోచనాపరులు ఎక్కువయ్యారు. కానీ సామాజిక బాధ్యతలను ఇంతకు మునుపు మాదిరి భుజాన వేసుకోవటం లేదు. సాంఘిక సంస్కర్తలు దేశంలో, రాష్ట్రాలలో జరుగుతున్న మార్పులు, ప్రభావాలూ, పరిణామాలు గమనిస్తున్నా సమాజం మీద ప్రభావం పడేంతగా మంచి చెడులు విశ్లేషించి మార్గదర్శకంగా నిలవటం లేదని ఒకఅభిప్రాయం. ఎన్నికలనేవి అయిదు సంవత్సరాల పాటు ఏపార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజారంజకంగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగించాలి! కానీ ఆ అయిదు సంవత్సరాల కాలాన్ని మరోఅయిదు సంవత్సరాల పాటు అధికారంలో వుండటానికి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం అంటూ ఊదరగొట్టూ, సంపదను సృష్టించకుండా అప్పుల మీదనే కాలక్షేపం చేస్తాం అన్నవిధానంతో కులమతాల పేరిట ప్రజలను విభజించి పాలించటం అనేది దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ పార్టీలకు అతీతంగా జరుగుతున్న తంతును ఎంతకాలం ప్రజలు సహించాలి? వెస్ట్ బెంగాల్‌లో మమతా బెనర్జీ ఎన్.డి.ఏ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని ఆరోపిస్తారు. కానీ అదేపని ఆమెప్రభుత్వం కూడా చేస్తున్నదంటే ఒప్పుకోరు. ఢిల్లీలోని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిజంగానే ఎన్.డి.ఏ తీవ్ర ఒత్తిడి ఇ.డి లాంటి సంస్థల వల్ల ఎదుర్కొంటున్నారు. ప్రధానమంత్రే దానికికారణం అని బాహాటంగా విమర్శిస్తున్నారు. కానీ ఇండియా ప్రయోగ ఫలితాలుపొందటానికి సహకరించే దాఖలాలు చేతల ద్వారా వ్యక్తపర్చటం లేదు. మాయామంత్ర జాలం యు.పిలోనే కాదు ఇతర రాష్ట్రాలలో(అంతకు మునుపు కొంత పట్టు ప్రదర్శించిన )కూడా కనుమరుగయింది. ఆమె మేనల్లుడు వారసుడని ప్రకటించినా పెద్దగా ప్రభావం కనబడటంలేదు. ఒరిస్సాలోని నవీన్‌పట్నాయక్ఎప్పుడూ ఒంటరిగానే పోటీ చేస్తారు-గెలుస్తారు-జతకట్టే ఆలోచన లేదు- ఇకముందు కూడా వుండకపోవచ్చు! అయితే 'నొప్పింపక, తానొవ్వక' రీతిలోఒరిస్సాలో ప్రభుత్వాన్ని నడపటంలో విజయాన్ని సాధిస్తునేవున్నారు. బలాన్ని పెంచుకుంటున్న మోడీ ప్రభుత్వం రానున్న రోజుల్లో ఆయన ప్రకటించినట్లుగానే 370 సీట్లపైనే బిజెపి గెల్చుకోవచ్చు! 400పైనే ఎన్‌డియే సాధించి విజయ దుందుభిమ్రోగించవచ్చు! కానీ దేశంలో సామరస్య పూరిత వాతావరణం క్రమేపీతగ్గిపోతున్నది ఎన్.డి.యే హర్షాతిరేకాలా మధ్య గమనంలోకి తీసుకోపోకపోవచ్చు! ప్రజలు మాత్రం చౌవాలాగా తమను ఆకట్టుకున్న మోడీ ఎప్పుడు ఒకప్పుడు దేశాన్ని, ప్రజలనూ సంఘటిత ధోరణిలో ప్రగతిపథంలోకి తీసుకొని పోగలరని బలంగా నమ్ము తున్నారు. వారి ఆశలు అడియాసలుకాకుండా వుండాలంటే కనీసం మళ్లీ 2024లో కేంద్రప్రభుత్వ పీఠాన్ని అధిష్టించిన తర్వాతనైనా కొన్నాళ్లయినా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్ లాంటి ఆయిల్ ధరలను అదుపులోకి తేవటం(ఎన్నికల కోసం చేసేవిధానం వదలేసి) సామరస్య మత వాతావరణాన్ని పెంపొందించటం చేయగలుగుతే పదిహేను ఏళ్లవున్నా, అంతకుమించి ఎన్ని సంవత్సరాలు పదవిలో వున్నా ఆమోదం సాధ్యమవుతుంది. అంతర్జాతీయంగా పేరున్నదని- చెప్పుకోవటం విదేశీ పర్యటనలకోసం ఎవరైనా చేయొచ్చు కనీసం పక్కనున్న దేశాల స్వచ్ఛంద సహకారం లభ్యమయినప్పుడే దౌత్యపరంగా విజయాలు సాధించిన వారవుతాము! కనుచూపుమేర ప్రధాని మోడీని ఎదురించి నెగ్గే నాయకుడు కనపడటం లేదు. అది నిజమే కానీ ప్రజలు విస్మయపరిచేరీతిలో ఒక్కొక్కప్పుడు ఓటుఆయుధాన్ని దిమ్మ తిరిగే రీతిలో వినియోగిస్తారు. తెలంగాణాలో అదేచేసిరేవంత్ రెడ్డిని గద్దెనెక్కించారు. ప్రధానమంత్రి నాయకత్వం వహిస్తున్న యన్.డి.ఏ కూటమి 370 సీట్లపైగా తెచ్చుకోవాలంటే ప్రజల విశ్వాసాన్ని దేశమంతటా మొదట గెలవగలగాలి! ఒక్కొక్కప్పుడు వాపు బలంగా కనపడుతుంది. అది జరగకుండావుండాలని దానికి తగ్గరీతిలో ప్రజాదరణ కలిగిన నాయకుడు మోడీ కొన్నిమార్పులు ప్రభుత్వపరంగా ప్రజలను ఎన్నికల ముందే కాకుండా, గెలిచిన తర్వాత గూడా ఆకట్టుకొనే విధంగా తేవాలని సామాన్య ఓటరు కోరుకోవడం తప్పులేదు! అలా కోరుకోవటం అవసరం కూడా! ●

# 'వాక్ స్వాతంత్ర్యం' అంటే తిట్ల దండకమా?

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

సృష్టిలో ఏ జీవరాశికి లేనివరం మనిషికి ఉంది. అదే ఇతరులకు అర్థమయ్యే భాష. మాట్లాడే వరం. ఈ మాటలు ఎదుటి వారిని నొప్పించకుండా మాట్లాడాలి. ఎదుటివారు అర్థం చేసుకోకుండా అదేపనిగా మాట్లాడుతూ, మొండివాదనకు దిగుతూ ఉంటేవారిపట్ల మౌనంవహించడం మంచిది. మౌనం కూడా భాషే. మౌనం అనేది ఎదుటి మనిషిపై నిరసనతెలిపే పదునైన ఆయుధం. కొన్నిసార్లు అనేకమాటలలో వ్యక్తం చేయలేని భావోద్రేకాలను సైతం మౌనవ్రతంతో కనుచూపుతో వ్యక్తం చేయవచ్చు. పరుషంగా చెప్పవలసిన కఠినమైన సత్యాన్ని కూడా ప్రియంగా చెప్పాలని పెద్దలంటారు. మనిషి సమాజంలో బతుకుతున్నప్పుడు అనునిత్యం ఎదురయ్యే సంఘర్షణాయుత సందర్భాలలో సైతం భావోద్రేకాలను అదుపులో ఉంచుకుని శాంతంగా ప్రవర్తించడం. ప్రియంగా సంభాషించడం నిజంగా కత్తి మీద సామే. ఇక్కడ ఈ ప్రస్తావన ఎందుకంటే మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారు మాటల విలువల గురించి ఒక సభలో చెప్పారు. శాసనసభల్లోనూ, బయటా ప్రజాజీవితంలో ఉండే నాయకులు ఆచితూచి మాట్లాడాలని చెప్పారు. ఇప్పుడు ప్రతిచోటా అధికార, ప్రతిపక్షాల వారు మాట్లాడవలసిన విషయాన్ని వదిలేసి, అనవసరపు మాటలు మాట్లాడుతూ రాయలేని విధంగా వ్యక్తిగతదూషణలకు దిగుతున్నారని చెప్పారు. ఇది నిజంగా శోచనీయం. మన వెనుకటితరం ప్రజాప్రతినిధులు శాసనసభల్లో మాట్లేడేటప్పుడు విషయ ప్రధానంగా మాట్లాడేవారు. గణాంక వివరాలతో, బలంగా తమ వాదన వినిపించేవారు. మాట్లాడవలసిన విషయంపై 'హోంవర్క్' చేసి సభకువచ్చేవారు. చెప్పవలసినవిషయాన్ని సూటిగా, స్పష్టంగా ఆసక్తిదాయకంగా చెప్పేవారు. వారిమాటల్లో పొదుపు అదుపు ఉండేది. విషయం ఏదైనా వినసొంపుగా 'నస' లేకుండా ప్రసంగించడంఒక కళ. వారు ఉపన్యాస కళలో మంచి 'తర్ఫీదు' పొందారు. జనరంజకంగా ప్రసంగించేవారు. చట్టసభల్లో వారుమాట్లాడేటప్పుడు అధికార ప్రతిపక్షం పరస్పరం చలోక్తులోత, సరస సంభాషణలతో సున్నిత వ్యంగ్యంతో తమ వాదనలను వినిపించేవారు. ఇప్పుడు శాసనసభలోనూ, బయటా, బహిరంగ సభల్లోనూ నాయకులు తిట్ల పురాణంతోనే సంభాషణ మొదలవుతుంది. ఎక్కడ చూసినా వ్యక్తిగత దూషణలే వినిపిస్తాయి. చట్టసభల్లో కూడా నువ్వెంత? అంటే నువ్వెంత అనేవరకు పోయింది. సభలో లేని కుటుంబ సభ్యులను, వారి వ్యక్తిగత జీవితాలను తివ్వితీస్తూ దూషణ పర్వం మొదలైంది. చెప్పులు చూపిస్తూ ముఖ్యమంత్రిని నిందించే స్థాయికి యువ నాయకులు తయారయ్యారు. సభాగౌరవం, విలువలు దారుణంగా పడిపోయాయి. అలాగే ముఖ్యమంత్రి కూడా తన స్థాయి మరచి మాజీ ముఖ్యమంత్రిపై మాటలు తూలటం ఎవరికీ మంచిదికాదు. ఆ సీటు గౌరవం కాపాడాలి. ఒకరిని చూసి మరొకరు రెచ్చిపోవడం మంచిదికాదు. నేడు మనం ఉన్నది డిజిటల్ ఎలక్ట్రానిక్ మీడియా యుగంలో అని మరచిపోరాదు. ప్రతిమాట, కదలిక రికార్డు అవుతుంది. సోషల్ మీడియా ద్వారా ఆ విషయం చిలువలు పలువలు చేరి చిన్న విషయం కూడా రచ్చరచ్చ అవుతుంది. సీనియర్ శాసనసభ సభ్యులు, మంత్రులు నూతనంగా ఎన్నికై శాసనసభ్యులుగా వచ్చిన వారికి తమ మంచి నడవడిక ద్వారా విలువలు, శిక్షణ, నడవడి ఇవ్వాలి. తిరిగి పూర్వ వైభవంతో మన శాసనసభలు, పార్టీ అంతర్గత సభలు, బహిరంగ సభలు గౌరవపదంగా మంచి ఉపన్యాసాలతో, సంయమనంతో, మంచి భాషతో లోతైన అవగాహనతో, పార్టీ సిద్ధాంతాల పూనికతో, అర్థవంతమైన విమర్శలతో పరిధి దాటకుండా వారి ప్రవర్తన ఉండాలి. సభల్లో మర్యాదక పూర్వకంగా ప్రవర్తించాలి. ●

# ప్లాస్టిక్‌తో పెరుగుతున్న కాలుష్యం



యోగి

పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ మానవాళిని వదిలివెళ్లడం లేదు. ఏదో ఒక రూపంలో అంటిపెట్టుకునే ఉంటోంది. ఓ పక్క భయం, ఆందోళన ఉన్నప్పటికీ వాడకం తప్పడం లేదు. అత్యంత చౌక, సులువుగా జేబులోనో, చేతిలోనో మడత పెట్టుకోగలమన్న ఆలోచనతో ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి ఎదురులేకుండాపోయింది. ఎటు చూసినా వ్యర్థ పదార్థాలతో కూడిన కవర్లు దర్శనమిస్తున్నాయి. వీటి కారణంగా కాలువలు మూసుకుపోతున్నాయి. మురుగునీరు పారే అవకాశం లేక నిల్వ ఉండిపోయి దుర్వాసన తప్పడంలేదు. పారిశుధ్య కార్మికులు చెత్త తీసి మళ్లీ ఆ పక్కనే కుప్పలుగా పోస్తున్నారు. దీనివల్ల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారవుతోంది. చిన్నచిన్న కుప్పలు కొన్నాళ్లకు పెద్దవిగా మారి, కొన్నిచోట్ల కొండల మాదిరిగా తయారవుతున్నాయి. వాటిని ఎత్తి వేరే చోటికి తరలించే అవకాశం లేక ఎక్కడికక్కడ కాల్చే పని మొదలు పెట్టారు. పొగ కాలుష్యం కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. వాస్తవానికి ప్లాస్టిక్ అద్భుత రసాయన మిశ్రమ పదార్థం. అందమైన వస్తువులు తయారు చేసే అవకాశం ఉంది. దీంతో అతివేగంగా ప్రచారంలోకి వచ్చేసింది. పాల ప్యాకెట్‌తో మొదలయ్యే రోజువారీ అనుబంధం జీవనవిధానంలో భాగమైపోయింది. విచక్షణ లేకుండా ప్లాస్టిక్ వస్తువులను వినియోగించడంవల్లపర్యావరణ సమస్యలు నానాటికీ పెరిగిపోతున్నాయి. అనారోగ్యం చుట్టుముడుతుందని తెలిసినా వినియోగం నానాటికీ పెరుగుతోంది తప్ప తగ్గుతున్న ఆనవాళ్లు కనిపించడం లేదు. చివరికి కేన్సర్‌వంటి ప్రమాదం పొంచి ఉందన్న హెచ్చరికను కూడా పట్టించుకోవడం లేదు. మిగిలిపోయిన ఆహారాన్ని మూటకట్టి దాన్ని మరో ప్లాస్టిక్ కవర్లో ఉంచి ఎక్కడో ఓ చోట విసిరికొట్టి చేతులుదులుపుకుంటున్న సంఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నాయి. రహదారుల పక్కన ఉన్న ప్లాస్టిక్ కవర్లు తిని మూగజీవులు వాటిని జీర్ణం చేసుకోలేక పడుతున్న ఇబ్బందులు కోకొల్లలు. భూగర్భజలాల సమస్య తీవ్రతరం అవుతుందని నిపుణులు చెబుతున్న మాట నీటి మూటగానే మిగిలిపోతోంది. ఓ పక్క ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ఆశించిన స్థాయిలో ఫలితాలను ఇవ్వడం లేదు. ప్లాస్టిక్ లేకపోతే కాలుష్యంలేదు. భూమిని రక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని వాడకాన్ని పరిమితం చేసి భూమిని ఎక్కువ ప్రేమించాలని, ఇంకా ఇలాంటి ఎన్నోనినాదాలు వినడానికి తప్ప మరెందుకూ పనికిరావడం లేదు. మందులేనివ్యాధిగా వ్యాపితం అవుతున్న ప్లాస్టిక్ వినియోగాన్నివీలైనంతమేరకు తగ్గించవలసిన సమయం దగ్గరపడింది. మానవాళి మీదపడుతున్న ఇబ్బందులను ఇప్పటికైనా గ్రహించకపోతే ముప్పు తప్పదు. మానవ జాతిని, వన్యప్రాణులు,



జలచరాలతో సహామొత్తం భూమిని ప్రభావితం చేస్తున్న ప్లాస్టిక్ వైరస్‌ను అరికడితే తప్ప ఉపయోగం ఉండదు. ప్రపంచ సమస్యగా మారిన ఈప్లాస్టిక్ సహజంగా విచ్ఛిన్నం అయ్యే అవకాశాలు లేవు. నదులు, మహాసముద్ర తీరాలు కలుషితం అయిపోతున్నాయి. పర్యావరణ సమతుల్యతపరంగా అత్యంత ఆందోళనకర పరిణామ అంశంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా యేటా బిలియన్ల కొద్దీ ప్లాస్టిక్ కవర్ల వినియోగం యధేచ్ఛగా సాగుతోంది. పర్యావరణం దెబ్బతినడానికి ఇంతకన్నా మరో రుజువు అవసరం లేదన్నమాట అక్షర సత్యం. ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం దేశంలో పది నుంచి పదిహేను వేలయూనిట్ల పాలిథిన్ ఉత్పత్తి అయ్యేది. ఇప్పుడు ఇది మూడు నుంచి నాలుగు లక్షల యూనిట్లకు చేరుకుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. భవిష్యత్తుకు అరిష్ట సంకేతంగా మారినప్లాస్టిక్ వినియోగానికి చరమగీతం పాడకపోతే మానవాళి చివరి అంకానికి చేరక తప్పదు. అందుకే ప్రపంచదేశాలన్నీ ప్లాస్టిక్ కాలుష్యకారక సమస్యలపైపోరాటం చేస్తున్నాయి. దీని వ్యర్థపదార్థాలు విష వాయువులు ఉత్పత్తికి దారితీయడాన్ని గమనించి నిషేధంవైపు దృష్టిపెట్టాయి. అయితే ఆధునిక నాగరికతలో ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గకపోగా పెద్ద సమస్యలే సృష్టిస్తున్నాయి. పాలిథిన్ కారణంగా ఏర్పడే కాలుష్యాన్ని అరికట్టి సాధారణ జీవన విధానం తీసుకురావడం ప్రభుత్వాల వల్ల అయ్యేపనికాదు. ప్రజలే ముందుకు రావాలి. ప్లాస్టిక్ నివారణలో భాగం కావాలి. భూమిమీద ప్లాస్టిక్ ఎంతతగ్గితే సముద్రంలో అంత తక్కువగా చేరుతుంది. ఇందులో సందేహం ఇసుమంతయినా లేదు. ఒకప్పుడు పట్టణాల్లో మాత్రమే కనిపించిన ప్లాస్టిక్ వస్తువులు రానురానూ మారుమూల ప్రాంతాలమధ్య తిరుగాడుతూ ప్రజలను బానిసల మాదిరిగా చేశాయి. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్‌వ్యర్థాల ఉత్పత్తిలో తొలిమూడు స్థానాల్లో సింగపూర్, ఆస్ట్రేలియా, ఒమన్ దేశాలు ఉన్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే మనం కొంతదిగువన ఉన్నా, చుట్టూ ఉన్న పరిసరాలను చూస్తే సమస్య పెనుభూతంలా కనిపించకమానదు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని భావిస్తే ఉత్పత్తి తగ్గించాలి. అందుకు ప్రభుత్వాలు ధైర్యం చేయవు. దానికి కారణాలు అనేకం. ఇప్పటి ఆంక్షలు ప్లాస్టిక్ వినియోగానికి అడ్డువచ్చినట్టు కనిపిస్తాయే తప్ప ఆ పని చేయలేవు. చేష్టలుడిగి చూస్తున్న వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు భవిష్యత్తులో భారీమూల్యం చెల్లించుకోవాల్సిన అవసరం వస్తుంది. ఎంతకాలమైనా భూమిలో కలిసిపోని ప్లాస్టిక్ కవర్ల నిషేధం ఆజ్ఞలు నీరుకారిపోతున్నాయి. ప్లాస్టిక్ వాడకం మీద విమర్శలు ఎదుర్కొంటున్న వేళ వాడిపారబోసిన వ్యర్థ పదార్థాలకు అర్థాన్ని, ప్రయోజనాన్ని కల్పించే ప్రయత్నం చేస్తున్నారు ఆంధ్రరాష్ట్ర అధికారులు. ప్లాస్టిక్ రహదారుల నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్న దశ కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ తరహా పనులు మొదలుపెట్టింది. పొరుగు రాష్ట్రం కర్ణాటకలో ప్లాస్టిక్ వ్యర్థాలతో టైల్స్ తయారు చేయడం మొదలు పెట్టారు. ప్లాస్టిక్ కవర్లను రీసైకిల్ చేయడం ద్వారా పర్యావరణహిత టైల్స్ తయారు చేస్తున్నట్లు సదరు సంస్థ ప్రకటించింది. చట్టం చేసినా ప్రయోజనం అంతంత మాత్రం. అవగాహన ఫలితం కూడా అంతే. దాని ప్రభావం అతిస్వల్పంగానే ఉంటోంది. అందరూ పూర్తి భాగస్వాములైతే తప్ప ప్రయోజనం ఉండదు. అయితే ప్లాస్టిక్ నిషేధం చుట్టూ రాజకీయ కాలుష్యం ఉన్నంతవరకూ ఈ పీడ పోదు. భయాందోళన కూడా పోదు. ప్లాస్టిక్ భూతం మానవాళిని మింగేసే పనిలో ఉంది. ఆదమరిస్తే అమాంతం నోట్లో వేసుకోడానికి, మింగేయడానికి సిద్ధంగా ఉంది. ●

# అంతరిక్షంలో సరికొత్త విప్లవం


శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో జిఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ అనుసంధానం

## • మరో శక్తిమంతమైన ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్ • కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం • 17న శ్రీహరికోటనుంచి ప్రయోగం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రతిష్టాత్మక మైన ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 17న కమ్యూనికేషన్ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిఎస్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. ఇండియన్ నేషనల్ శాటిలైట్ సిస్టం (ఇన్‌శాట్) సిరీస్‌లో ఇది ఎంతో శక్తివంతమైనదిగా భావిస్తున్నారు. ఇన్‌శాట్ సిరీస్‌లో భారత్ ఇప్పటిదాకా 23 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టి ఉంది. అందులో కొన్ని కాలంతీరాయి. మరికొన్ని పనిచేస్తున్నాయి.

ప్రస్తుతం ఇన్‌శాట్ 3డి, ఇన్ శాట్ 3డిఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగా ఇస్రో శాస్త్రవేత్తలు ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని రూపొందించారు. 2275 కిలోల బరువు ఉన్న ఈ ఒక్క ఉపగ్రహాన్ని మాత్రమే జిఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ ద్వారా ఈ నెల 17న శ్రీహరికోట లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి సాయంత్రం 5.30 గంటలకు ప్రయోగిస్తున్నారు. ఈ మేరకు గురువారం అధికారికంగా ప్రయోగ సమయాన్ని నిర్ధారించింది. 6 ఛానల్ ఇమేజర్, 19 ఛానల్ సౌండర్స్‌తో పాటు మెట్రోలాజికల్ పేలోడ్లు, కమ్యూనికేషన్ పేలోడ్లను ఈఉపగ్రహంలో పొందుపరిచారు.

వాతావరణ అంచనా, విపత్తుల హెచ్చరికల కోసం మాత్రమేకాకుండా భూమి మరియు సముద్ర ఉపరితల పర్యవేక్షణ కోసం ఈ ఉపగ్రహం పనిచేస్తుంది. ప్రకృతి వైపరీత్యా లను పసిగట్టగల దిట్టగా ఇన్‌శాట్ 3డిఎస్‌ను పేర్కొంటున్నారు. ఎన్నో ఆధునిక శక్తివంతమైన పేలోడ్లను ఈ శాటిలైట్‌లో అమర్చారు. ఇప్పటికే ఉపగ్రహం బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో రూపొందించబడి షార్‌ను చేరుకొని ఇక్కడ కొన్ని పరీక్షలు పూర్తయిన తర్వాత రాకెట్‌లోని ఉష్ణకవచం మధ్య చేరిపోయింది. జిఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ నిర్మాణ పనులు కూడా పూర్తి చేయబడి ప్రస్తుతం అనుసంధానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికవద్ద ఈ 16వ జిఎస్ఎల్వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ ప్రయోగాన్ని విజయవంతంగా జరిపి మరోసారి అంతరిక్ష ప్రయోగాలలో తమ సత్తా చాటాలని భారత శాస్త్రవేత్తలు ఎదురుచూస్తున్నారు. ఇదిలావుంటే ఈ రాకెట్ నిర్మాణంలో దేశంలోని పలు ప్రైవేటు కంపెనీలు కూడా భాగం పంచుకున్నట్లు తెలుస్తోంది. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ (ఎంఒఇఎస్) ఈ మిషన్‌కు సహకారం అందిస్తోంది.


గురువారం న్యూఢిల్లీలో బిజెపి అగ్రనేత అద్వానీని పరామర్శించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్

# శరద్ పవార్ వర్గానికి కొత్త పేరు



## మూడు ఛాయిస్‌లలో ఒకటి ఎంపిక

**ముంబయి, ఫిబ్రవరి 8:** అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపిగా కేంద్ర ఎన్నికల కమిషన్ గుర్తించడంతో శరద్‌పవార్ పార్టీ పేరు, గుర్తును కోల్పోయారు. దీంతో శరద్ పవార్ వర్గానికి ఇసి కొత్త పేరును ఖరారు చేసింది. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శరదచంద్రపవార్ అనే పేరుకు ఇసి ఆమోదం తెలిపింది. ఇకపై ఎన్నికల్లో ఎన్సీపి, శరద్ చంద్ర పవార్ పేరుతో పోటీ చేయనుంది. ఈ పేరుతోనే శరద్ పవార్ వర్గం మహారాష్ట్రలో ఫిబ్రవరి 27న జరిగే 6 రాజ్యసభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇసి సూచనల మేరకు మూడు పేర్లను శరద్‌పవార్ వర్గం అందచేసింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, శరద్ చంద్రపవార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్‌రావ్ పవార్, ఎన్‌సిపి , శరద్ పవార్ పేర్లను ప్రతిపాదించింది. వీటిలో మొదటి దానికే కేంద్ర ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపింది. ఇసి నిర్ణయంతో ఎన్నికల గుర్తు గడియారం కోల్పోయిన శరద్ పవార్ తమ వర్గానికి వెదురు చెట్టు కేటాయించాలని కోరారు. మరోవైపు, ఇసి నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని శరద్ పవార్ వర్గం భావిస్తోంది. గతేడాది జులైలో ఎన్సీపిలో చీలిక తీసుకొచ్చిన అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో ఎన్డీఎలో చేరి బాబాయి శరద్ పవార్‌కు షాకిచ్చిన విషయం తెలిసిందే. దీంతో పార్టీపై పట్టుకోసం బాబాయి, అబ్బాయిలు ఇసిని ఆశ్రయించారు. దీంతో అజిత్ పవార్ వర్గానికి ఎన్సీపి పేరు, గుర్తు కేటాయిస్తూ ఇసి సంచలన నిర్ణయం వెలువరించింది. మెజార్టీ ఎమ్మెల్యేలు ఆయన వెంట ఉన్నారనే వారిదే అసలైన ఎన్సీపి అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర నుంచి రాజ్యసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శరద్ పవార్ వర్గాన్ని మూడు పేర్లు సూచించాల్సిందిగా ఇసి కోరింది.



## లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాట ఇండియా కూటమి క్లీన్‌స్వీప్! -ఇండియాటుడే సర్వే

**చెన్నై, ఫిబ్రవరి 8:** సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ నెల చివర్లో లేదా మార్చి మొదటి వారంలో లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. దీంతో ఆయా సర్వే సంస్థలు ఏ రాష్ట్రంలో ఏ పార్టీ ఎన్ని సీట్లు గెలుస్తుందనే అంశాలపై దృష్టి సారించాయి. అయితే ఇండియా టుడే నిర్వహించిన సర్వే వివరాలు బయటకు వచ్చాయి. ఈ సర్వే ప్రకారం తమిళనాడులో ఇండియా కూటమి క్లీన్ స్వీప్ చేస్తున్నట్లు వెల్లడయింది. 39 లోక్‌సభ స్థానాలకుగాను అన్నింటా ఇండియా కూటమి అభ్యర్థులే గెలవబోతున్నట్లు తెలిపింది. తమిళనాడులో ఎన్డీఎతో పాటు ఇతర పార్టీలు గెలిచే పరిస్థితి లేదని పేర్కొంది. ఇండియా కూటమికి 47 శాతం ఓట్లు వస్తాయని, ఎన్డీయె కూటమికి 15శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ఈ సర్వేను 2023, డిసెంబర్ 15 నుంచి 2024, జనవరి 28వ తేదీ వరకు నిర్వహించినట్లు ఇండియా టుడే పేర్కొంది. అయితే ఎన్నికల సమయం వచ్చేనాటికి ఓటింగ్ శాతం, అభ్యర్థుల గెలుపు విషయంలో కొంత తేడా రావచ్చుని తెలిపింది.

## చెన్నై వ్యాప్తంగా పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు

**చెన్నై, ఫిబ్రవరి 8:** తమిళనాడు రాజధాని చెన్నైలోని పలు స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. నగరవ్యాప్తంగా ఐదు పాఠశాలలకు గురువారం బెదిరింపు ఇ-మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన ఆయా స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాయి. విద్యార్థులు, సిబ్బందిని తక్షణమే ఇంటికి పంపించి పాఠశాలలను మూసివేశారు. రంగంలోకి దిగిన పోలీసులు తనిఖీలు చేపట్టారు. గోపాలపురం, జేజేనగర్, ఆర్ఎ పురం, అన్నానగర్, పరిముణా ప్రాంతాల్లోని ఐదు ప్రముఖ పాఠశాలలకు గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఇ-మెయిల్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఆయా స్కూళ్లలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించలేదని తెలుస్తోంది. ఘటనపై దర్యాప్తు చేపట్టామని, ఇ-మెయిల్ పంపిన వ్యక్తి ఆచూకీని కనుగొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## గోవా స్పీకర్ మంచి మనసు
### ఇద్దరు పిల్లలకు ఇల్లు!

**పనాజీ, ఫిబ్రవరి 8:** గోవా అసెంబ్లీ స్పీకర్ రమేశ్ తవాడ్కర్ మంచి మనసును చాటుకున్నారు. ఇద్దరు అనాథ పిల్లల కోసం ఇంటి నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, మహారాష్ట్రలోని మిరాజ్ తాలుకా అరాగ్ గ్రామానికి చెందిన ఇద్దరు పిల్లలు 2018లో తండ్రిని కోల్పోయారు. ఆ తర్వాత కొంతకాలానికే తల్లి కూడా మరణించింది. దీంతో వారి జీవనం దుర్భరంగా మారింది. ప్రస్తుతం వారు తలదాచుకుంటున్న ఇల్లు శిథిలావస్థకు చేరింది. తమకు కొత్త ఇంటిని నిర్మించి ఇవ్వాలని స్థానిక పంచాయతీలో అర్జీ పెట్టుకున్నారు. ఇది గోవా స్పీకర్ రమేశ్ దృష్టికి వచ్చింది. దీంతో ఆ చిన్నారుల కోసం తన నియోజకవర్గంలో ఓ ఇంటిని సిద్ధం చేస్తున్నారు.

'శ్రమ్ ధామ్' పేరిట రమేశ్ గతంలోనే ఓ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న దక్షిణ గోవాలోని కెనకోనా నియోజకవర్గంలో నిరుపేదల కోసం ఈ కార్యక్రమంల కింద 20 ఇళ్లు నిర్మిస్తున్నారు. ఆ చిన్నారుల సమస్యను అరాగ్ పంచాయతీ ఆయన దృష్టికి తీసుకురావడంతో సానుకూలంగా స్పందించారు. 'పేదలకు ఇళ్లు నిర్మించే ఈ కార్యక్రమాన్ని విస్తరించాలనుకున్నా. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల సమస్య నా దృష్టికి వచ్చింది. వారికి సాయం చేయడం నా కర్తవ్యం' అని రమేశ్ అన్నారు.

# ప్రధాని మోడీ ఒబిసి కులంలో పుట్టలేదు




## రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు


**భువనేశ్వర్, ఫిబ్రవరి 8:** ప్రధాని మోడీ లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తాను ఒక ఒబిసిని అని చెప్పుకుంటారని పేర్కొన్న రాహుల్ గాంధీ అసలు ఆయన ఒబిసి కులంలోనే పుట్టలేదని పేర్కొనడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కులంవిషయంలో ప్రధాని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఒడిశాలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ జనరల్ కేటగిరీ వర్గానికి చెందినవారని, ఒబిసి కాదని పేర్కొన్నారు. తాను ఒబిసి కులంలో పుట్టానని ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఒడిశాలోని ఝార్సుగూడలో సాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రసంగించిన రాహుల్ గాంధీ ప్రధాని మోడీ ఒబిసి కేటగిరిలో పుట్టలేదని, గుజరాత్‌లోని తెలీ అనే కులంలో జన్మించారని తెలిపారు. అయితే తెలీ అనే కులం ఒబిసి కేటగిరిలో లేదని ఒసి కేటగిరీలో ఉందని రాహుల్ ఆరోపించారు. అయితే తెలీ కులాన్ని 2000 సంవత్సరంలో ఒసి నుంచి ఒబిసిలోకి మార్చుతూ అప్పటి బిజెపి ప్రభుత్వం మార్పులు చేసిందని ఆరోపణలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఒబిసిలో పుట్టలేదు కాబట్టే కులగణన చేయటంలేదని, కులగణనకు ప్రధాని మోడీ వ్యతిరేకం అని రాహుల్ గాంధీ తెలిపారు. నరేంద్ర మోడీ తన కులం గురించి ఎప్పుడూ అబద్ధాలే చెబుతారని ఆయన పుట్టింది తెలీ కులంలోఅని రాహుల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారానికి కారణం అయ్యాయి. ఇక మణిపూర్ నుంచి ముంబై వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్‌యాత్ర ప్రస్తుతం ఒడిశా నుంచి గురువారం చత్తీస్‌గఢ్ లోకి ప్రవేశించనుంది. ఇటీవల అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత ఆ రాష్ట్రంలో రాహుల్‌గాంధీ తొలిసారి పర్యటిస్తున్నారు. జనవరి 14వ తేదీన మణిపూర్ నుంచి ప్రారంభమైన ఈ భారత్ జోడో న్యాయ్ యాత్ర ఫిబ్రవరి 11వ తేదీన రాయ్‌గఢ్, శక్తి, కోర్బా జిల్లాల మీదుగా సాగనుంది. ఈ నెల 14న బలరాంపూర్‌లో యాత్ర కొనసాగనుంది.



## 56 రాజ్యసభ ఎంపిస్థానాలకు నోటిఫికేషన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రాజ్యసభలో ఖాళీ అయిన 58 స్థానాలకు నోటిఫికేషన్ విడుదలఅయింది. 15 రాష్ట్రాలపరిధిలో మొత్తం 56 మంది రాజ్యసభ సభ్యులుపదవీకాలం పూర్తికావడంతో బాటిని భర్తీచేసేందుకు నిర్ణయించింది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఈనెల 15వ తేదీ వరకూ దాఖలుచేసుకోవచ్చు. ఎన్నికల పోలింగ్ మాత్రం ఈనెల 27వ తేదీ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. పదిస్థానాలు ఉత్తరప్రదేశ్; మహారాష్ట్రలో ఆరు, బీహార్‌లో ఆరు, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్‌లలో ఐదేసి స్థానాలు, గుజరాత్; కర్ణాటకల్లో నాలుగేసి స్థానాలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, ఒడిశాల్లో మూడేసిస్థానాలు ఖాళీ అయ్యాయి. ఇక ఉత్తరాఖండ్, ఛత్తీస్‌ఘర్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌లలో ఒక్కొక్క స్థానం కూడా ఈసారి ఎన్నికలకు వెళుతోంది. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్; బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా, కేంద్ర మంత్రులు ధర్మేంద్రప్రధాన్, అశ్విని వైష్ణవ్, భూపేందర్‌యాదవ్, పురుషోత్తం రూపాలా, మన్సుక్ మాండవీయ, డా.ఎల్ మురుగన్, రాజీవ్‌చంద్రశేఖర్ వంటిప్రముఖుల పదవీకాలం ఏప్రిల్‌నెలతో పూర్తవుతోంది. ఈస్థానాలన్నింటికీ కూడా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయింది. రాజ్యసభ సభ్యులకు ఆరేళ్ల పదవీకాలం ఉంటుంది. వీరుకాకుండా ప్రతి రెండేళ్లకు ఒకసారి మరికొందరు రిటైర్ అవుతుంటారు. రాష్ట్ర శాసనసభలనుంచి నేరుగా ఈ ఎన్నికలు జరుగుతాయి. ఎమ్మెల్యేల ఓట్లు ఆధారంగా లెక్కిస్తారు. మొదటి రెండుప్రాధాన్యతల ఆధారంగా లెక్కింపు జరుగుతుంది. ఒక అభ్యర్థికి తక్కువ ఓట్లు వేస్తే వాటిని తొలగిస్తారు. వాటి ఓట్లను ఆ ఎమ్మెల్యేలు సూచించిన ప్రాధాన్యతలకు అనుగుణంగా బదలీచేస్తారు.

# పాక్ ఎన్నికల్లో చెలరేగిన హింస



## బాంబు పేలుళ్లు, కాల్పుల్లో ఐదుగురు పోలీసులు మృతి, పలువురికి తీవ్రగాయాలు

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున పాకిస్థాన్ మరోసారి బాంబు పేలుళ్లు, కాల్పులతో వణికిపోయింది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు దాడి చేశారు. బాంబులు విసిరి, కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఐదుగురు పోలీసులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరపగా.. ముష్కరులు అక్కడి నుంచి పరారయ్యారు. వారి కోసం పోలీసులు ఆ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ చేపట్టారు. అటు బలూచిస్థాన్ లోనూ నేడు మరోసారి బాంబుపేలుళ్లు జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రాణనష్టంపై ఇంకా ఎలాంటి సమాచారం లేదు.

పాక్‌లో గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల దృష్ట్యా.. నేటి ఎన్నికలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇంటర్నెంట్ సేవలను కూడా నిలిపివేశారు. అయినప్పటికీ తాజా పేలుళ్ల తీవ్ర కలకలం సృష్టించాయి. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. దేశవ్యాప్తంగా 90 వేల పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 12.85 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఓటింగ్ పూర్తవగానే లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

**మొబైల్ ఇంటర్నెట్ బంద్!**

ఉగ్రదాడుల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా మొబైల్ ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు హోంశాఖ ప్రతినిధి ఓ ప్రకటనలో వెల్లడించారు. అయితే, పాకిస్థాన్ టెలికమ్యూనికేషన్ అథారిటీ మాత్రం దీన్ని తోసిపుచ్చింది. ఆంక్షలు విధించాలని ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని పేర్కొంది. ఈ సేవలు యథాతథంగా కొనసాగుతున్నాయని తెలిపింది. కానీ, కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఇంటర్నెట్ సర్వీసుల్లో అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది.

**పోస్టల్ బ్యాలెట్‌తో ఓటేసిన ఇమ్రాన్..**

ఈ ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుతం జైలులో ఉన్న ఆయన పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు వేసినట్లు పాక్ మీడియి కథనాలు వెల్లడించాయి. కాగా.. ఆయన సతీమణి బుష్రా బీబీ మాత్రం ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు.

# నాకు స్ఫూర్తిప్రదాత మన్మోహన్‌జీ!

## పార్లమెంటులో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** యుపిఎ ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదలచేసిన కేంద్రం ఆనాటి పాలకుల పదేళ్ల కాలంపై విమర్శలు గుప్పిస్తే ప్రధానిమోడీ మాత్రం నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆయన తనకు స్ఫూరి ప్రధాత అని మనకు మార్గదర్శకులుగా ఆయన చిరకాలం జీవించి ఉండాలని ఆకాంక్షను వ్యక్తంచేసారు. యుపిఎ ప్రభుత్వంపై శ్వేతపత్రం విడుదలచేసిన కొన్ని గంటలకే ప్రధానిమోడీ మన్మోహన్‌ను ప్రశంసించడం ఆయన్ను ఆకాశాని కెత్తేసినఅంశాలు ఇపుడు మోడీ వ్యూహం అంతు బట్టకుండా ఉంది. ఎన్డీయే,యుపీఎ ప్రభుత్వ దశాబ్దపాలనలను బేరీజువేస్తూ కాంగ్రెస్ వైఫల్యాలంటూ ఎండగట్టిన ఎన్డీయే కూటమి ప్రధాని మోడీ ఆనాటి యుపిఎ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ప్రశంసించారు. ఆర్థికమంత్రిగాను, ప్రధానిగాను విశేషసేవలందించిన మన్మోహన్‌ను మెచ్చుకుం టూనే అమలులో లోపాలంటూ ఎన్డీయే ప్రభుత్వం ఎండగట్టింది.

అయితే గత హయాంలో నాయకత్వలోపమే ఎక్కువ ఉందని, ఒక ఆర్డినెన్స్ ప్రతులను చట్టసభలో చించి వేస్తే పట్టించుకున్నవారులేరని ఆరోపించారు.

2013లో కాంగ్రెస్ ఎంపిగా ఉన్న రాహుల్‌గాంధీ పార్లమెంటులో ఆర్డినెన్స్ ప్రతు లను చించివేసి నిరసన ప్రకటించారు. శిక్షపడిన ఎంపిలు, ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేసేందుకే ఈ ఆర్డినెన్స్‌ను తెచ్చారు.

# లండన్ అంటే భయపడుతున్న భారత్ సిఇఒలు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** బ్రిటన్ రాజధాని లండన్‌లో పెరుగుతున్న నేరాలపై వ్యాపారలవేత్తలు హడలెత్తిపోతున్నారు. తమ విలువైన వస్తువులుచోరీకి గురవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందాలపై చర్చల వేళ పలువురు భారతీయ సిఇవోలు అక్కడ పరిస్థితులపై యుకె విదేశాంగ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బ్రిటన్ షాడో విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో సమావేశమైనట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఒక కథనంలో పేర్కొంది. ఈ భేటీలోలండన్‌లో జరుగుతున్న రోలెక్స్ వాచ్‌ల దొంగతనాలపై ఫిర్యాదుచేసినట్లు వెల్లడయింది. సమావేశాలు, వ్యాపారపనులకోసం లండన్‌కు వచ్చినప్పుడు తమవద్ద ఉండే ఖరీదైన వస్తువులు చోరీకి గురవుతున్నట్లు భారతీయ సిఇఒలు ఆరోపించారు. దీనిపై ఢిల్లీకి చెందిన సన్‌దేవ్ రీన్యూబుల్స్ కంపెనీ సిఇఒ దేవిన్ నారంగ్ మాట్లాడుతూ ఇటీవల లండన్ పర్యటకువెళ్లిన భారతీయ సిఇఒలలో చాలా మంది దోపిడీకి గురయ్యారు. వారి వద్ద ఉండే ఖరీదైన వాచ్‌లు, మొబైల్‌ఫోన్లు, ఇతర వస్తువులే లక్ష్యంగా దొంగతనాలు జరుగుతున్నాయి. దీనిపై లండన్ పోలీసులు చర్యలు తీసుకోవాలి. ఇది చాలా ఆందోళనకలిగించే విషయం. మాకు సౌకర్యంగా లేని ప్రాంతానికి ఎందుకు వెళ్లాలి? అని బ్రిటన్ ప్రభుత్వానికి మా ఆందోళన తెలియజేశామన్నారు. వీధుల్లో దోపిడీకి గురయ్యే అవకాశం ఉన్న నగరానికి వెళ్లాలని మనం కోరుకోం. ఇది మీకు సుఖంగా ఉండదు. మీరు ఢిల్లీలో ఎక్కడికైనా నడిచి వెళ్లవచ్చు. ఎటువంటి చోరీలు జరగవు అని దేవిన్ వ్యాఖ్యానించారు.

# ఆర్థికవ్యవస్థను నిర్వీర్యంచేసిన యుపిఎ

## పార్లమెంటులో శ్వేతపత్రం విడుదలచేసిన ఎన్డీయే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశాన్ని యుపిఎ పాలించిన పదేళ్లకాలంలో ఆర్థికవ్యవస్థను నిరర్థకంగా మార్చివేసిందని ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదలచేసింది. ప్రభుత్వం అనుసరించిన విధి విధానాలకారణంగా ద్రవ్యోల్బణాన్ని విపరీతంగా పెంచిందని కేంద్రం 50 పేజీల శ్వేతపత్రంలో వివరించింది. సరళీకృత ఆర్థిక విధానాల ప్రాథమిక సూత్రాలను అమలుపరచలేకపోయిందని విమర్శించింది. యుపిఎ పదేళ్లపాలన తీరుతెన్నులను ఎన్డీయే పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని బేరీజువేస్తూ శ్వేతపత్రంలో గణాంకాలను పొందుపరిచింది. ప్రభుత్వ ఆర్థిక పరిపుష్టిని నిర్వీర్యంచేసిందని, లోపభూయిష్ట విధానాలవల్లనే 2014లో అధికారంపోగొట్టుకున్నదని ఎన్డీయే తన శ్వేతపత్రంలో వెల్లడించింది.

సరళీకృత ఆర్థికవిధానాల మౌలికసూత్రాలను పూర్తిగా విస్మరించిందని, దీనివల్లఅంతేలేని అవినీతిపెరిగిందని కేంద్రం ధనుమాడింది. యుపిఎ హయాంలో రెండుసార్లు ప్రధానిగాపనిచేసిన మన్మోహన్‌సింగ్ రాజ్యసభ పదవీకాలం పూర్తి అయిన రోజుననే ఎన్డీయే ఈ శ్వేతపత్రం విడుదలచేయడం రాజకీయ కోణం నుంచే ఈ వ్యూహం అమలుచేసిందని కాంగ్రెస్ వర్గీయులు ఆరోపిస్తున్నారు. ప్రపంచస్థాయిలో ఆర్థిక వాతావరణం మెరుగు పడుతున్న తరుణంలో ఆర్థికవేత్తలు, ఆర్థికనిపుణులు ఎందరో ఉన్న తరుణంలో కూడా ఆర్థికవ్య వస్థను అస్తవ్యస్తం చేసారని శ్వేతపత్రంలో పొందుపరి చింది. శ్వేతపత్రం వివరాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. సంస్కరణలను ముందుకు తీసుకుపోవాల్సిందిపోయి యుపిఎ కేవలం ఆర్థిక వృద్ధి గణాంకాలతోనే సరిపెట్టిందన్నారు. యుపిఎ ప్రభుత్వంలో ఆర్థికలోటు పెరిగిందని, బయటి నుంచి ఎక్కువ రుణాలను సమీక రించిందని, పునరుత్పాదకతలేని రంగాలపై ఎక్కువ నిధులను వెచ్చించిందని, మౌలిక వనరులను నిర్లక్ష్యంచేసిందని అందువల్లనే అభివృద్ధి కుంటుపడిందని ఎన్డీయే ప్రభుత్వం ఆరోపించింది.

# భారత్-మయన్మార్ మధ్య ఇక యథేచ్ఛగా రాకపోకలు కుదరవు: అమిత్‌షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పొరుగుదేశం మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు నెలకొనడంతో అక్కడి నుంచి కొందరు సైనికులు సరిహద్దులను దాటి భారత్‌లోకి ప్రవేశించడం ఇటీవల కలకలం సృష్టించింది. దీంతో అప్రమత్తమైన కేంద్రం సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం చేపట్టింది. ఈ క్రమంలోనే తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరు దేశాల మధ్య యథేచ్ఛగా జరుగుతున్న రాకపోకలను నిలిపివేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. 'సరిహద్దులను మరింత బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశ భద్రత, ఈశాన్య రాష్ట్రాల్లో జనాభా సమతుల్యత తదితర కారణాల దృష్ట్యా భారత్, మయన్మార్ మధ్య 'స్వేచ్ఛాయుత రాకపోకల విధానాన్ని' రద్దు చేయాలని హోంశాఖ నిర్ణయించింది. ఈ దిశగా చర్యలు మొదలు పెట్టాం. అందువల్ల తక్షణమే ఈ ఎఫ్ఎంఆర్‌ను నిలిపివేస్తున్నాం'అని అమిత్ షా స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాలైన మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్‌ల మయన్మార్‌తో సరిహద్దును పంచుకుంటున్నాయి.

ఇప్పటివరకు సరిహద్దు నుంచి ఇరువైపులా 16 కిలోమీటర్ల వరకు ఎలాంటివీసాలేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగే వెసులుబాటు ఉంది. అయితే ఇటీవల ఆ దేశం నుంచి భారత్‌లోకి అక్రమ చొరబాట్లు పెరిగాయి. దీంతో వీటిని అరికట్టేందుకు సరిహద్దులో 1,643 కిలో మీటర్ల పొడవునా కంచను నిర్మించనున్నట్లు అమిత్ షా ఇటీవల



వెల్లడించారు. ఇప్పటికే మణిపూర్‌లోని మోరేలో 10 కిలోమీటర్ల మేర పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. హైబ్రిడ్ నిఘా వ్యవస్థ ద్వారా మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో కిలోమీటరు చొప్పున ఫెన్సింగ్ ఏర్పాటుకు పైలట్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి.

# ఉమ్మడి పశ్చిమలో 21 మంది వీఆర్వోలకు

## సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పన



ప్రభాతవార్త-ఏలూరు : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేస్తున్న 21 మంది వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పదోన్నతి పొందిన వీఆర్వోలు అందరికీ గురువారం ఏలూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నియామక ఉత్తర్వులను కలెక్టర్ వెంకటేష్ చేతుల మీదుగా అందించారు. ఏ విధంగా పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలంలో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన ఉద్యోగి కుమారుడైన కడిమి కిరణ్ కు ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అటెండర్ గా నియమిస్తూ ఉత్తర్వులు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ, ఏలూరు జిల్లా అధ్యక్షులు శ్రీరామచంద్రమూర్తి, రాంబాబు పాల్గొన్నారు. వీఆర్వోలుకు సీనియర్ సహాయకులుగా పదోన్నతులు కల్పించినందుకు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య, డిఆర్ఓ పుష్పమణి, కలెక్టరేట్ ఏవో కాశీ విశ్వేశ్వరరావు, ఏ4 యశ్వంత్ లకు గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం తరుపున భూపతి రాజు కృతజ్ఞతలు తెలిపారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## జిల్లా విద్యాశాఖ అధికారిగా ఆర్.వెంకట రమణ

భీమవరం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :గురువారం జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతిని జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఆర్.వెంకట రమణ మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. వీరు ఇప్పటివరకు పశ్చిమగోదావరి జిల్లాకు ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్నారు. వీరికి రెగ్యులర్ విద్యాశాఖ అధికారిగా పదోన్నతి కల్పిస్తూ పశ్చిమగోదావరి జిల్లాకు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మరింత కష్టపడి పనిచేసి విద్యాశాఖలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. జరగబోవు పదవ తరగతి పరీక్ష ఫలితాలు మన పశ్చిమగోదావరి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానం నిలిపేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా డివిజనల్ విద్యా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు,



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సిబ్బంది డీఈవో ఆర్.వెంకట రమణకు అభినందనలు తెలిపారు.

# సార్వా ధాన్యం కొనుగోలుకు ఇదే లాస్ట్ డేట్

## - ఫిబ్రవరి 15లోగా అమ్ముకోవాలి
## - ఏలూరు జిల్లాలో 712 కోట్ల రూపాయల ధాన్యం కొనుగోలు
## - జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి వెల్లడి



ఏలూరు.... ప్రభాత వార్త : ఆలస్యముగా నూర్పిళ్లు చేసుకునే ధాన్యమును విక్రయించడానికి రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు . రబీ సీజన్ లో లేట్ ఖరీఫ్ క్రింద కొనుగోలు చేయుటకు ప్రతిపాదనలు.:ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ ప్రారంభించి దాదాపుగా 90 రోజులు గడిచిన కారణంగా మరియు రోజువారీ కొనుగోళ్లు బాగా తగ్గినందున కొనుగోల్ ప్రక్రియ ముగించదలచి రైతులు వద్ద మిగిలియున్న ధాన్యమును ఈనెల 15వ తేదీ లోపు సంబంధిత రైతు భరోసా కేంద్రముల వద్ద విక్రయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. ఏదైనా మండలాలలో రైతులు అపరాలు సాగు చేస్తున్న కారణంగా వరి కుప్పలు నూర్పిళ్లు చేయడం ఆలస్యమవుచున్నచో, అట్టి మిగులు ధాన్యమును రబీ సీజన్ లో లేట్ ఖరీఫ్ క్రింద కొనుగోలు చేయుటకు ప్రతిపాదనలు సంబందిత అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. కావున జిల్లా లోని రైతులందరు ఆలస్యముగా నూర్పిళ్లు చేసుకునే ధాన్యమును విక్రయించడానికి ఎటువంటి ఆందోళన చెందవద్దని ఆమె తెలిపారు. జిల్లాలో ఖరీఫ పంట కాలమునకు సంబంధించి, ధాన్యం సేకరణ ప్రక్రియకు జిల్లాలో 261 రైతు భరోసా కేంద్రాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలు గా గుర్తించి 133 కొనుగోలు సహాయక కేంద్రాల ద్వారా గత ఏడాది నవంబరు 10వ తేదీ నుండి ప్రారంభించబడి ఈనెల 7వ తేదీ నాటికి 41,570 మంది రైతుల నుంచి 712.17 కోట్ల రూపాయల విలువైన 3,26,005 మెట్రిక్ టన్నుల ధాన్యమును కనీస మద్దతు ధరకు రైతుల నుండి సేకరించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 657.85కోట్ల రూపాయలు రైతుల యొక్క వ్యక్తిగత ఖాతాకు జమ జేయడం జరిగిందని, మిగిలిన 53.59 కోట్ల రూపాయలు బ్యాంక్ వద్ద జమ చేసే ప్రక్రియలో ఉందని జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు.

## భీమవరం లో మిన్నంటిన ఆశ వర్కర్ల ఆందోళన



భీమవరం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ఆశా వర్కర్లను అరెస్టులు చేయడమే కాకుండా దుర్భాషలాడటం, చేతుల్లో ఉన్న సెల్ ఫోన్స్ లాక్కోవడం, మగ పోలీసులే స్టేషన్లకు తీసుకువెళ్లడం పై ఆశ వర్కర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం భీమవరంలో ఆశ వర్కర్లు పోలీస్ స్టేషన్ల వద్ద ఆందోళన చేసి పోలీసులు వైఖరిని ఎండగట్టారు. కనీస వేతనం లేకుండా సెలవు లేకుండా టైం లేకుండా తీవ్రమైన పని భారాన్ని మాపై నెట్టి రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చేయిస్తుందని దీనిని అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు తెలియజేసే దానికి శాంతియుతంగా ఆందోళన చేపట్టిన మాపై పోలీసులు విచక్షణారహితంగా అరెస్టులు చేసి దుర్భాషలాడటం అత్యంత దారుణమైన విషయమని నినదించారు. మహిళలమని కూడా చూడకుండా అర్ధరాత్రి ఒంటి గంట వరకు స్టేషన్ లో వుంచి ఇబ్బందులకు గురి చేయడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి ఊరేగింపుగా వన్ టౌన్ స్టేషన్ మీదుగా టూ టౌన్ స్టేషన్ కి చేరుకొని అక్కడి నుంచి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు బి వాసుదేవరావు డి కళ్యాణి మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం గురించి గొప్పగా మాట్లాడటం విచిత్రంగా ఉందని అన్నారు. గర్భిణీలు, బాలింతలు సమస్యలపై, ఆసుపత్రి పురుడు పోసుకోవడం పట్ల అవగాహన కల్పించడంలో ఆశ వర్కర్లు కీలకమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆశ వర్కర్లు కోరుతున్నది గొంతెమ్మ కోరికలు కాదని ప్రభుత్వం పరిష్కారం చేయగలిగినవేనని అన్నారు. ఆన్లైన్ పని భారం తగ్గించడం ద్వారా ఆశ వర్కర్లను రిక్రూట్ చేసుకోవడం ద్వారా పని ఒత్తిడి తగ్గించడానికి అవకాశం ఉందని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఆశా వర్కర్ ప్రమాదానికి గురైతే ఏ విధమైన నష్టపరిహారం అందడం లేదని అన్నారు. వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో రోడ్డుపై కొద్దిసేపు బైఠాయించి నిరసన తెలియజేశారు. ప్రజల సమస్యలు పరిష్కారం చేయకుండా కాలయాపన చేసి, నిర్బంధించి ఉద్యమాలను ఆపలేరని ప్రజలు ఆగ్రహం కట్టలు తెంచుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి హాజరైన ఆశ వర్కర్లు తోపాటు సిఐటియు నాయకులు ఎం ఆంజనేయులు, ఇంజేటి శ్రీనివాస్, త్రిమూర్తులు, దీపిక, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై టిడిపి పోరాట జోరు

## - బుగ్గన పై పొత్తూరి ఆగ్రహం




నరసాపురం...ప్రభాతవార్త : బుగ్గన బడ్జెట్ అంతా గారడీ నే..! నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నర్సాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ప్రెస్మీట్ ఏర్పాటు చేయడమైనది ప్రెస్ మీట్ లో బుగ్గన బడ్జెట్ పై మండిపడ్డ నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలితి రాజా రామ్మోహన్ నాయుడు ఈ కార్యక్రమంలో నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. నర్సాపురం పట్టణం పొన్నపల్లి ఏటుగట్టు పనులు నత్తనడకగా సాగుతున్నాయని ఇక్కడ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఈ పనులను వెంటనే పూర్తయ్యేలా చేయాలని ప్రభుత్వాన్ని నర్సాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు నర్సాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలితి రాజా రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. నర్సాపురం పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద అరెస్ట్ చేసిన ఆశా వర్కర్లకు మద్దతుగా నర్సాపురం రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గిర దర్నా చేస్తున్నా నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు నర్సాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి రామ్మోహన్ నాయుడు మరియు తెలుగుదేశం





పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు. వరుస కార్యక్రమాలతో తెలుగుదేశం పార్టీ నాయకులు సమస్యలపై పోరు సాగించారు.



# గుర్తుతెలియని వ్యక్తి మృతి

కామవరపుకోట, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త .: కామవరపుకోట బస్టాండ్ పరిసరాలలో గత మూడు రోజులుగా బిక్షాటన చేస్తూ గుర్తు తెలియని వ్యక్తి శనివారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురై కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నట్లు తడికలపూడి పోలీసులకు సమాచారం అందింది. తడికలపూడి ఎస్సై కే. జయ బాబు కామవరపుకోట బస్టాండ్ వద్దకు చేరుకుని స్థానిక సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యుల ద్వారా గుర్తుతెలియని వ్యక్తిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచినట్లు తెలిపారు. మృతుడు వివరాలు తెలిసిన వాళ్లు ఎవరైనా ఉంటే 9440796678 నెంబర్ను సంప్రదించగలరని ఎస్సై జయబాబు తెలిపారు.



## యువకులుగా ప్రతి విద్యార్థి ఓటు హక్కును వినియోగించుకోవాలి

భీమవరం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :యువకులుగా ప్రతి విద్యార్థి ఓటు హక్కును వినియోగించుకోవాలని బ్రౌనింగ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాసరావు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బ్రౌనింగ్ జూనియర్ కళాశాలలో ఓటు హక్కు విలువ.. అవశ్యకతపై ర్యాలీ ప్రతిజ్ఞ అవగాహనా సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ యువకులుగా ఓటు వేసి నిరక్షరాస్యులకు ఆదర్శంగా నిలవాలని, ప్రజాస్వామ్య దేశాల్లో ఓటు




ఒక ఆయుధమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఓటర్ చైతన్య ప్రతిజ్ఞ నిర్వహించి 62 మంది విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికీ బహుమతులను అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మణ్ రావు, మాణిక్యం, శ్రీదేవీ, భవానీ, తేజశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు రాయగలిగే సత్తా వార్తకే సొంతం





పెనుమంట్ర, ఫిబ్రవరి-08, ప్రభాతవార్త: నిజాన్ని నిర్భయంగా వ్రాయగలిగే దమ్మున్న పత్రిక వార్త దినపత్రిక అని మండలంలోని మార్టేరు సర్పంచ్ మట్టకుమారి అన్నారు. గురువారం వార్త నూతన క్యాలెండర్ ను ఆమె ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కుమారి మాట్లాడుతూ నేటి కంప్యూటర్ యుగం కూడా వార్త దినపత్రిక కూడా ఎటువంటి పక్ష పాత వైఖరి లేకుండా తెల్ల వారుజామున మన ముంగిట్లో ఉండే ఏకైక పత్రిక వార్త దినపత్రిక అని కొనియాడారు. ఆచంట నియోజకవర్గం లో వార్తా విలేకరి భూషణం వ్రాస్తున్న వార్తలు స్ఫూర్తిదాయకం అని అన్నారు. తెల్లారేసరికల్లా వార్త దినపత్రిక తమ ముంగిట్లో ఉంటుందని అన్నారు. వార్త ఒక చరిత్రని, దానికి మరే పత్రిక పోటీ కాదని అన్నారు. నిత్యం ప్రజా సమస్యల రాస్తూ..అందరి మన్ననలు పొందుతున్న వార్త విలేఖరి భూషణం కు, ఆ పత్రిక యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పెనుమంట్ర గ్రామ వైసీపీ అధ్యక్షులు తేతలీ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వార్త దినపత్రిక రాజకీయాలకు అతీతంగా ఉన్న



వాస్తవాలను రాస్తుందని, ఏ పార్టీకి కొమ్ము కాయాదని ఆయన అన్నారు. స్థానిక వార్తలు అందించడంలో మా వార్త విలేకరి భూషణం ముందంజలో ఉంటారని అన్నారు, వెలగలేరు వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు అల్లం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భూషణం వార్తలు సేకరించడం ఎప్పుడు ముందంజలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం బుల్లి రెడ్డి, మట్ట రాము పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలు పాటించాలి : గారపాటి

## -ఆటో యూనియన్ భవనానికి తపన ఫౌండేషన్ విరాళం అందజేత



**ప్రభాతవార్త-ఏలూరు :** ఆటో డ్రైవర్లు రహదారి భద్రత నియమాలను పాటించాలని, వ్యక్తిగత రక్షణతో పాటు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి కోరారు. భీమడోలు శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ కార్యాలయ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు బాదర్వాడ కృష్ణమోహన్ రాజు ఆహ్వానం మేరకు గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులతో పాటు, బిజెపి ఉంగుటూరు నియోజకవర్గ కో-కన్వీనర్ వెజ్జు ధర్మారావు కార్యాలయానికి భవనం లేక ఆటో యూనియన్ సభ్యులు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆటో యూనియన్ భవన నిర్మాణానికి 50 వేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులతో పాటు ఆటో యూనియన్ అధ్యక్షులు సీరా సాంబశివరావు, ఇతర కార్యవర్గ సభ్యులు స్వీకరించారు. భవన నిర్మాణానికి విరాళాన్ని ఇచ్చిన గారపాటి సీతారామ చౌదరిని అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జి.ప్రసాద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నౌడూర్ సెంటర్లో కోడి కత్తి శీను బెయిల్ మంజూరు సంబరాలు



వీరవాసరం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 8: మండలంలోని నవుడూరు సెంటర్లో జనసేన మండల ప్రధాన కార్యదర్శి పెంటకోటి రామ సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో కోడి కత్తి శీనుకు గురువారం హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన కారణంగా బాణసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టడం జరిగినది. కార్యక్రమంలో జిల్లా తెలుగురైతు ప్రధాన కార్యదర్శి తమ్మినీడి నాగేశ్వరరావు, భీమవరం తెలుగు యువత కౌరు శివకృష్ణ, జనసేన సీనియర్ నాయకులు కరింశెట్టి సూరిబాబు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు కరింశెట్టి మూర్తి, మైగాపుల నాయుడు, బైపే సూరిబాబు, వాసంశెట్టి కనకాచలం, వీరవల్లి చిరంజీవి, యాలబండి బ్రహ్మాజీ, గోపాల రాజు, దొంగ సత్యనారాయణ, కడలి రాంబాబు, కడలి దుర్గాప్రసాద్, కడలి సత్యనారాయణ, యాలబండి సతీష్ కొడమంచిలి వెంకన్న, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి

## - అధికారులకు దేశిరెడ్డి సూచన



చాట్రాయి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : రాబోయే వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి చెప్పారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ లంక నిర్మల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు తాగునీటి సమస్యలు రాకూడదని అందువల్ల ముందుగానే గ్రామాలలో అధికారులు పర్యటించి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల చెరువుల్లో నీరు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి బోరు నుండి నీరు తగ్గుతోందని చెప్పారు. మార్చి ఏప్రిల్ మే నెలలో ఎండలు ఎక్కువగా ఉంటే తాగునీటి కష్టాలు వచ్చే అవకాశం ఉందని ఆయన వివరించారు. చాట్రాయి మండలం మెట్ట ప్రాంతం కావడంతో బోర్లు మీదే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని గ్రామపంచాయతీల్లో తాగునీరు అందించే బోర్లు పరిస్థితిని పరిశీలించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని దీనివల్ల అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందాలని చెప్పారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తెలియచెప్పి ప్రజల్లో అవగాహన తీసుకురావాల్సిన బాధ్యత గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు మీదే ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి తాసిల్దార్ మహమ్మద్ మసూద్ అలీ, వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి ఇతర శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందడి ముగిసినా మండలంలో ఆ జోరు ఆ హెూరు తగ్గలేదు.

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం సంక్రాంతి సందడి ముగిసినా మండలంలో ఆ జోరు ఆ హెూరు తగ్గలేదు. ప్రతి పల్లెలోనే కోడి పందాలు పేకాట నిత్య కృత్రిమయ్యాయి సంక్రాంతి మూడు రోజులు విచ్చలవిడిగా కోడిపందాలు గుండాట పేకాట లలో డబ్బులు పోగొట్టుకున్న యువత ఇప్పుడు గ్రామాల్లో జరిగే పేకాట పార్టీలకు చేరుకుంటున్నారు. పోగొట్టుకున్నదంతా సంపాదించిందించుకోండి అంటూ యువతకు ఫోన్ చేసి మరి ఆహ్వానిస్తున్నారు. ఉదయం మధ్యాహ్నం రాత్రి పూట సమయంతో సంబంధం లేకుండా చెరువుగట్టు లు వద్ద పేకాట శిబిరాలు నిర్వహించి యువత వద్ద డబ్బు గుంజుతున్నారు. రాత్రిపూట కోడిపందాల కోసం కార్లు లో ఈ మండలం కు విచ్చేసి దర్జాగా కోడి పందాలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన నిడమర్రు తోకలపల్లి చిననింద్రకొలను పెదనింద్రకొలను మందలపర్రు చానమిల్లి బువ్వనపల్లి బావాయిపాలెం గ్రామాలు వీటికి నిలయంగా మారాయి. పట్టించుకోవాల్సిన పోలీసులు చోద్యం చూస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండ టంతో అధికార పార్టీ నాయకులు పోలీసులపై ఒత్తిడి తీసుకొచ్చి కోడిపందాలకు పేకాటకు అనధికార అనుమతులు ఇప్పించినట్టు అందుకు బదులు గా పోలీసులకు నెలవారి మామూళ్ళు ఇచ్చేటందుకు అంగీకారం కుదుర్చుకుని మరీ అసాంఘిక కార్యక్రమాలకు తెర తీశారు. మండలా న్ని మూడు భాగాలుగా విభజించి నెలనెలా మామూళ్ళు ఫిక్స్ చేయించారు. ఒక్కో ఏరియా నుండి నెలకు 70000 నుంచి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నట్టు సమాచారం. నెలనెలా మామూలు పై అధికారులు సైతం క్రమం తప్పకుండా వెళ్లేటట్లు ఏర్పాటు చేయడంతో పేకాట కోడిపందాలపై దాడులు నిలిచిపోయాయని పేకాట రాయుల్లు ధైర్యంగా చెబుతున్నారు.

**పోలీసులకు పండగ కలిసి వచ్చింది**

నిడమర్రు మండలంలో సంక్రాంతి పండుగ కలిసి వచ్చిందని చెప్పవచ్చు. మండలంలో ఐదు చోట్ల కోడిపందాలకు అనధికార అనుమతులు ఇవ్వగా. ఒక్కోచోట నుండి లక్ష రూపాయలు పైగా స్టేషన్ మామూలు అందినట్టు సమాచారం. తోకలపల్లి లో చిన్నపాటి ఘర్షణ జరిగినందుకు విలేఖరి పేరు చెప్పి 50 వేల రూపాయలు అదనంగా వసూలు వసూలు చేశారు. అలాగే సంక్రాంతి పరిచయాలు ఇప్పుడు కూడా పోలీసులతో కొనసాగుతున్న సందర్భంగా మండలం లో వీటి అదుపునకు చర్యలు తీసుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పేకాట కోడిపందాల పై ఎవరైనా సమాచారం ఇస్తే పోలీసులు పెడచెవిన పెడుతున్నారనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. జిల్లాస్థాయి అధికారులు ఇప్పటికైనా స్పందించి కోడిపందాలు పేకాటలను నిరోధించాలని కోరుతున్నారు.

# బాధితుడికి ఆర్థిక సహాయం



కామవరపుకోట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త. : రైతుల శ్రేయస్సే లక్ష్యంగా గోద్రెజ్ సంస్థ పనిచేస్తుందని సంస్థ డీజీఎం మురళిదర్ అన్నారు. కామవరపుకోట మండలం సాగిపాడు గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలో పని చేస్తూ ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై కుడి కాలు కోల్పోయిన బాధితుడు దత్తాడి చందు కుటుంబాన్ని గోద్రెజ్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు గురువారం పరామర్శించి సంస్థ తరఫున రెండు లక్షల 50 వేల రూపాయలు చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. చికిత్స సమయంలో వైద్య ఖర్చు నిమిత్తం 1,50,000 కూడా అందజేసినట్టు తెలిపారు. బాధితుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని అలాగే ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థ డీజీఎం మురళి మాట్లాడుతూ ఆయిల్ పామ్ రైతులు మరియు కూలీలు కొరకు సంస్థ ద్వారా ఉచితంగా 5 లక్షల రూపాయలబీమా సౌకర్యం కల్పిస్తున్నామని దీనిని తప్పనిసరిగా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.సంస్థ తరఫున ఆయిల్ రైతులకు, కూలీలకు భద్రతా ప్రమాణాలపై అవగాహన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, అలాగే తోటలో గెలలు దిగుమతి చేసే క్రమంలో విధిగా కాళ్లకు బూట్లు చేతికి గ్లౌజులు తప్పనిసరిగా ధరించాలన్నారు. రైతు ఆర్థిక అభివృద్ధి శ్రేయస్సే లక్ష్యంగా గోద్రెజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్ సంస్థ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ ఎం వి. భాస్కరరావు స్థానిక రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్ముని ఆశయాలు నెరవేర్చడం మనందరి సామాజిక బాధ్యత



భీమవరం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :మహాత్ముని ఆశయాలు నెరవేర్చడం మనందరి సామాజిక బాధ్యత అని పస్తుల సాగరం మున్సిపల్ హైస్కూల్ హెడ్ మాస్టర్ కోడె వెంకటరావు అన్నారు. జాతీయ కుష్ఠ వ్యాధి అవగాహన, ర్యాలీ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక, సెయింట్ మేరీస్ అధ్వర్యంలో నిర్వహించారు. వెంకట్రావు మాట్లాడుతూ సెయింట్ మేరీస్ లేప్రసి సెంటర్ కుష్ఠ వ్యాధి గ్రస్తులకు చేస్తున్న సేవలు అద్వితీయమని అన్నారు. విద్యార్థుల్లో ఇటువంటి వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం గొప్ప విశేషమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. అంటరాని తనాన్ని నిర్మూలిద్దాం .. మహాత్ముని ఆశయాలను నిలబెడదాం అంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి సభ్యులు ఎస్ జే చాన్ భాషా, పి రాజబాబు, గోపీనాథ్, శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడే సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్రమం

అత్తిలి - ఫిబ్రవరి 8(ప్రభాత వార్త ):అత్తిలి మండలంలోని అన్ని రైతు భరోస కేంద్రాలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం 9 న నిర్వహిస్తారు. మండలం లోని 20 కేంద్రాలలో 69 కేజీ ల ఎలుకల మందును నూకలలో కలిపి రైతులకు ఇస్తారు. ఈ విషపు ఎరను 10 గ్రాములు చొప్పున గుర్తించిన ఎలుక బోరియలలో ఉంచాలని , రైతులందరూ ఒకేసారి సామూహికంగా ఎలుకల నిర్మూలన చేసినట్లయితే పలితాలు ఉంటాయని వ్యవసాయ అధికారులు తెలిపారు .

## టీడీపీ నాయకుని మృతికి సంతాపం

అత్తిలి - ఫిబ్రవరి 8( ప్రభాత వార్త ):అత్తిలి మండలం బొంతువారి పాలెం గ్రామ టిడిపి సీనియర్ నాయకులు శీలబొయిన దామోదర్ మృతి పట్ల తణుకు నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు సంతాపం తెలిపారు. దామోదర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన తొ పాటు అత్తిలి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు దాసం ప్రసాద్ , అత్తిలి జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు ప్రభు అత్తిలి మండలం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యం సి ఎస్ కళాశాల విద్యార్థుల చే రక్తదానం



అత్తిలి - ఫిబ్రవరి 8( ప్రభాత వార్త ):డాక్టర్. ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ తణుకు బ్రాంచ్ అధ్వర్యంలో తణుకు ఎంసీఎస్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ వేణు గోపాల్ సౌజన్యం తో విద్యార్థులతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరం లో విద్యార్థులు రక్తాన్ని దానం చేశారు. రక్తదానం చేసిన విద్యార్థులను పశ్చిమ గోదావరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మంతెన శివరామ బద్రి రాజు అభినందించారు. ఈ కార్యక్రమం లో తణుకు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ కారుమంచి యోహాన్ మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది యమ్ సి ఎస్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చాట్రాయి తాసిల్దారుగా మహమ్మద్ మసూద్ అలీ



చాట్రాయి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : చాట్రాయి తాసిల్దారుగా మహమ్మద్ మసూద్ అలీ నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాజమండ్రిలో తాసిల్దారిగా పనిచేస్తున్న ఆయనను చాట్రాయికి బదిలీ చేయగా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. ప్రజలకు గిట్టుబంటి సమస్య వచ్చినా తనతో నేరుగా మాట్లాడవచ్చు అని తక్షణమే పరిష్కారం చేస్తానని చెప్పారు.

# ఉచిత పశు వైద్య శిబిరం



కామవరపుకోట, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త.: ఏలూరు సేవా సంస్థ ఆధ్వర్యంలో గోద్రెజ్ ఆగ్రో విట్ లిమిటెడ్ వారి సహకారంతో గురువారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ వేముల శ్రీను, ఎంపీటీసీ అంజిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీను మాట్లాడుతూ సేవా సంస్థల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరానికి తీసుకువచ్చిన 458 పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ ఆదిత్య, సేవా సంస్థ సభ్యులు రాజారావు, రాజ్ కుమార్, ఆగ్రోవిట్ సిబ్బంది, ఇంటాస్ కంపెనీ అధికారి రాకేష్, పశు వైద్య సిబ్బంది,రైతులు. పాల్గొన్నారు

# టీడీపీ లోకి చేరికలు



అత్తిలి- ఫిబ్రవరి 8 ( ప్రభాత వార్త ):ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ బి.సి యువకులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. తణుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. రాధాకృష్ణ మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పనిచేసి జగన్మోహన్ రెడ్డిని గెలిపించారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక అనేక కుటుంబల వారు ఇబ్బందులు పడినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు తోనే బీసీలకు అండ ఉంటుందని విశ్వసించి తెలుగుదేశం, జనసేన పార్టీలను నమ్ముతున్నారని అన్నారు. తెలుగుదేశం జనసేన ప్రభుత్వం వచ్చిన తర్వాత బిసి లకు ఇచ్చిన రక్షణ హామీల పట్ల పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, బీసీ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కడియాల సూరి నారాయణ, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు జుత్తిగ వెంకట సత్యనారాయణ, మేరిపే రాజేష్, పేచెట్టి వేణు, వెంద్ర జనార్ధన్ , జుత్తిక కృష్ణ, ఇలింద్రపర్తి పద్మారావు, అరేటి రామారావు, మల్లుల భాస్కరరావు, విప్పర్తి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు ఆశా యూనియన్ హెల్త్ వర్కర్స్ రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా చలో విజయవాడ ధర్నాకు వెళుతున్న. ఆశా హెల్త్ వర్కర్స్ ను. దారి కాచిచేబ్రోలు తాడేపల్లిగూడెం ప్రాంతాల నుండి. నిడమర్రు పోలీస్ స్టేషన్ తరలించడానికి. సిఐటి యుజిల్లా .ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు. ముందు స్తు ఆ రెస్ట్ చేసి. నిడమర్రు పోలీస్ స్టేషన్కు తరలిండాన్ని. సిఐటియు నిడమర్రు మండల కమిటీ తీవ్రంగా ఖండించింది సిఐ.టియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు మాట్లాడుతూ. రాజ్యాంగపరంగా ఏర్పడిన కార్మికుల పోరాడేహక్కులను చట్టాలను. ప్రభుత్వం నియంత్రత్వంతో అక్రమ అరెస్టులు ద్వారా పోరాటాలు ఉద్యమాలని అణిచివేయాలని. చూసిన అనేక ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని. రాబోయే కాలంలో ఈ ప్రభుత్వానికి కార్మికులే గోలికడతారని అన్నారు. అరెస్టుయిన. ఆశ యూనియన్ అధ్యక్షులుపిల్ల హరి కుమారిఅల్లు సత్యవతి. కే సుబ్బలక్ష్మి. జి రమణ. అక్రమంగా అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని. ముందుకెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు వితరణ



కామవరపుకోట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి చికిత్స చేయించుకున్న రావికంపాడు గ్రామానికి చెందిన ఏలేటి జాన్ కు రావికంపాడు హైస్కూల్ కు చెందిన స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో నెలకు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులను గురువారం అందజేశారు. విద్యార్థుల్లో సేవాభావం నెలకొనడం అభినందించి దగ్గర విషయమని గ్రామస్తులు కొనియాడారు.గైడ్స్ విద్యార్థులను, స్కౌట్ మాస్టారు బి నాగేశ్వరరావును, ప్రధానోపాధ్యాయులు భీమరాజు ,ఉపాధ్యాయులు, గ్రామస్థులు, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,యం.పి.టి సి అంజిరెడ్డి, సర్పంచ్ వేముల నాగేశ్వరరావు, ప్రసాద రెడ్డి, గ్రామస్తులు అభినందించారు.

# రండి! మత్తు రహిత సమాజాన్ని నిర్మిద్దాం!!

## జమాతె ఇస్లామీ హింద్ రాష్ట్ర స్థాయి అవగాహనా ఉద్యమం.




భీమవరం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :మత్తు పదార్థాల సేవన సమస్య మన భారతదేశాన్నే కాదు, ప్రపంచ దేశాలకే సవాలుగా మారింది. ముఖ్యంగా యువత ఎక్కువగా ఈ మత్తు పదార్థాల బారినపడి తమ బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. కావున వారిలో అవగాహన కల్పించి మత్తు పదార్థాల నిర్మూలనతో ఉత్తమ సమాజాన్ని స్థాపించేందుకు జమాతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ నుండి 18వ తేదీ వరకు "రండి ! మత్తు రహిత సమాజాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో ఒక రాష్ట్ర స్థాయి అవగాహనా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు జమాతె ఇస్లామీ హింద్ పట్టణ ఉద్యమ కన్వీనర్ శ్రీ మొహమ్మద్ సిద్దీఖ్ తెలిపారు. ఉద్యమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగాగురువారం స్థానిక అంకాల్ ఆర్ట్ అకాడమీలోవిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ దేశాలతోపాటు మన దేశంలో కూడా మత్తు పదార్థాల సేవనం రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతుందని, పది సంవత్సరాల చిన్న వయసు నుండి 75 సంవత్సరాల వృద్ధ వయస్సు వరకు కోట్ల మంది దీనికి బానిసలుగా మారిపోతున్నారని, ముఖ్యంగా దేశానికి వెన్నెముక అయినటువంటి యువత ఈ వ్యసనాల బారినపడి తమ మానసిక, శారీరక ఆరోగ్యాలను పాడుచేసుకుంటూ, ప్రాణాంతక వ్యాధుల బారినపడి లక్షల్లో అర్థాంతరంగా చనిపోతున్నారని, కుటుంబ సభ్యులకు తీరని లోటును చేకూరుస్తున్నారని తన ఆవేదనను వ్యక్తపరిచారు. యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఫర్ డ్రగ్స్ అండ్ క్రైమ్ సంస్థ 2022 నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 284 మిలియన్ల ప్రజలు, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్.సి.బి.) మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల నివేదికల ప్రకారం దేశంలో సుమారు 7.2 కోట్లకు పైగా (ప్రస్తుతం 13 కోట్లు దాటింది) మరియు మన తెలుగు రాష్ట్రాల్లో 98 లక్షలకు పైగా ఈ మత్తు పదార్థాల బాధితులున్నారని, ఈ గణాంకాలు రేపటి రోజున రాష్ట్ర, దేశ భవిష్యత్ ఎంత ప్రమాదంలో ఉన్నదో సుస్పష్టంగా తెలియజేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ మత్తు పదార్థాల సేవనం వల్ల అటు మానసిక మరియు శారీరక ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకోవడమే కాకుండా ఇటు చదువులో, వ్యాపారాల్లో, ఉద్యోగాల్లో కూడా ఏకాగ్రతను కోల్పోవడం వల్ల అనేక ఆర్థిక, సామాజిక, కౌటుంబిక సమస్యలు కూడా తలెత్తి మొత్తంగా ఆ వ్యక్తి మరియు అతని కుటుంబం మొత్తం సమాజంపై దీని యొక్క ప్రత్యక్ష దుష్ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యసం బానిసలు మత్తు పదార్థాల కొనుగోలు కోసం ఆర్థికంగా దివాళా తీయడమే కాకుండా డబ్బులేని పరిస్థితుల్లో అనేక ఆర్థిక నేరాలకు, ఘోరాలకు పాల్పడటం పెరిగిపోతుందని, ఈ మత్తు పదార్థాల సేవనం కారణంగా సమాజంలో అల్లకల్లోలాలు, గొడవలు, హత్యలు, మానభంగాలు, రోడ్డు ప్రమాదాల దుర్మరణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. పురుషులే కాదు మహిళలు కూడా కాలేజీ విద్యార్థులు, యువతీ యువకులు అందరూ ఈ వ్యసనాలకు బానిసలై అర్ధాంతరంగా తమ జీవితం చాలిస్తున్నారని, ప్రభుత్వం, అధికార యంత్రాంగం వివిధ రకాలుగా కృషి చేస్తునపటికి ఈ సమస్య తగ్గుముఖం పట్టడానికి బదులు రోజురోజుకీ విపరీతంగా పెరిగిపోతుందన్నది ఎవరూ కాదనలేని సత్యమని అన్నారు.కేవలం ఈ సందర్భంగా కొన్ని ప్రత్యేక రోజులను జరుపుకోవడం లేదా అత్యల్ప స్థాయి ప్రచారం మరియు కొన్ని చట్టాలు, శిక్షలు నిర్ణయించడం వల్ల ఈ సమస్యను పూర్తిగా నివారించలేమని, కాబట్టి ప్రజల్లో మత్తు పదార్థాల సేవనం వల్ల కలిగే అనేక రకాల దుష్పరిణామాల గురించి విస్తృతంగా ప్రచారం మరియు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, పిల్లలకు అందరికి మంచి విలువలను, దైవభీతిని నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మనిషిని సృష్టించిన సృష్టికర్త అతనిని అట్టే వదిలివేయకుండా అతనికొక అద్భుత జీవిత లక్ష్యాన్ని, ధార్మిక గ్రంధాల రూపంలో ఉత్తమ జీవన విధానాన్ని అందజేశాడని, వాటికి దూరంగా మనిషి జీవించటం వల్లే నేడు ఇటువంటి విసత్కర పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆయన తెలియజేశారు.

# ఇంగ్లీష్ భాష పై పట్టు సాధిస్తే అంతర్జాతీయ స్థాయిలో ఎక్కడైనా రాణించగలరు!



భీమవరం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త ఇంగ్లీష్ భాష పై పట్టు సాధిస్తే అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు అందిపుచ్చుకోవచ్చునని అంతర్జాతీయ కార్పోరేట్ ట్రైనీ జార్జ్ జాన్ పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఐ ఈ ఎల్ టి ఎస్( ఇంటర్నేషనల్ ఇన్ ఇంగ్లీష్ లెర్నింగ్ టెస్టింగ్ సిస్టం) పై ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం, ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఓరియంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జ్ జాన్ విద్యార్థులకు ఇంగ్లీష్ భాష అధ్యయనంలో మెలుకువలు నేర్పారు. ఒక వాక్యంలో ఒక పదాన్ని ఒక్కసారి మాత్రమే ఉపయోగించాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీష్ పదాలు ప్రతిరోజూ అధ్యయనం చేయడంతో పాటు ఒక పదంతో రెండు మూడు రకాల వాక్యాలు ఏ విధంగా రాయవచ్చు అనే అంశంపై అధ్యయనం చేయాలని నొక్కి చెప్పారు. దైనందిన జీవితంలో ఇంగ్లీష్ మాట్లాడటం అలవాటు చేసుకుంటే అంతర్జాతీయ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఐ ఈ ఎల్ టి ఎస్ ప్రవేశ పరీక్ష పాస్ అయితే ప్రపంచంలో 140 దేశాల్లో ఉన్నత విద్యాసంస్థల్లో ఉన్నత చదువులకు అవకాశం లభిస్తుందని చెప్పారు. ప్రపంచంలో పలు దేశాలు ఇంగ్లీషు భాషలో మంచి ప్రావీణ్యం ఉండి నిజాయితీతో ఉంటే ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నాయని పలు దేశాల గురించి ఆయన వివరించారు. గ్లోబల్ గా వస్తున్న అవకాశాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకునేందుకు ఇటువంటి ఓరియంటేషన్ తరగతులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ లక్ష్మీ చెప్పారు. విదేశీ విద్యకు వెళ్లే విద్యార్థుల కోసం దూర ప్రాంతాలకు వెళ్ళక్కర్లేకుండా ఐ ఈ ఎల్ టి ఎస్ ఎగ్జాం సెంటర్ తమ కళాశాలలోనే ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. గత ఏడాది ఎక్కువ మంది ఉపయోగించుకున్నారని ఈ ఏడాది మార్చి నెలలో పరీక్ష జరగనుందని చెప్పారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌలు రైతులను ఆదుకోవాలి :కౌలు రైతులనేత జమలయ్య



భీమవరం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని, రైతులకు 2 లక్షల రూపాయలు రుణ మాఫీ ప్రకటించాలని, తక్షణమే ఇన్ ఫుట్ సబ్సిడీ అందచేయాలని, సమగ్ర పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని, పంట నష్టానికి గురైన రైతులందరికీ ఆర్థిక సహకారమందించాలని, సార్వా ధాన్యం బకాయిలు తక్షణమే చెల్లించాలని ఎ.పి.కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.జమలయ్య డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతుల సమస్యలు పరిష్కారం కోరుతూ భీమవరంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ఎ.పి. రైతు సంఘం, ఎ.పి.కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా రెవెన్యూ అధికారి బి.శ్రీమన్నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ రైతాంగాన్ని మోసం చేసిందని, రైతు సంక్షేమాన్ని విస్మరించిందని దుయ్యబట్టారు. 2,86,389 కోట్ల బడ్జెట్ లో కేవలం వ్యవసాయ రంగానికి 11,000 కోట్లు మాత్రమే కేటాయించడం సిగ్గుచేటని గత బడ్జెట్ కన్నా 245 కోట్లు తగ్గించి చేతులు దులుపుకున్నారని జమలయ్య విమర్శించారు. ఇప్పటి వరకు వ్యవసాయానికి సంబంధించి 25,000 కోట్లు మురగపెట్టిన ఘనత మన సర్కారు కే దక్కుతుందని ఆయన దుయ్యబట్టారు. రైతు సంక్షేమానికి ఎంతో చేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నారని మరి గత ఐదేళ్లుగా 4,300 మంది రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆత్మహత్యల్లో దేశంలో మూడో స్థానంలో ఉన్నామని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలో రెండో స్థానంలో ఉన్నామని జమలయ్య దుయ్యబట్టారు. ఎరువులు, పురుగు మందుల్లో 28 శాతం జిఎస్టీ తగ్గించాలని, ఎకరానికి 15,000రూపాయలు సాగు సాయం అందించాలని, ఎకరాకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని చెప్పిన పాలకులు రైతు సంక్షేమానికి చేసింది శూన్యమని దుయ్యబట్టారు. మన రాష్ట్రంలో 19 జిల్లాల్లో కరువు ఏర్పడి పంటలు తుడిచిపెట్టుకుపోయాయని, కోస్తాలో మిచౌంగ్ ప్రభావంతో పంటలు నీళ్ల పాలయ్యాయని వారిని ఆదుకోవడంలో పాలకులు నిర్లక్ష్యం వహించారని కోనాల విమర్శించారు. రైతులకు లాభసాటిగా ఎన్నో చేస్తున్నామని పాలకులు చెపుతున్నారని మరి రైతుల ఆత్మహత్యల్లో మన రాష్ట్రం మూడో స్థానంలో ఎందుకుందని కోనాల ప్రశ్నించారు. రైతు భరోసా కేంద్రాలు అలంకార ప్రాయంగా ఉన్నాయని, సార్వా డబ్బులు ఇప్పటికీ అందకపోవడం శోచనీయమని కోనాల దుయ్యబట్టారు. కౌలు రైతులను ప్రభుత్వం గానీ, బ్యాంకులు గాని ఆదుకోవడంలేదని కోనాల విమర్శించారు. కౌలు రైతులు నూటికి పదిహేను, ఇరవై రూపాయల కు వడ్డీ తెచ్చుకుని సాగు చేస్తున్నారని వారికి ఎటువంటి ప్రోత్సహం అందడంలేదని బ్యాంకులు కౌలు రైతులందరిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగానికి తక్షణమే ఇన్పుట్ సబ్సిడీ అందించాలని, పంటల భీమా అమలు చేయాలని, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని, స్వామినాధన్ కమిటీ సిఫార్సులు ప్రకారం కనీస మద్దతు ధరలు ప్రకటించాలని కోనాల డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎ.పి.రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.వి.ఆనంద్, రైతు నాయకులు నామన వెంకటేశ్వరరావు, ఎం.లక్ష్మిపతి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తిరుమాని కామేశ్వరరావు, సనపల శ్రీనివాసరావు, కోన గొల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జగన్నాధ స్వామి ఊరేగింపు



పూజారులు వినయ్ శర్మతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ,ముక్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

టి నరసాపురం, ఫిబ్రవరి-08, ప్రభాతవార్త: చిన కాశీగా పిలువబడే టి నరసాపురం గ్రామంలో వేంచేసి ఉన్న అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర దేవస్థానం నందు గురువారం జరిగిన జగన్నాధుని రథోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. .ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ కమ్మిల రమేష్ రాజు, ఉత్సవకమిటీ అధ్యక్షులు పసుమర్తి రాము నిరంతరం ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా శ్రమించే శివ భక్తులు పర్వతనేని మురళి మాట్లాడుతూ హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా కృష్ణాజిల్లా ముదినేపల్లి సమీపంలోని వడాలి జగన్నాధ స్వామి వారి ఊరేగింపు మన ఊరికి రావడం భక్తులు ఎన్నో జన్మల పుణ్యం అన్నారు. అధిక సంఖ్యలో గ్రామస్థులు రథోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలుగ చేసిందని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివాలయం ప్రాంగణంలో ఉన్న అన్నదాన భవనంలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ

# బిజెపిలోకి చేరికలు



ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు వంకా కాంచనమాల, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రేపాక గోపాలరావు, మండల యువ మోర్చా అధ్యక్షులు ధారా మధు, బిజెపి సోషల్ మీడియా ప్రెసిడెంట్ కక్కిరాల మురళి, కక్కిరాల అప్పారావు తదితర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి, ఫిబ్రవరి-08, ప్రభాతవార్త: మండలంలోని తాటి యాకులగూడెం గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు గురువారం బిజెపి తీర్థం పుచ్చుకున్నాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి చేసిన పథకాలకు, రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి సేవలకు ఆకర్షితులై పార్టీ లో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిజెపి పార్టీ మళ్లీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కేంద్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బిజెపి పార్టీకి ఆదరణ రోజు రోజుకు పెరుగుతుందని అన్నారు. బిజెపి తీర్థం పుచ్చుకున్న వారిలో మామిళ్ళ అప్పారావు, రాయి సుబ్బారావు, మేకల వంశీ, నెరుసు సాయి కృష్ణ, మాగంటి బాలకృష్ణ, కేసు బోయిన శివ, మేకల రాజేష్ తదితర కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమలో బిజెపి

## విద్యుత్ సేవలకై సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోండి
## ఏపీఈపీడీసీఎల్ ఈఈ సూచన



ప్రభాతవార్త-ఏలూరు : రైతులు నేరుగా సచివాలయాలు ద్వారా దరఖాస్తు చేసుకొని విద్యుత్ శాఖ సేవలను వినియోగించుకోవాలని ఏపీఈపీడీసీఎల్ ఏలూరు ఆపరేషన్ ఈఈ నటరాజన్ సూచించారు. గురువారం జిల్లాలోని ద్వారక తిరుమల మండలంలో గల ఐఎస్ ఆర్.పురం గ్రామ సచివాలయం వద్ద, ద్వారకతిరుమల సెక్షన్ కార్యాలయం వద్ద, భీమడోలు మండలంలోని గుణంపల్లి సబ్ స్టేషన్ వద్ద, భీమడోలు సెక్షన్ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ మరియు విద్యుత్ శాఖల అద్యర్యంలో విధ్యుత్ వినియోగధారులు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ నటరాజని మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయాల ద్వారా ప్రజలకు నేరుగా ప్రభుత్వ సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే విద్యుత్ శాఖ సేవలను సైతం రైతులు నేరుగా సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకావాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ ద్వారా మీటర్ల బిగింపు, విద్యుత్ లైన్ల ఏర్పాటు, పంట పొలాల్లో ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, గృహాలకు మీటర్ల బిగింపు ఇతరత్రా సేవలన్నీ ఎటువంటి దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా సచివాలయాలు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ ద్వారా అందించే సేవలకు నిర్ణీత రుసుము నిర్ణయించడం జరిగిందని అందువల్ల ఆయా సేవలకు నిర్ణయించిన రుసుముకు మించి ఎటువంటి సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేదని వివరించారు. ప్రభుత్వం దళారీ వ్యవస్థను నియంత్రించి రైతులకు, విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చాలని సదుద్దేశంతో సచివాలయాల ద్వారా విద్యుత్ శాఖ సేవలు అందించడం జరుగుతుందన్నారు. అందువల్ల ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవగాహన సదస్సులో భీమడోలు డిఈఈ కే.గోపాలకృష్ణ, ఏఈలు ఎం.రామస్వామి, ఎస్జివిఎల్. నరసింహస్వామి, వ్యవసాయ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వేలేరుపాడు తహశీల్దార్ గా జి.చిన్నారావు




వేలేరుపాడు, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త : ఎన్నికల బదిలీల్లో భాగంగా వేలేరుపాడు మండల తహశీల్దార్ గా జి.చిన్నారావు బాధ్యతలు చేపట్టారు.గతంలో తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరం మండలం లో తహశీల్దార్ గా విధులు నిర్వహించి బదిలీ పై వేలేరుపాడు మండలం వచ్చారు.ఇంతకుముందు వేలేరుపాడు లో తహశీల్దార్ గా విదులు నిర్వహించిన ఎలిషా బీఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లాకు బదిలీ పై వెళ్లారు

## జగన్ బూటకపు బడ్జెట్ - తోట సీతారామలక్ష్మి



భీమవరం ఫిబ్రవరి 8ప్రభాతవార్త :వైసీపీ జగన్ ప్రభుత్వం ఆర్థిక మంత్రి బుగ్గనతో ప్రవేశపెట్టిన బూటకపు బడ్జెట్ను ఏపి ప్రజలు హసాయించుకుంటున్నారని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు.శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంచనాలు కొండంతగా ఉండగా ఖర్చులు పిసిరంతో ఉన్నాయని 13 వేల కోట్ల రెవెన్యూ లోటును 60 వేల కోట్లకు పెంచిన ఘనత జగన్ సర్కార్కి దక్కుతుందన్నారు.వైసిపి జగన్ ప్రభుత్వం ఏపీ అప్పులు 11.58 లక్షల కోట్లు ఉండగా ఇతర శాఖల రుణ భారాలను సామాన్య ప్రజలపై పన్నులరూపంలో వేసి అత్యధిక పన్నులను వసూలు చేయడం జగన్ ప్రభుత్వానికే చెందిందని విమర్శించారు.జగన్ సర్కార్ కరెంటు బిల్లులను ఏడుసార్లు పెంచి నిత్యవసర సరుకుల రేట్లను అనేకసార్లు పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని నాసిరకం మద్యంతో 30 వేల మందిని పొట్టన పెట్టుకుని మద్యం డబ్బుతో జగన్ ప్రభుత్వం నడుస్తుందన్నారు.నాడు నేడు కార్యక్రమం ద్వారా విద్యాలయాలకు రంగులు వేసి 3 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని జగనన్న విద్యా దీవెన పథకంలో 7 లక్షల మంది విద్యార్థినీ విద్యార్థులకు అన్యాయం చేశారని ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దుచేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని ఆవేదన చెందారు.ఆరోగ్యశ్రీ నిధులను విడుదల చేయకుండా తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ అంబులెన్స్ సేవలను రద్దు చేసిన సైకో సర్కార్ 35 లక్షల స్వయం సహాయక గ్రూపులకు మొండి చేయి ఇచ్చారని రైతుభరోసా లబ్ది దారులను భారీగా తగ్గించి రైతులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. మత్స్యకారులకు జీవో నెంబర్ 217 ద్వారా కడుపు కొడుతూ ఫిషింగ్ హార్బర్ల ద్వారా బడా సంస్థలకు న్యాయం చేకూర్చిన జగన్ సర్కారు ఆక్వా రైతుల విద్యుత్ యూనిట్ రెండు రూపాయల వసూలు చేస్తున్నారని నేతన్నలకు ఉపాధి అవకాశాలను దెబ్బతీసి బీసీ సబ్ ప్లాన్ నిధులను రూ 75 వేల కోట్లను దారి మళ్లించి 30 పథకాలను రద్దు చేసి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు.

## నేడు మావుళ్లమ్మ అమ్మవారి అఖండ అన్నసమారాధన



భీమవరం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి 60 వా జాతర వార్షిక మహోత్సవాలు సందర్భంగా రేపు లక్ష మందికి అఖండ అన్న సమారాధనకు ఏర్పాట్లు జరిగాయి. కార్యక్రమ ముందస్తు బందోబస్తుగా పూర్తి వివరాలను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భీమవరం డిఎస్పి ఉత్సవ కమిటీ నిర్వాహకులు సత్తిబాబును అడిగి తెలుసుకున్నారు.

## వీరవాసరం పాఠశాలలో బేటి బచావో బేటి పడావో



వీరవాసరం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8: స్థానిక పెద్ద పేట ప్రాథమిక పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వి కనకమహాలక్ష్మి మాట్లాడుతూ బాలికలను రక్షిద్దాం, ఎదగనిద్దాం , ఆడపిల్లలను చదివిద్దాం అనే నినాదాలతో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం గురించి విద్యార్థినులకు వివరించారు. గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి విద్య యొక్క ఆవశ్యకతను గురించి ఆరోగ్య పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ ప్రసాద్ బాబు, రాజమణి, ఐసిడిఎస్ సిబ్బంది పీ నాగరత్నం, జి గంగాభవాని, ఎన్ శాంత కుమారి, జి మంగమ్మ, జెస్సి రాణి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలోకి చేరికలు



పెనుమంట్ర, ఫిబ్రవరి-08, ప్రభాతవార్త: మండలంలోని నెగ్గిపూడి గ్రామానికి చెందిన యువకులు పోడూరు మండలం కొమ్ము చిక్కాల గ్రామంలో మాజీ మంత్రి పితాని సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరూ బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలుకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్రి దివాకర్ రెడ్డి, వి గౌరీ రెడ్డి, కోణాల సుబ్బిరెడ్డి (బాబి) కర్రి చల్లారెడ్డి, మేడపాటి సూర్రెడ్డి, కొవ్వూరి వినీత్ రెడ్డి, తమనంపూడి దుర్గారెడ్డి, ఎస్కే వల్లి, పట్నాల రవికుమార్, డి వినష్, సత్తి దినకర రెడ్డి, తమనంపూడి బులి వెంకట్రెడ్డి, సభిళ్ళ సంతోష్ రెడ్డి, వై ఫణి కుమార్, చీర్ల బాలాజీ రెడ్డి, వెలగల మల్లికార్జున్రెడ్డి, సత్తి అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యం
## ఉండి సీటు సిటింగ్ ఎమ్మెల్యే కే

ఉండి. ఫిబ్రవరి8. ప్రభాత వార్త :తెలుగుదేశం పార్టీ అధిష్ఠాన నిర్ణయమే తమకు శిరోధాన్యమని ఉండి నియోజకవర్గం నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మోటుపల్లి రామ వరప్రసాద్ కరిమేరక నాగరాజు దెందుకూరి ఠాగూర్ కోటేశ్వర రాజు గుండా సుబ్బారావు తెలిపారు. స్థానిక ఉండి గణపురం రోడ్డులో ఉన్న టిడిపి కార్యాలయం వద్ద మాజీ అధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరప్రసాద్ మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు నిర్ణయం తమకు శిరోధాన్యమన్నారు. భీమవరం మహాసభలో సిట్టింగ్లకి సీటు అని బహిర్గతం చేశారన్నారు. టిడిపి క్రమశిక్షణ గల పార్టీ అని కార్యకర్తల పార్టీ అని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే శివరామరాజు బి .సీ. ఎన్. లోను ఆర్. టి. వి . లో ఇచ్చిన ఇంటర్వ్యూలు స్థానిక ఎమ్మెల్యేను కించపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారు. పార్టీని శివరామరాజు పెంచి పోషించినట్లు చెప్పటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. రామరాజును కించి పరిచిన విధంగా పార్టీని అగౌరపరిచే విధంగా మాట్లాడిన పదాలను వెంటనే వాపస్సు తీసుకోవాలని హితువపలికారు. నాలుగు సంవత్సరాలు కార్యక్రమాలకు దూరంగా ఉండి పార్టీని తానే పోషించినట్లు మాట్లాడటం తల్లిని కించపరిచినట్లేనని విమర్శించారు. ఉండి సీటు తనకే కావాలని మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఆరోజు అధిష్ఠానం దగ్గరికి రామరాజు ను తీసుకెళ్లినప్పుడు టెన్త్ క్లాస్ ఫెయిల్ అనే విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఒక ఎమ్మెల్యే గురించి అలా మాట్లాడటం సబబు కాదన్నారు. అచ్చం నాయుడు సిట్టింగ్ లా కె అన్నప్పుడు పక్కనే ఉండి శివరామరాజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రామరాజు వెంటే తమ్ము నడుస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఉండి పాలకోడేరు కాళ్ళ మండలాల అధ్యక్షులు కరీ మేరక నాగరాజు, దెందుకూరి ఠాగూర్ కోటేశ్వర రాజు, గుండా సుబ్బారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోత్తూరి వెంకటేశ్వరరాజు, పార్టీ సీనియర్ నాయకులు కిన్నెర వెంకన్న, కాగిత బుజ్జి ,సాయి లచ్చిరాజు, కందుల బలరాం యాదవ్, చెన్నంశెట్టి హరి నాయుడు, కట్ట రాంబాబు, తిమ్మరాజు, బండారు వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పథకం మహిళల్లో ఆర్థిక భరోసా కల్పించింది



పోడూరు, ఫిబ్రవరి-08, ప్రభాతవార్త: పోడూరు మండలం తూర్పుపాలెం క్యాంపు కార్యాలయం ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆధ్వర్యంలో చివరి రోజైన పదవరోజు మనసారా ఆసరా సంబరాలు అంబరాన్ని అంటాయి. అతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ రంగనాథరాజు సుమారు 10,000 వేల మంది ద్వాక్రా అక్కా చెల్లెమ్మలకు భోజనం పెట్టి చీర అందించారు. ఎమ్మెల్యే శ్రీరంగనాథ రాజు అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి మూడు విడతల్లో రుణాలు తిరిగి చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని అన్నారు. డ్వాక్రా రుణాలను తిరిగి చెల్లించి మహిళలకు జగన్మోహన్ రెడ్డి ఎంతో మేలు చేశారని చెప్పారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని మహిళలను నమ్మించి మోసం చేశాడని మాజీ మంత్రి విమర్శించారు. 2014 టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు మహిళలను నిలువునా ముంచాడన అన్నారు. అమ్మ ఒడి, వైయస్సార్ చేయూత తదితర పథకాల ద్వారా అర్హత గల వారందరికీ లబ్ధి చేకూరుస్తూ మహిళా పక్షపాతిగా నిలిచిన జగన్మోహన్రెడ్డిని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మహిళలపై ఉందని విజ్ఞప్తి చేశారు. ఇంతటి కార్యక్రమానికి సుమారు 10 రోజులు ఇంత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేసిన ప్రతి డ్వాక్రా అక్కా, చెల్లెమ్మలకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. జడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ నాడు నేడు పథకం కింద పాఠశాలలను పూర్తిస్థాయిలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేయడం జరిగిందనీ, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి అన్ని వర్గాల వారికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేలు చేకూర్చుతున్నారని ఆమె అన్నారు. రాష్ట్రంలో విద్య,వైద్య రంగాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చిల్లె లావణ్య, వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం,జడ్పిటిసిలు గుంటూరి పెద్దిరాజు, కర్రీ గౌరీ సుభాషిని,వైస్ ఎంపీపీ కర్రీ వాసురెడ్డి, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ పోతుమూడి రామచంద్రరావు, సర్పంచులు సుంకర సీతారాం,రామన వీర్రాజు, గుబ్బల ఉషారాణి, యిళ్ల లక్ష్మీ చంద్రిక,గుడాల శిరీష, చిట్టుగొల్ల పూర్ణిమ,గొట్టుముక్కల సోనియా రాణి, మట్టా కుమారి,ఎంపీటీసీలు కర్రీ అనురాధ, దిద్దే అఖిల తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సృష్టికర్త చంద్రబాబు, మాజీ మంత్రి పితాని




పెనుమంట్ర, ఫిబ్రవరి-08, ప్రభాతవార్త: డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసింది చంద్రబాబు అని, చంద్రబాబు వస్తే డ్వాక్రా మహిళలకు అన్యాయం జరుగుతుందని రంగనాథరాజు చెప్పటం హాస్య స్పదంగా ఉందన్నారు. పెనుమంట్ర మండలం సోమరాజు ఇల్లెందులపర్రు మల్లిపూడి గ్రామాల్లో ప్రజల వద్దకు పీతాని ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ తనదైన శైలిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన ఆఫీసుకు వెళ్తే నేరుగా ప్రజలతో మాట్లాడలేని ఎమ్మెల్యే రంగనాథరాజు నా చెల్లెమ్మలంటూ మాయ చేస్తున్నాడని మాజీ మంత్రి టీడీపీ పోలిట్ సభ్యులు పితాని సత్యనారాయణ మండిపడ్డారు. ఆసరా కార్య క్రమానికి వచ్చి తిరిగి ప్రయాణంలో మృతి చెందిన పిల్లలను పరామర్శించలేని ఎమ్మెల్యే రంగరాజువారిని సిద్ధాంతంలో ఆటో బోల్తా కొడితే 108 లో క్షతగాత్రులను ఎక్కించకుండా పోలీసులు భయపెట్టి ప్రైవేట్ వాహనంలో తీసుకువెళ్లారని పితాని సత్యనారాయణ విమర్శించారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ముందు నత్తా రామేశ్వరం తణుకు రోడ్డుకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసామని పనులు చేయకుండా అడ్డుకున్నారని ప్రస్తుత పాలకులు గోతులు కూడా పోల్చలేదని ఆరోపించారు. సోమరాజు ఇల్లిందలపర్రులో 9 కోట్లతో లాకు నిర్మాణం 30శాతం గత ప్రభుత్వంలో పూర్తి చేశామని అయితే ప్రస్తుత పాలకులు ఇంచ్ కూడా పనులు ప్రారంభించలేదని ఆక్షేపించారు. ఎస్సీ ఎస్టీ బీసీలను నమ్మించి మోసం చేసిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. రాబోయేది జనసేన తెలుగుదేశం ప్రభుత్వం అని ప్రజలకు అన్ని విధాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజవర్గ జనసేన సమన్వయకర్త చేగొండి సూర్య ప్రకాష్, తెలుగుదేశం మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, గూడూరు మురళి, జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట్ కార్తీక్, ఏ ఏం సి చైర్మన్ లు సానబోయిన గోపాలకృష్ణ, నల్లిమిల్లి నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ కాసాని విజయ ప్రసాద్, జనసేన నాయకులు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అక్రమ అరెస్టులు ఆఫి న్యాయం చేయాలి: ఆశా కార్యకర్తలు




పోడూరు, ఫిబ్రవరి 08, ప్రభాత వార్త : వైకాపా ప్రభుత్వం అక్రమ అరెస్టులు ఆపి ఆశా కార్యకర్తలకు న్యాయం చేయాల ఆ సంఘం జిల్లా సభ్యురాలు తెన్నేటి అమ్మాజి డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఛలో విజయవాడ వెళ్తున్న ఆశా కార్యకర్తలను గురువారం ఉదయం అక్రమ అరెస్టు చేసి పోడూరు పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన ఘటనకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో 30 ఆశా కార్యకర్తలు స్టేటన్ ఎదుట బైటాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు పి సాయిలక్ష్మి, పి.శ్రీదేవి తదితరులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపాలేరన్నారు. అరెస్టు చేసి మండల, జిల్లా, రాష్ట్ర నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె నిర్వహించి విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కె.మణి, జె.ధనలక్ష్మి, పుష్పలత, కె.లక్ష్మి, కె.అంజలి సీఐటీయూ జిల్లా నాయకులు పిల్లి ప్రసాద్, బి. శ్రీను పాల్గొన్నారు.

# మహిళలకు బలాన్నిచ్చే బాదం !



ఇంటి బాధ్యతలన్నీ నెత్తి వేసుకుని అందరి గురించీ ఆలోచించే మహిళల్లో ఎక్కువమంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారని చెబుతున్నారు పలు అధ్యయనాలు. అందుకే, రోజూ గుప్పెడు బాదం గింజల్ని తినమని సూచిస్తున్నారు. మరి దీని ప్రయోజనాలేంటో తెలుసుకుందామా !

✦. బాదం గింజల్లో విటమిన్ ఇ, మెగ్నీషియం, ప్రొటీన్, రైబోఫ్లేవిన్, జింక్ వంటి 15 రకాల పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యం ఉంచేందుకు దోహదపడతాయి. పోషకాల లేమిని తగ్గిస్తాయి.

✦ ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు యాంటీ ఏజింగ్ గుణాలూ బాదంలో ఎక్కువ. వీటిని తీసుకోవడం వల్ల చర్మం ముడతలు పడకుండా ఉంటుంది.

✦. ఇందులో ఎక్కువ దొరికే ప్రొటీన్ శక్తి నివ్వడంతో పాటు కండరాల సాంద్రతను పెంచుతుంది. అలానే ఇందులోని విటమిన్ బి2, విటమిన్ ఇ, మెగ్నీషియం, ఫాస్ఫరస్‌లు నరాల పనితీరుని పెంపొందిస్తాయి. అంతేకాకుండా బాదం తినడం వల్ల త్వరగా కడుపునిండినచ భావన కలిగి అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ తక్కువగా ఉండటం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

✦ బాదం తినడం వల్ల రక్తంలో చక్కెరలు సమన్వయం అవుతాయి. ఇన్సులిన్ ఉత్పత్తి బాగుంటుంది. అలానే, ఇందులో అధిక మోతాదులో లభించే కాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. కండరాల పనితీరుని మెరుగుపరుస్తుంది.

✦ శరీరంలో ఎర్రరక్త కణాల శాతాన్ని పెంచి రక్తహీనతను నివారించడంలో ఐరన్ పాత్ర ఎక్కువే. ఫలితంగా మహిళల్లో రక్తహీనత అదుపులోకి వస్తుంది. ఇది బాదం గింజల్లో పుష్కలంగా లభిస్తుంది. శరీరంలోని అన్ని అవయవాలకూ ఆక్సిజన్ సరఫరా సక్రమంగా ఉండేలా చూస్తుంది. మెటబాలిజాన్నీ, వ్యాధినిరోధక శక్తినీ పెంచుతుంది. ☐

# పెద్ద ఆస్తి ఒప్పందంగా చరిత్రకెక్కింది..



ఆస్తిపాస్తుల అమ్మకాలు, కొనుగోళ్ల విషయాల్లో పురుషులే ముందుంటారనుకుంటారు చాలామంది. వీటిపై వాళ్లకే పూర్తి అవగాహన ఉంటుందనుకుంటారు. కానీ ఈ భావన తప్పని రుజువు చేశారు ముంబయికి చెందిన ప్రతికా గుప్తా. ప్రముఖ ఫ్యాషనర్, ఇంటీరియర్ డిజైనర్ అయిన ఆమె. లక్షలు, కోట్లు కాదు.. ఏకంగా వందల కోట్లకుపైగా విలువ చేసే అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌ను కొనుగోలు చేసి వార్తల్లోకెక్కారు. ఆకాశాన్ని ముద్దాడేలా అతి ఎత్తైన భవన సముదాయాల్లో ఉన్న ఈ ఫ్లాట్ విలువ అక్షరాలా రూ.116.42 కోట్లు. గతేడాది చివర్లో జరిగిన ఈ డీల్.. ఆ ఏడాది దేశంలోనే అతిపెద్ద ఆస్తి ఒప్పందంగా చరిత్రకెక్కింది. ఇక ఈ ఏడాది తొలి వారంలో ఈ ఫ్లాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో.. దీని యజమానురాలు ప్రతికా పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. ఈ నేపథ్యంలో ప్రతిక గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం..

ఖరీదైన భవన సముదాయాల్ని, ఎత్తైన ఆకాశహర్మ్యాలను ఆశ్చర్యంగా అలా చూస్తుండిపోతాం. ఇలాంటివి కట్టాలన్నా, కొనాలన్నా ఓ రేంజ్ ఉండాలనుకుంటాం. అలాంటి ఎత్తైన భవన సముదాయాల్లోని ఓ ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసి వార్తల్లోకెక్కారు ప్రతిక.



**సముద్రపు అందాలతో కనువిందు ....**
ముంబయిలోని అతి ఎత్తైన భవన సముదాయాల్లో ఒకటి. జంట భవనాలైన ఇవి కింద పోడియం ద్వారా కలిసిపోయి ఉంటాయి. వీటిలో టవర్‌-ఎ కంటే టవర్‌-బి కాస్త ఎత్తైనది. సుమారు 260 మీటర్ల (853 అడుగులు) ఎత్తైన టవర్‌-బిలో మొత్తం 66 అంతస్థులుంటాయి. ఇందులోని ఫ్లాట్లను వ్యక్తిగత నివాస స్థలాలుగా ఉపయోగించుకుంటున్నారు. ఇక దాదాపు 255 మీటర్ల (839 అడుగులు) ఎత్తైన టవర్‌-ఎలో 52 అంతస్థులున్నాయి. దీన్ని హోటల్‌గా వినియోగించుకుంటున్నారు. ఇక ఈ రెండు భవనాల్ని కలిపి ఉంచే పోడియం విస్తీర్ణం 12,138 చదరపు అడుగులు. ఇందులో రెస్టరంట్లు, బాల్‌రూమ్స్.. వంటి సదుపాయాలతో పాటు 8 కారు పార్కింగ్ ప్రదేశాలు ఉన్నాయి. ఆకాశాన్ని ముద్దాడేలా ఉన్న ఈ ఎత్తైన భవంతులు.. పశ్చిమాన అరేబియా సముద్రానికి అభిముఖంగా ఉండడంతో.. సముద్రపు అందాలు అచ్చెరువొందిస్తున్నాయని చెప్పచ్చు.

**ఎందుకంత ఖరీదు ..** ఇక ఈ భవనాల్లోని హోటల్స్, నివాస స్థలాల్లోని విలాసవంతమైన సదుపాయాలు, స్విమ్మింగ్ పూల్స్. పడకగదేలే. ఇంటీరియర్స్. అక్కడుండే వారికి స్వర్గపు అనుభూతుల్ని పంచుతాయని చెప్పడం అతిశయోక్తి కాదు. ఇక రాత్రి పూట వెలుగుల్లో ఈ రెండు భవన సముదాయాల అందాలు మరింత రెట్టింపవుతాయట! ఇన్ని సదుపాయాలున్నాయి కాబట్టే ఈ భవనాల్లాగే వీటిలోని ఫ్లాట్ల ఖరీదు కూడా ఆకాశాన్ని తాకుతోంది. ఇంతటి ఖరీదైన, విలాసవంతమైన, అందమైన నివాస స్థలాన్ని గతేడాది రూ.116.42 కోట్లకు కొనుగోలు చేసి వార్తల్లోకెక్కారు ప్రతిక. దీంతో గతేడాది ఇది దేశంలోనే అతిపెద్ద ఆస్తి ఒప్పందంగా చరిత్రకెక్కింది. ఇక ఈ ఏడాది జనవరి 7న దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తైంది. ఇందుకు సుమారు రూ.5.82 కోట్లు వెచ్చించారు ప్రతిక. ఇలా ఒంటి చేత్తో ఇంతటి ఖరీదైన ఆస్తి ఒప్పందం చేయడంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆమె పేరు మార్మోగుతోంది.

**ఫ్యాషనర్.. ఇంటీరియర్ !.......**
వందల కోట్ల విలువ చేసే ఖరీదైన ఫ్లాట్ కొనుగోలు చేసి వార్తల్లోకెక్కిన ప్రతిక వృత్తిరీత్యా ఫ్యాషనర్. ఇంటీరియర్ డిజైనర్ 'నిఫ్ట్', పెర్ల్ అకాడమీ ఆఫ్ ఫ్యాషన్.. వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో ఫ్యాషన్ విద్యనభ్యసించిన ఆమె.. అంజుమన్ ఫ్యాషన్స్ లిమిటెడ్‌తో తన ఫ్యాషన్ కెరీర్ ప్రారంభించారు. 2009-2011 వరకు 'అంజు మెదీ' సంస్థలో డిజైనర్‌గా పనిచేశారు. ఇక 2017లో తన భరతనకుల్ అగర్వాల్‌తో కలిసి 'ప్రతిక నకుల్' పేరుతో ఫ్యాషన్ లేబుల్‌ని ప్రారంభించిన ఆమె.. స్వదేశీ, పాశ్చాత్య సంస్కృతులిన రంగరించి విభిన్న రకాల దుస్తుల్ని రూపొందించారు. ఈ క్రమంలో తనదైన ఫ్యాషన్ సెన్స్‌తో దేశవ్యాప్తంగా ఎంతోమంది ఫ్యాషన్ ప్రియుల మనసు దోచుకున్నారామె. ఎప్పటికైనా ఓ ఇంటీరియర్ బ్రాండ్‌ని ప్రారంభించాలనేది ప్రతిక చిరకాల కోరిక. దీన్ని 2022లో నెరవేర్చుకున్నారామె. ఈ క్రమంలోనే ఇంటీరియల్ డిజైనింగ్ సంస్థను ప్రారంభించిన ఈ బిజినెస్ ఉమన్. ఈ వేదికగా భారతీయ పాశ్చాత్య సంస్కృతుల్ని మేళవించి విభిన్న గృహాలంకరణ వస్తువుల్ని తయారుచేస్తున్నారు. ఇలా తన వ్యాపారాన్ని క్రమంగా విస్తరిస్తూ.. పలు దేశ, విదేశీ ఇంటీరియర్ బ్రాండ్స్‌తోనూ కలిసి పని చేస్తున్నారు ప్రతిక. ప్రస్తుతం ముంబయి, హైదరాబాద్‌లలో స్టోర్లు తెరిచి.. తన ఉత్పత్తుల్ని వినియోగదారులకు చేరువ చేస్తున్నారామె. గృహాలంకరణలో అతివల అభిరుచులు, ఊహలు, భావ వ్యక్తీకరణలకు ప్రాధాన్యమిస్తూ వస్తువులు తయారుచేస్తున్నాం. అని చెబుతోన్న ప్రతిక.. మహిళలు తలచుకుంటే ఏ రంగంలోనైనా రాణించచ్చని తన విజయంతో నిరూపిస్తున్నారు. ☐

# నీళ్లు చిందవిక !



చిన్నచిన్న గిన్నెలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేస్తాం. లేదంటే సింక్ చుట్టూ పేరుకుపోయి వికారంగా కనిపిస్తాయి. కడిగే పని తేలిగ్గానే అయిపోతుంది. కానీ.. చుట్టూ నీళ్లు చిందడం, దుస్తులు తడవటమే చిర్రాస్తుంది. ఆ బాధ నుంచి తప్పించేందుకు స్ప్లాష్ గార్డ్ బోర్డ్ వచ్చేసింది. దీన్ని సింక్‌కు అమర్చితే ఇక నీళ్లు చిందవు. నాణ్యమైన మెటీరియల్‌తో తయారై నందున ఎక్కువ కాలం మన్నుతుంది. ఇదెంత మెత్తగా ఉంటుందంటే అమర్చేటప్పుడు తీసి శుభ్రం చేసేటప్పుడు చేతులకు ఇబ్బంది ఉండదు. స్టీలు, చెక్క కాదు కనుక తుప్పుపట్టదు. అరిటాకు లాంటి ఈ సాధనం వంటింటి అందన్నీ పెంచుతుంది. ☐

# కలసి పని చేసుకోవాలి..

ఉద్యోగినులకు ఇంటి పనులకు బయటివి తోడై ఒత్తిడి పెరిగిపోతుంటుంది. ఇది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భాగస్వామితో విభేదాలకి దారితీస్తుంది. అలా కాకుండా ఉండాలంటే సానుకూలంగా మెలుగుతూ సమస్యలను పరిష్కరించుకోవాలి.



◆ పనులన్నీ చకాచకా చేసేయాలన్న తొందరమాని, సులువుగా చేసుకునే మార్గాలేంటో తెలుసుకోవాలి. వాటిని ఆచరణలో పెడితే త్వరగా అలసిపోరు. ఏదైనా ప్రాధాన్యతా క్రమంలో చేస్తే సరి.

◆ ఇంటి పట్టునుండే మహిళలు అన్ని పనులూ తామే చేసుకోవాలి అనుకుంటారు. అలాకాకుండా భర్తకి, పిల్లలకి కాస్త పనులు చెప్పండి. వారు నాకు చేతకాదు అంటే.. పనులన్నీ ఒక్కదాన్నే చేసుకోవడం కష్టం అవుతోందన్న విషయాన్ని విడమరచి చెప్పండి. వాళ్లూ అర్థం చేసుకుంటారు. మొదటిసారి కాస్త అటు ఇటుగా చేసినా క్రమంగా నేర్చుకుంటారు.

◆. ఆఫీసులో అలసిపోయి ఇంటికి వస్తే కాస్తయినా విశ్రాంతి దొరకాలి. ఎవరి పనులు వారు చేసుకోవడం అలవాటైతే..మీకు ఒత్తిడీ ఉండదు. ఇందుకోసం ఇంటిల్లిపాదికీ పని విభజన చేసేయండి తర్వాత ఎవరేం చేశారో పైపైన పరిశీలించుకుంటే సరి. ఏ పనిలోనూ ఎవరూ నిపుణులు కాదు. క్రమంగా అన్నీ వారే ఒంట పట్టించు కుంటారు. ☐

# పటికతో ప్రయోజనాలెన్నో..

అందరికీ తేలిగ్గా దొరికే పదార్థం పటిక, కానీ దీన్నెలా ఉపయోగించాలో చాలామందికి తెలియదు.

**నీటిని శుభ్రపరచటంలో....** వర్షం పడ్డప్పుడో లేదా ట్యాంక్‌లో నీళ్ల అడుగున ఉన్నప్పుడో నీళ్లు మురికిగా రంగు మారి ఇంట్లోకి వస్తుంటాయి.



అలాంటప్పుడు చిన్న పటిక ముక్కనొకదాన్ని నీళ్లున్న బకెట్‌లో వేసేనత సరి. అవి శుద్ధి అవుతాయి.

**దుర్వాసన తొలగలంటే...**
వంటగది గట్టు మీదమరకలు, జిడ్డు తొలగించాలన్నా బాత్‌రూమ్ వంటివి శుభ్రం చేయాలన్నా సరే, ఇది బాగా ఉపయోగపడుతుంది. ఓ జగ్గు వేడి నీళ్లల్లో చిన్న పటికను వేసి పది నిమిషాలు నానబెట్టాలి. ఆ తర్వాత వస్త్రాన్ని అందులో ముంచి మురికిగా ఉన్నచోట తుడిచేస్తే సరి. మరకలు పోయి, చక్కగా మెరుస్తుంది. ఫ్రిజ్ దుర్వాసన వస్తోంది? అయితే పటిక ముక్కను ఫ్రిజ్‌లో ఉంచండి. ఇది చెడు వాసనను తొలగిస్తుంది.

**వంటి నొప్పికీ...** ఒక్కోసారి పంటి నొప్పి వేధిస్తుంటుంది. ఆ బాధ వర్ణనాతీతం. మాట్లాడటానికీ ఇబ్బంది పడాల్సి వస్తుంది. అలాంటప్పుడు పటికను వేడి నీళ్లలో వేసి కరిగాక ఆ నీళ్లతో పుక్కిలించుకుంటే సరి. నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. చిగుళ్లలో రక్తస్రావం సమస్య ఉంటే. పటిక నీళ్లతో నోటిని శుభ్రపరచుకోండి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు సమస్యతీనరవతను తగ్గించటమే కాకుండా, నోటి దుర్వాసననూ అరికడతాయి. ☐

# ప్రశ్నలు కావు నైపుణ్యాలు ..

**పిల్లలు పుట్టినప్పటి నుంచీ పదాలు పలకడం దగ్గర్నుంచి ఎన్నెన్నో నేర్పిస్తుంటాం కదా! ఆ జాబితాలో వీటికీ చోటుందేమో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే..**

**పరిచయం..** హాయ్ చెప్పు నాన్న.. నీ పేరడుగుతున్నారు చెప్పు ఇలా ఎన్నిసార్లో కదిలిస్తేనో కానీ.. ఫోన్‌లోంచి తలెత్తడం లేదు ఈ తరం గడుగ్గాయులు. మరి ఒకప్పుడు? చక్కగా నమస్తే అని వాళ్లే పలకరించేలా చేసేవారు పెద్దవాళ్లు. ఈ తరహాలో పరిచయం చేసుకునేలా తర్ఫీదు ఇవ్వండి. చిరునవ్వుతో, ముఖంలోకి చూస్తూ మాట్లాడతారు కదా.. ఎదుటివారి హావభావాలను అంచనా వేయడం, కలిసిపోవడం వంటి లక్షణాలు అలవడతాయి.



**ప్రశ్నించనీయండి...** అబ్బబ్బా కాసేపు నోరు మూస్తా' ప్రశ్నల వర్షం కురిపించడం ప్రారంభించగానే మన నోట్లోంచి ఈ మాట వచ్చేస్తుంది. నిజానికి ఇవి ప్రశ్నలు కాదు. నేర్చుకోవడంలో భాగం. వాళ్లు ఏమీ అడగకుండా ఉంటేనే కంగారుపడాలి. ప్రశ్నిస్తేనే.. వినడమూ తెలుస్తుంది. కాబట్టి కసురుకోవద్దు ప్రోత్సహించండి.

**ముగింపు కాదు..** పిల్లలతో ఏదైనా నచ్చనిది చేయించండి. మొక్కుబడిగా చేసేస్తారు. మనమై ఏదో ఒకటిలే. చేశారుగా అని ఊరుకుంటాం కానీ అది మంచిది కాదు. సరిగ్గా, పొందికగా పూర్తిచేయడం అలవాటు చేయండి. మంచి వ్యక్తిత్వం అలవడేది ఇక్కడే. లేదంటే తప్పించుకునే మార్గాల వైపే ముగ్గు చూపుతారు.

**పడేయొద్దు..** పిల్లలు ఏదైనా పాడు చేస్తే ముందు మనకే విసుగొస్తుంది. వెంటనే దానినన పక్కన పడేస్తాం. మరి మన చిన్నప్పుడు దాన్ని బాగు చేసుకొనేలా వాడుకున్నాం. అదే నేర్పించండి. అడిగారనో, స్థోమత ఉందనో కొత్తవి తెచ్చిపెడుతూ వెళ్లొద్దు. ఉననవాటినే బాగు చేసుకొని వాడటం నేర్పండి వస్తువుల విలువ అర్థమవుతుంది. ☐


# ముఖాన్ని ఇలా శుభ్రం చేసుకోవాలి..



**చలికాలంలో అందాన్ని సంరక్షించుకోవడమంటే అంత సులభం కాదు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, చక్కటి ఆహార నియమాలు పాటించినా.. చర్మం పొడిబారిపోవడంతో పాటు ఇతర చర్మ సమస్యలు సైతం తలెత్తుతుంటాయి. అయితే వీటనినంటికీ మనకు తెలియకుండా చేసే కొన్ని పొరపాట్లే కారణం అంటున్నారు సౌందర్య నిపుణులు.**
ముఖ్యంగా ముఖాన్ని శుభ్రం చేసుకునే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంవల్లే అక్కడి చర్మ ఆరోగ్యం దెబ్బతిని అంద విహీనంగా మార్చుతుందంటున్నారు. అదే ముఖం కడుక్కునే క్రమంలో కొన్ని చిన్నపాటి చిట్కాలు పాటిస్తే చర్మ ఆరోగ్యంతో పాటు ఇటు అందమూ ఇనుమడిస్తుందంటున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం..

**'నురగ'కు బదులు అవి ..** ముఖాన్ని, శరీరాన్ని శుభ్రం చేసుకోవడానికి ప్రస్తుతం వివిధ రకాల ఫేస్‌వాష్‌లు, బాడీ వాష్‌లు అందుబాటులో ఉన్నాయి. ఫోమ్ (నురగ) ఆధారిత వాష్‌లూ లభిస్తున్నాయి. అయితే ఇలాంటివి చలికాలంలో ఉపయోగించడం వల్ల చర్మం మరింత పొడిబారిపోతుందంటున్నారు నిపుణులు. అందుకే ఫోమ్‌కి బదులు జెంటిల్, క్రీమ్ క్లెన్సర్లు.. వంటివి ఉపయోగిస్తే చర్మానినన తేమగా, మృదువుగా ఉచంఉకోవచ్చని చెబుతున్నారు.

**డబుల్ క్లెన్సింగ్ వద్దే వద్దు.....** కాలమేదైనా చాలామందికి పదే పదే ముఖం కడుక్కోవడం అలవాటు. ఈ క్రమంలోనే కొంతమంది డబుల్ క్లెన్సింగ్ పద్ధతిని పాటిస్తుంటారు. అంటే.. ఒకేసారి రెండుసార్లు ముఖం శుభ్రం చేసుకోవడం అన్నమాట! ఇందులో భాగంగా తొలుత చర్మంపై ఉన్న జిడ్డును తొలగించుకోవడానికి ఆయిల్ ఆధారిత క్లెన్సర్‌తో ముఖం కడుక్కోవడం, ఆపై నీటి ఆధారిత క్లెన్సర్‌తో చర్మంపై ఉండే చెమట, ఇతర మలినాల్ని తొలగించడం, నిజానికి దీనివల్ల చర్మం మరింతగా పొడిబారిపోతుందంటున్నారునిపుణులు. అంతేకాదు.. మేకప్ ఉపయోగించకుండా, మొటిమలు జిడ్డుదనం.. వంటి సమస్యలేవీ లేనివారు ఈ తరహా పద్ధతికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదంటున్నారు. ఇక మిగతా వారు కూడా తమ చర్మతత్వాన్ని బట్టి సరైన ఫేస్‌వాష్‌ని ఎంచుకొని, నిపుణుల సలహా మేరకు నిర్ణీత వ్యవధుల్లో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం అన్ని విధాలా ఉత్తమం.



**అతి అనర్థమే...** ముఖంపై పేరుకున్న మృతకణాల్ని తొలగించుకునే క్రమంలో 'ఎక్స్‌ఫోలియేషన్' ప్రక్రియను పాటించడం మనకు తెలిసిందే! అయితే ముఖం మరింత మృదువుగా మారాలన్న ఉద్దేశంతో ఈ పద్ధతిని ఎక్కువసార్లు పాటించినా చర్మ ఆరోగ్యం దెబ్బతింటుందంటున్నారు నిపుణులు. మరీ ముఖ్యంగా చలికాలంలో ఈ ప్రక్రియ మితిమీరితే మృతకణాలు తలగిపోవడం అటుంచితే.. చర్మం ఎక్కువగా పొడిబారిపోతుంది. కాబట్టి వారానికి రెండుసార్లు, అదీ ఇంట్లో తయారుచేసిన స్క్రబ్‌తో రాత్రి పడుకునే ముందు ముఖాన్ని మర్దన చేసుకుంటే ఫలితం ఉంటుందంటున్నారు.

**ఇవి కూడా !.....** ✱. ముఖం శుభ్రం చేసుకోవడానికి వేడి నీళ్లు కాకుండా.. చల్లటి నీళ్లు, గోరువెచ్చటి నీళ్లు వాడితే చర్మం పొడిబారిపోకుండా జాగ్రత్తపడచ్చు.

✱ మేకప్‌ను తొలగించుకోవడానికి మిసెల్లార్ వాటర్‌ని ఉపయోగించడం మనకు తెలిసిందే. అయితే చలికాలంలో రోజుకొక్కసారైనా వీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం వల్ల చర్మం పొడిబారకుండా చక్కగా శుభ్రపడుతుంది. ముఖ్యంగా ఉదయం లేవగానే, జిమ్ నుంచి వచ్చాక.. ఇలా పలు సందర్భాల్లో చర్మం అలసటను దూరం చేసి ముఖాన్ని మెరిపిస్తుంది.

వీటిలో పాటు చర్మం పొడిబారకుండా చేసి మృదువుగా ఉండడంలో 'సి', 'డి', విటమిన్ల పాత్ర కీలకం. కాబట్టి ఆయా విటమిన్లు పుషనకలంగా లభించే ఆహారంతో పాటు.. అతనయవసరమైతే నిపుణుల సలహా మేరకు వీటిని సప్లిమెంట్లరూపంలోనూ తీసుకోవచ్చు. ☐

# అవధుల్లేని ఆనందం..



పరిష్వంగం అంటే కౌగిలింత. ఇది ఆత్మీయతను వ్యక్తం చేసుకునే సూచిక. అందులోని మధురిమ ఒక తీపిగుర్తుగా మిగిలిపోతుంది. ఆప్తులైనవారు. ఎడబాటు తర్వాత కలిసినప్పుడు చేసుకునే పరిష్వంగం వర్ణించనలవికానిది. ఆ కౌగిలింతలో తమ మధ్య అనురాగం మినహా దేనికీ చోటు లేదన్నట్లు ఉంటుంది. పరిష్వంగం ఆత్మీయతను తెలియజేయడమే కాదు. ధైర్యాన్నీ, స్థైర్యాన్నీ ఇస్తుంది. పెద్దలు లేదా గురువు స్థాయిలో ఉన్న వ్యక్తి ప్రత్యేక సందర్భంలో దగ్గరకు తీసుకుంటే. అది జీవితంలో మర్చిపోలేని మధురమైన అనుభూతిగా నిలుస్తుంది.

మనకు నచ్చిన, మనం మెచ్చిన వ్యక్తిని ఆలింగనం చేసుకుని ఆత్మీయతను చాటుతాం. ఆ కౌగిలింతలో తెలియని తియ్యదనం, దగ్గరితనం కనిపిస్తాయి. అందులో సాంత్వన, ఓదార్పు ఉంటాయి. రామాయణంలో హనుమ, సీత జాడ తెలుసుకుని, ఆమె నుంచి చూడామణి గుర్తుగా తీసుకుని.. శ్రీరాముడి వద్దకు వచ్చాడు. అప్పుడు హనుమతో రామచంద్రుడు నువ్వు చేసిన ఈ సాయానికి నేనేం ఇవ్వగలను? అంటూ గాఢంగా ఆలింగనం చేసుకున్నాడు.రాముని కౌగిలింతతో ఆ పరమ భక్తుడి ఆనందానికి అవధులు లేకపోయాయి. హనుమకు తన ప్రభువు పరిష్వంగం కంటే కావలసింది ఏముంది. ☐

ఆధ్యాత్మికం

# మిరియాల ఘాటే వేరయా !

**రోజూ తాగే చాయ్‌లో కాస్తంత మిరియాల పొడి వేశామంటే. కొంచెం తియ్యగా,** కొంచెం ఘాటుగా భలే ఉంటుంది. కాయలీఫ్లవర్ కూరలో అర చెంచా పెప్పర్ చల్లామంటే. ఆ రుచికి రెండు ముద్దలు ఎక్కువ తినేస్తాం. పొంగలి, దద్ధోదనం లాంటివి అంత టేస్టీగా ఉంటాయంటే అదంతా మిరియాల చలవే. చాలా వంటకాల్లో పెప్పర్. పెద్దక్కయ్య పాత్ర ధరించేసి బ్రహ్మాండమైన రుచి తెప్పిస్తుంది. ఇక ఆరోగ్యం చేకూర్చడంలో అయితే.. మనల్ని ఎప్పుడూ కనిపెట్టుకుని ఉండే అమ్మలా అనిపిస్తుంది. ఇంతకీ మిరియాల వల్ల ఎన్నెన్ని లాభాలున్నాయో తెలుసా.. జలుబు, దగ్గుల నుంచి తక్షణ ఉపశమనం కలుగుతుంది. హానిచేసే సూక్ష్మ క్రిములను నశింపచేసి, మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తాయి. ఇవి పదార్థాలకు ప్రత్యేక వాసన, రుచి ఇస్తాయి. ఆకలి పెంచుతాయి. రక్తంలో చక్కర స్థాయిని, కొలెస్ట్రాల్ లెవెల్‌ని తగ్గిస్తాయి. ఎలర్జీలు, క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడతాయి. పోషకాలను గ్రహించడంలో తోడ్పడతాయి. చర్మ, పేగులు ఆరోగ్యంగా ఉంటాయి. మెదడు పనితీరు చురుగ్గా ఉంటుంది. రోజంతా ఉల్లాసంగా, హుషారుగా ఉంటుంది. వీటిలోట్ల ఉండే యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు నొప్పి, వాపు వంటి ఇబ్బందులను నివారిస్తాయి. నిజంగా ఔషధమే కదూ! ఇంత మేలు చేసే మిరియాలను ఏదో రూపంలో తరచూ తిందాం. ☐





## ఈతరం బ్యాటర్లలో వాళ్లిద్దరే భేష్!

### ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్

**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ, మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీలపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్ ప్రశంసలు కురిపించాడు. ఈ తరం ఆటగాళ్లలో ఈ ఇద్దరూ ఉత్తమ బ్యాటర్లని కొనియాడారు. వారు సాధించిన ఘనతలే ఈ విషయాన్ని తెలియజేస్తాయన్నాడు. భారత్‌వర్సెస్ ఇంగ్లండ్‌మధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లకు కోహ్లీ దూరం అయ్యాడు. తొలిటెస్ట్‌లో ఇంగ్లండ్ విజయం సాధించగా రెండో టెస్ట్‌లోభారత్ గెలిచింది. మూడోట ఎస్ట్‌ఫిబ్రవరి 15నుంచి రాజ్‌కోట్ వేదికగా జరగనుంది. ఈ క్రమంలో జోరూట్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. టెస్ట్‌సిరీస్‌లోభారత్ కూడా దూకుడుగా ఉంది. కోహ్లీ జట్టులో లేకపోయినా టీమిండియా బలంగానే ఉంది. ఈతరం క్రికెటర్‌లలోకోహ్లీ, రోహిత్ ఉత్తమ ప్లేయర్లు. అందులో ఎలాంటి సందేహంలేదు. వారు సాధించిన ఘనతలే వీటిని సూచిస్తాయన్నాడు. సీనియర్ ఆటగాళ్లయిన ఈ ఇద్దరూ మిగిలినవారికి స్ఫూర్తినిస్తారన్నాడు. భారీ స్కోర్లుచేయకుండా ఆపేందుకు మావ్యూహాలుంటాయని, త్వరగా ఔట్‌చేస్తేనే దాదాపు మాకు మ్యాచ్‌పై పట్టు ఉంటుందని, ఒక్కోసారి వాళ్లిద్దరూ క్రీజులో ఉంటే ఆపడం చాలాకష్టమేనని జోరూట్‌చెప్పాడు. ఇక మూడో టెస్ట్‌తోపాటు నాలుగోటెస్ట్‌కు కూడా కోహ్లీ దూరంగా ఉంటాడన్నది తెలిసిందే. రెండో బిడ్డకు తండ్రి అవుతున్నందున కోహ్లీ తన కుటుంబంతో గడపాలనే నిర్ణయించుకున్నాడు.

## ఇంగ్లండ్ సిరీస్‌లో అయ్యర్‌కు గడ్డుకాలం!



**ముంబయి:** భారత జట్టు స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ కెరీర్‌లో గడ్డుకాలం ఎదుర్కొంటున్నాడు. పునరాగమనం తర్వాత ఆసియాకప్‌లో చెలరేగిన అయ్యర్ టెస్టుల్లో మాత్రం అదేజోరుచూపలేకపోతున్నాడు. స్పిన్ స్పెషలిస్టుగా ముద్రపడిన ఈ యంగ్‌స్టర్ వరుసగా నాలుగు టెస్టుల్లో కనీసం ఒక్క అర్ధసెంచరీకూడా కొట్టలేకపోయాడు. దాంతో ఇంగ్లండ్‌తో చివరిమూడు టెస్టుల్లో ఆతడిపై వేటు పడనుంది. వన్డేల్లో దంచి కొడుతున్న అయ్యర్ టెస్టుల్లో మాత్రం తేలిపోతున్నాడు. దక్షిణాఫ్రికా పర్యటన వైఫల్యాన్ని ఇంగ్లండ్ సిరీస్‌లోనూ కొనసాగిస్తూ నిరాశపరుస్తున్నాడు. అ్యర్ ఇప్పటివరకూ ఎనిమిది ఇన్నింగ్స్‌లో వరుసగా 31,6,0,4 నాటౌట్‌గా నిలిచాడు. 35,12,27,29రన్స్ సాధించాడు. దాంతో ఆతడిపై వేటు వేయాలనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంగ్లండ్‌తో రెండు టెస్టులు ముగియడంతో ఇతర మూడు టెస్టులకు బిసిసిఐ ప్రకటించిన స్కాడ్‌లో అయనయర్‌స్థానంలో ఎవరిని ఎంపికచేస్తారో చూడాలి. కోహ్లీ సిరీస్‌మొత్తం దూరం అవుతాడన్న వార్తల్లో రజత్‌పటీదార్‌కు మరొక మ్యాచ్ ఆడేఛాన్స్ ఉంది. గాయం కారణంగా దూరం అయిన కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజాలు ఫిట్‌నెస్‌సాధిస్తే భారత్‌కు బ్యాటింగ్ కష్టాలు తప్పినట్లే. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్‌లు చెరొక మ్యాచ్‌గెలిచాయి. కీలకమైన మూడో టెస్టు రాజ్‌కోట్‌లో ఈనెల 15వ తేదీ జరుగుతుంది.



## బుమ్రా,ఆండర్సన్‌లు అద్భుత పేసర్లు!

**న్యూఢిల్లీ:** ఇండియన్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఒక అసాధారణ క్రికెటర్ అని రెండో టెస్టులో భారత్; ఇంగ్లండ్‌ప్రధానపేసర్లు ఇద్దరూ చెలరేగిపోఎయారని ఆసీస్ మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ పేర్కొన్నాడు. బ్యాటింగ్ పిచ్‌పై పేసర్లకు పెద్దగా సహకారం లేనిపరిస్థితుల్లోను 14 వికెట్లు తీయడం ఆశ్చర్యమేనన్నాడు. బుమ్రాగురించి ప్రత్యేకించి చెప్పడానికి మాటలు రావడంలేదని, అతడొక అసాధారణ బౌలర్ అన్నాడు. కేవలం పేస్ బౌలింగ్‌లోనే తన నైపుణ్యం కనిపించడం కాకుంబా బంతిని స్వింగ్‌చేయడంలో దిట్ట అన్నాడు. స్పిన్‌పిచ్‌పైనా రివర్స్ స్వింగ్ రాబట్టి వికెట్లు తీసాడని క్లార్క్ చెప్పాడు. పేస్‌బౌలర్లలో ఒకవయసు వచ్చాక పేస్ తగ్గుతుందని, అలాగే బౌలింగ్ వేసే సామర్థ్యం కూడా కుంటుపడుతుందని, కానీ 41 ఏళ్ల ఆండర్సన్‌మాత్రం ఇప్పటికీ ఉత్సాహంగా బంతులను సంధించడం అభినందనీయం అన్నాడు.

రెండో టెస్టులో దాదాపు 35 ఓవర్లు బౌలింగ్ వేసాడని, ఆతడి కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలను చవిచూసాడన్నాడు. గాయాలబారిన పడినా ఆండర్సన్ బౌలింగ్ దూకుడు ఏమాత్రతం తగ్గలేదని,అ ందుకే ఆతడు ఎంతకాలం ఆడాలనిభావిస్తాడో అప్పటివరకూ కొనసాగాలని ఇంగ్లండ్ తరపునచాలా రికార్డులు సాధించాడని మైకెల్ క్లార్క్ అన్నాడు. బెన్‌స్టోక్స్, బ్రెండన్ మెక్‌కల్లమ్‌కూడా సీనియర్ బౌలర్లకు స్వేచ్ఛనీయాలని సూచించాడు.

## ఐపిఎల్‌కు స్నేహితుడి బ్యాట్‌తో ధోనీ ప్రాక్టీస్




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2024కోసం ఎంఎస్‌ధోనీ సిద్ధం అవుతున్నాడు. ప్రస్తుతం ఆతడు నెట్‌ప్రాక్టీస్‌లో ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత కేవలం ఐపిఎల్‌కే పరిమితమైన సంగతి తెలిసిందే. కెప్టెన్‌కూల్‌మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని ఇటీవలే కోలుకున్నాడు. ఇపుడు సాధన ప్రారంభించాడు. ప్రైమ్ స్పోర్ట్స్ అనే స్టిక్కర్ ఉన్న బ్యాట్‌తో ధోనీ నెట్స్ లోప్రాక్టీస్‌చేస్తున్నాడు. దీనితో అభిమానులు ఆకంపెనీ గురించి వెతికే పనిలో పడానడరు. తన చిన్ననాటి స్నేహితుడు పరమ్‌జిత్‌సింగ్‌కు చెందిన స్పోర్ట్స్ షాప్‌ను ధోనీ ప్రమోట్‌చేస్తున్నట్లు తేలింది. కెరీర్‌ప్రారంభంలో ఆతడికి తన స్నేహితులు ఎంతగానో సహకరించారు. తరచూ వారిగురించి ధోనీ చెపుతూ ధోనీ చెపుతుండేవాడు. ఇటీవల చాలాసమయం స్నేహితులతోనే గడిపిన ఫోటోలను షేర్‌చేసుకున్నాడు. 2016లోఒ ధోనీపై వచ్చిన సినిమాలోనూ వారి స్నేహబంధానిన చక్కగాచూపించారు. గత ఏడాది సీఎస్కేను విజయపథంలో నడిపించిన దోనీ మళ్లీఛాంపియన్‌గా నిలపాలనే లక్ష్యంతో బరిలోకి వస్తున్నాడు.

## ఇండియన్ వెల్స్‌కోసం టెన్నిస్‌స్టార్లు పోటీ!



**కాలిఫోర్నియా:** స్టార్ టెన్నిస్ ఆటగాళ్లు నొవాక్ జకోవిచ్, రఫెల్ నాదల్‌లు ఒక మెగా టోర్నీకి సిద్ధం అవుతున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్‌లో టైటిల్‌పోరుకు ముందే ఇంటిదారిపట్టిన ఈ ఇద్దరూ ఇండియన్ వెల్స్ మాస్టర్ టోర్నమెంట్‌లో బరిలోకిదిగుతున్నారు. ఆస్ట్రేలియా ఓపెన్ విజేత జన్నిక్ సిన్నర్;యువకెరటం కార్లోస్ అలనకరాజ్‌లు వీరికి గట్టిపోటీ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. మహిళల విభాగంలో ఆసీస్ ఓపెన్ ఛాంపియన్ అరినా సబలెంక, ఇగా స్వియాటెక్‌లు ఫేవరేట్లుగాపోటీ పడుతున్నారు. ఇండియన్ వెల్స్ టోర్నీ మార్చి 3నుంచి 17వ తేదీవరకూ కాలిఫోర్నియాలో జరుగుతుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో చెలరేగుతాడనుకున్న నాదల్‌గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే వైదొలిగాడు. ప్రస్తుతం స్వదేశంలో కోలుకుంటున్న ఆతడు మళ్లీ రాకెట్ పట్టనున్నాడు. దోహాలో ఫిబ్రవరి 19న జరిగే ఏటిపి 250 టోర్నీలో నాదల్ ఆడనున్నాడు. మరోవైపు ఇటలీ యువకెరటం జన్నిక్ సిన్నర్‌చేతిలో సెమిఫైనల్‌లో కంగుతిన్న జకో విజయంతో టోర్నీని అరంభించాలన్న కసితో ఉన్నాడు. ఇండియన్ వెల్స్‌లో జకొటవిచ్‌కు మంచి రికార్డు ఉంది. ఆతడు ఆరుసార్లు ఛాంపియన్‌గా నిలిచాడు. అయితే సిన్నర్, అలనకరాజ్‌లు బరిలోకి దిగుతుండటంతో ఈసారి టైటిల్ ఎవరు సాధిస్తారన్న ప్రశ్న నడుస్తోంది.

## టి20ప్రపంచకప్‌కు ఆరోన్‌ఫిచ్ టీమ్ ఎలెవెన్ ఇదే!



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌కోసం వెస్టిండీస్, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. జూన్‌ఒకటవ తేదీనుంచి ఈ మెగాటోర్నీ ఆరంభం అవుతోంది. అయితే ఈక్రికెట్ మహాసంగ్రామానికి ఇంకా నాలుగునెలల వ్యవధి ఉన్నప్పటికీ మాజీక్రికెటర్లు అంచనాలు, అభిప్రాయలు ఇప్పటినుంచే మొదలెట్టేసారు. తాజాగా ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ టి20 ప్రపంచకప్‌కు తమ జట్టు ప్లేయింగ్ ఎలెవెన్‌ను ఎంపికచేసారు. పొట్టి వరల్డ్‌కప్‌లో భాగం అయ్యే ఆసీస్ ప్లేయింగ్ ఎలవెన్‌లో ఓపెనర్లుగా డేవిడ్‌వార్నర్, ట్రావిస్ హెడ్‌ను ఎంపికచేసిన ఫించ్ స్టార్ ఆటగాడు స్టీవ్‌స్మిత్‌కు తుదిజట్టులో చోటివ్వలేదు. ఫస్ట్ సెకెండ్ డైన్‌లో మిచెల్‌మార్ష్,గ్లెన్ మాక్స్‌వెల్‌కు చోటిచారు. పిచ్‌పరిస్థితులను బట్టి మార్కస్ స్టొయినిస్, మాత్యూ షార్ట్‌లో ఒకరికి ఛాన్స్ ఇవ్వాలని ఫించ్ అన్నాడు. వికెట్‌కీపర్‌గా జోష్ ఇంగ్లీష్ ఫినిషర్‌గా యువ ఆటగాడు టిమ్‌డేవిడ్‌కు చెఓటిచ్చాడు. ఇక పేసర్ల కోఎటాలో పాట్ కమిన్స్, మిచెల్‌స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్‌లకు చోటు దక్కింది. స్పెషలిస్టు స్పిన్నర్ల కోటాలో ఆడమ్ జంపా ఒక్కడికే చోటు దక్కింది.

## 100 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి అదానీ

**ముంబై, ఫిబ్రవరి 8:** అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ మళ్లీ 100 బిలియన్ డాలర్ల సంపద కలిగిన ధనవంతుల జాబితాలో చేరారు. గతేడాది హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత ఆయన సంపద భారీగా కుంగిన విషయం విదితమే. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ జాబితాలో 101 బిలియన్ డాలర్లతో ప్రస్తుతం 12వ స్థానంలో కొనసాగుతున్నారు. గతవారం అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పుంజుకున్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 130 శాతం వరకు లాభపడింది. ఈ వారంలోనూ ఆ ర్యాలీ కొనసాగుతోంది. 2022లో 150 బిలియన్ డాలర్ల వద్ద గౌతమ్ అదానీ సంపద గరిష్టస్థాయికి చేరుకుంది. అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి. ఆయన సంపద దాదాపు 37.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల జాబితాలో తొలి 25 మందిలో స్థానం కోల్పోయారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన అదానీ గ్రూప్ ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడం



కోసం పలు చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను ముందస్తుగానే చెల్లించింది. కొత్తగా నిధులను సమీకరించుకుంది. మరోవైపు తమ దర్యాప్తులో హిండెన్‌బర్గ్ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లభించలేదని సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ తేల్చింది. మరోవైపు ఇదే విషయంపై దృష్టిపెట్టిన సెబి 22 అంశాల్లో దర్యాప్తు పూర్తిచేసింది., మరో రెండు అంశాలపై విచారణకు ఆదేశించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు నిరాకరించింది. సెబి దర్యాప్తుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ అదనపు చర్యలు అవసరం లేదని తేల్చి చెప్పింది. ఈ పరిణామాలతో షేర్లు భారీగా పుంజుకున్నాయి.

## వడ్డీరేట్లు యధాతథం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) రెపోరేట్లను 6.5శాతం వద్ద యధాతథంగా ఉంచింది. ఈ సారి కూడా వడ్డీ రేట్లు యధాతథంగా ఉంటాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వివరించారు. రెపో రేటును యధాతథంగా ఉంచడం ఇది వరుసగా ఐదోసారి. అందురూ ఊహించినట్లు ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ ఫిబ్రవరి 6 నుంచి సమావేశాలు నిర్వహించింది. ఈ సమావేశాలు ఫిబ్రవరి 8న ముగిసాయి. సమావేశ వివరాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాకు వివరించారు. చివరిగా రెపో రేటును ఫిబ్రవరి 2023లో పెంచారు. 6.25 నుంచి 6.5శాతానికి పెంచారు. 'సకాలంలో, స్థిరమైన పద్ధతి



లో ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తగ్గించాలనే మా నిబద్ధతను మేము పునరుద్ఘాటిస్తున్నాము' అని ఆర్‌బిఐ గవర్నర్ చెప్పారు. రెపోరేటు అనేది బ్యాంకులకు ఆర్‌బిఐ స్వల్పకాలిక నిధులను ఇచ్చే రేటు. దీనిపై ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటుంది. రిటైల్ ద్రవ్యోల్బణం ఇప్పటికీ మధ్యకాలిక లక్ష్యం 4 శాతం కంటే ఎక్కువగా ఉన్నందున ఎంపిసి రేటు నిర్ణయంలో ఆశ్చర్యం లేదని శక్తికాంత దాస్ అన్నారు. భారతదేశ ప్రధాన రిటైల్ ద్రవ్యోల్బణం డిసెంబరులో నాలుగు నెలల గరిష్టస్థాయి 5.69 శాతానికి చేరుకుందని చెప్పారు. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్, ఒక ప్రైవేట్ టెలివిజన్ ఛానెల్‌తో ఇంటరాక్షన్ సందర్భంగా, రేటు తగ్గింపు తక్షణ పరిశీలనలో లేదని తెలిపారు. 'ఈ సమయంలో, రేటు తగ్గింపు అంశం మా టేబుల్‌పై లేదు, అది చర్చలో కూడా లేదు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తీసుకురావడానికి, ద్రవ్యోల్బణాన్ని చురుకుగా కొనసాగించడమే మా దృష్టి అని గవర్నర్ పేర్కొన్నారు.

## మ్యాన్‌కైండ్ ఫార్మా షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 8:** మ్యాన్‌కైండ్ ఫార్మాకు సంబంధించి ఫిబ్రవరి 8న 24 బ్లాక్ డీల్స్‌లో దాదాపు 6.49 మిలియన్ షేర్లు అంటే 1.62శాతం వాటా మారిందని ఒక నివేదిక వెల్లడించింది. డీల్‌కు సంబంధించిన కొనుగోలు దారులు ఎవరు అనేది తెలియరాలేదు. మ్యాన్‌కైండ్ ఫార్మా ప్రమోటర్లు శీతల్ అరోరా, అర్జున్ జునేజా, పూజ జునేజా కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ అవసరాలకు అనుగుణంగా కంపెనీలో 1.62శాతం వాటాను విక్రయించాలని నిర్ణయించుకున్నట్లు మనీకంట్రోల్ తెలిపింది. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి




నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని లిస్టెడ్ సంస్థలు కనీసం 25శాతం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ ఉండేలా చూసుకోవాలి. ఈ బ్లాక్ డీల్‌లో ఒక్కో షేరుకు రూ.2,050ఫ్లోర్‌ధరతో దాదాపు రూ.1,330 కోట్లకు విక్రయించినట్లు తెలుస్తోంది. కోటాక్ మహీంద్రా కేపిటల్, ఐఐఎఫ్ఎల్ కేపిటల్ ఈ ఒప్పందంలో సలహాదారులుగా వ్యవహరించాయి. గత ఆరు నెలల్లో మ్యాన్‌కైండ్ ఫార్మా స్టాక్ దాదాపు 20శాతం పెరిగింది. ఫిబ్రవరి 7 నాటికి మొత్తం ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ షేర్ హోల్డింగ్ కంపెనీ మొత్తం పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ కేపిటల్‌లో 76.5శాతంగా ఉంది. విక్రయం పూర్తయిన తర్వాత, రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం కంపెనీలో మొత్తం ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ షేర్ హోల్డింగ్ ఇప్పుడు 74.88 శాతానికి తగ్గింది. ప్రస్తుతానికి శీతల్ అరోరా కంపెనీలో 5.27శాతం వాటాను కలిగి ఉండగా, అర్జున్‌కు 2.64శాతం, పూజ జునేజాకు 3.45 శాతం వాటాలున్నాయి.

## డిజిటల్ చెల్లింపుల ధ్రువీకరణకు కొత్త వ్యవస్థ: ఆర్‌బిఐ

**ముంబై, ఫిబ్రవరి 8:** ఏదైనా ఆన్‌లైన్ లావాదేవీ చేసినప్పుడు ఆ పేమెంట్‌ను ధ్రువీకరించడానికి ఒటిపిని వినియోగిస్తుంటాం. దాదాపు అన్నిబ్యాంకులూ ఈవిధానాన్నే అనుసరిస్తున్నాయి. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా త్వరలో డిజిటల్ చెల్లింపుల ధ్రువీకరణకు మరో కొత్త మెకానిజాన్ని అందుబాటులోకి తేనుంది. డిజిటల్ చెల్లింపుల విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, ఈ తరహా చెల్లింపులకు మరింత భద్రత కల్పించే ఉద్దేశంతో ఈవిధానాన్ని తీసుకు రానున్నారు. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ ఈ విషయాన్ని తెలియచేశారు. డిజిటల్ చెల్లింపులకు కొన్నేళ్లుగా ఆర్‌బిఐ ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యంగా ఈ తరహా లావాదేవీల భద్రత కోసం అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్‌అథంటికేషన్‌ను బ్యాంకులకు సూచించింది. దీంతో చాలా వరకు బ్యాంకులు ఒటిపి ఆధారిత విధానాన్ని అనుసరిస్తున్నాయి. అయితే సాంకేతికతవృద్ధి చెందుతున్న వేళ పలు ప్రత్యామ్నాయ విధానాలు అందుబాటులోకి వచ్చాయని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపులకు మరింత భద్రత తీసుకొచ్చేందుకు గానూ విధిగా అనుసరించేలా కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొస్తామని చెప్పారు. దీనికి సంబంధించి విడిగా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. డిజిటల్ లావాదేవీలు జరపడానికి ఒటిపికి ప్రత్యామ్నాయ విధానాలను సూచించొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సెన్సెక్స్, నిఫ్టీలకు ఆర్‌బిఐ ఎఫెక్ట్..

### వడ్డీరేట్లపై ఆర్‌బిఐ వ్యాఖ్యలే మూలం

**ముంబై, ఫిబ్రవరి 8:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరపతి విధాన నిర్ణయాల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఊహించినట్లుగానే మరోసారి వడ్డీరేట్లను ఉంచినప్పటికీ, ద్రవ్యోల్బణం విషయంలో గవర్నర్ శక్తికాంత దాస్ చేసిన వ్యాఖ్యలు ఇన్వెస్టర్లను మెప్పించలేదు. ఆర్‌బిఐ నిర్దేశించుకున్న లక్ష్యమైన 4శాతంపైన ద్రవ్యోల్బణం ఉందని చెబుతూనే, వడ్డీరేట్ల తగ్గింపు ఇప్పట్లో ఉండబోదన్న సంకేతాలిచ్చారు. దీంతో బ్యాంకు, ఆటో షేర్ల అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. చివరికి సెన్సెక్స్ 723.57పాయింట్ల నష్టంతో 71,428.43 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 212.55 పాయింట్లు క్షీణించి 21,717.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగి సాయి. ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.95 రూపాయలుగా ఉంది.

## ఎడ్‌టెక్ కంపెనీకి లా ట్రిబ్యునల్ నోటీసులు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఫ్రాన్స్ కంపెనీ పిటీషన్ దాఖలు చేయడంతో బైజూస్ సంస్థ తాజాగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ (ఎన్‌సిఎల్‌టి) నోటీసులు అందుకుంది. ఫ్రాన్స్‌కు చెందిన టెలీపెర్ఫార్మెన్స్ బిజినెస్ సర్వీసెస్ పిటీషన్ వేయడంతో బైజూస్‌కు నేషనల్ కంపెనీ లాట్రిబ్యునల్ నోటీసులు ఇష్యూ చేసింది. బైజూస్ ఎడ్‌టెక్ కంపెనీ రూ.4 కోట్లు అప్పు పడిందని, దాన్ని తిరిగి చెల్లించడం లేదని ఈ పిటీషన్‌లో టెలీపెర్ఫార్మెన్స్ బిజినెస్ పేర్కొంది. నిబంధనల ప్రకారం నోటీసులపై బైజూస్ రెండు వారాల్లో స్పందించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా, టెలీపెర్ఫార్మెన్స్‌తో పాటు ఇతర కొన్ని ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలతో 2022 మధ్య వరకు బైజూస్ వ్యాపారం చేసింది. ఈ కంపెనీలు బైజూస్‌కు కాలింగ్ ఏజెంట్‌ల సేవలందించేవి. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా టెలీపెర్ఫార్మెన్స్, కోజెంట్ బైజూస్‌కు నిధులు నిలిపివేసినట్లు తెలిసింది. వడ్డీరేట్లు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు బైజూస్ అమెరికా విభాగం ఆల్ఫా 2021లో టెర్మ్‌లోన్ బీ తీసుకుంది.




అయితే కంపెనీ500మిలియన్ డాలర్ల మొత్తాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఇతరఅనుబంధ సంస్థలకు బదలాయించిందని, రుణ చెల్లింపులను వేగవంతం చేయాలని రుణదాతలు అమెరికాలోని డెలావేర్ కోర్టును గతంలో ఆశ్రయించిన విషయం విదితమే. దీన్ని న్యాయస్థానంలో సవాలు చేసిన బైజూస్, రుణ దాతలతో వివాదాన్ని పరిష్కరించుకునే ప్రయత్నాల్లో ఉంది.

# వాణిజ్యం

## నిరంతర ఉల్లంఘనల వల్లే పేటిఎంపై ఆంక్షలు: ఆర్‌బిఐ

**ముంబై, ఫిబ్రవరి 8:** పేటిఎం వ్యవహారంపై ఆర్‌బిఐ తొలిసారి స్పందించింది. ఈ విషయంలో వ్యవస్థాగతంగా ఎలాంటి లోపాలు లేవని, కేవలం తరచూ నిబంధనలను ఉల్లంఘించటం వల్లే చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. అయితే ఏ విషయంలో నిబంధనలను పాటించలేదనేది చెప్పడానికి మాత్రం నిరాకరించారు. ఆర్‌బిఐ బాధ్యతాయుత నియంత్రణ సంస్థ అని దాస్ అన్నారు. వివిధ కంపెనీలతో పరస్పర అవగాహనతో పనిచేస్తుందని తెలిపారు. నిబంధనలు అమలు చేయడానికి తగినంత సమయం ఇస్తామని చెప్పారు. సమస్య తీవ్రతను బట్టే చర్యలు ఉంటాయని తెలిపారు. వ్యవస్థాగత స్థిరత్వం, కస్టమర్ల ప్రయోజనాల పరిరక్షణ కోసమే పేటిఎంపై ఆంక్షలు విధించామని చెప్పారు. ఆర్థిక రంగంలో వచ్చే వినూత్న ఆవిష్కరణలకు




మద్దతునివ్వడానికి ఆర్‌బిఐ ఎప్పుడూ కట్టుబడి ఉందని, దాంట్లో ఎలాంటి అనుమానం లేదని దాస్ స్పష్టం చేశారు. పేటిఎం విషయంలో వివిధ వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని, త్వరలోనే వాటికి సమాధానాలు చెబుతామని వెల్లడించారు. ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో పేటిఎంకు చెందిన వివిధ వ్యాపార సంస్థలపై నియంత్రణ సంస్థలు దృష్టిసారించాయి. వివిధ అంశాల్లో నిబంధనలను పాటిస్తున్నాయా, లేదా అని తనిఖీ చేస్తున్నాయి. తాజాగా ఈ సంస్థకు చెందిన వెల్త్ మేనేజ్‌మెంట్ విభాగం 'పేటిఎం మనీ'పై 'సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్' సమీక్ష ప్రారంభించింది. కెవైసి నిబంధనలేమైనా ఉల్లంఘించిదేమో పరిశీలిస్తోంది. రెండో రోజు విరామం తర్వాత పేటిఎం షేర్లు మళ్లీ గురువారం నష్టాల్లోకి జారుకున్నాయి. బిఎస్‌ఇలో 9.99 శాతం క్షీణించి రూ.447.10 వద్ద లోయర్ సర్క్యూట్‌కి చేరాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.28,300 కోట్లకు పడిపోయింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.